ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



మహబూబాబాద్

20

ఆదివారం 20, ఆగస్టు 2017

గిరిజన వర్సిటీ తరలింపును నిరసిస్తూ రాస్తారోకో...

4



కరువుతీరా.. వాన

- నిండుతున్న చెరువులు
- వరిసాగుపై లేచొచ్చిన ఆశలు
- చురుకుగా సాగుతున్న నాట్లు
- పెసర,మొక్కజొన్న పంటలకు మాత్రం నష్టమే..
- శనివారం జిల్లాలో 282.4 మి.మీటర్ల వర్షపాతం
- బయ్యారంలో అత్యధికం
- కొమ్ములవంచ గేట్లు లీకేజీ..
- వృథాగా పోతున్న సాగునీరు

కాలం మళ్లింది.. కరువు గడపదాక వెళ్లి వెనుదిరిగింది. ఇగ వర్షాలు రానే రావు.. వరినారు పనికిరాదనుకుంటున్న వేళ మేఘ గర్జన మొదలైంది. మూడు నాలుగు రోజులుగా మొదలైన ముసురుతో కరువు తీరుతోంది. చెరువుల్లోకి నీరు జలజలా జారుతోంది. కొన్ని మత్తళ్లతో దుంకుతున్నాయి. ఇగ ఏం కాదన్న ధీమా రైతుల్లో కనబడుతోంది. మొత్తంగా రైతాంగంలో ఆనందం వెల్లివిరుస్తోంది. అయితే మొక్కజొన్న, పెసర పంటలు నేలవాలుతుండటం ఆందోళన కలిగిస్తోంది.

- మహబూబాబాద్ అగ్రికల్చర్

6

ఇక భయముండదు..

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



- 'ఆరుబయట'కు వెళ్లాల్సిన పనిలేదు..
- 'ఆంధ్రజ్యోతి' కథనానికి కలెక్టర్ ప్రీతిమీనా స్పందన..
- ప్రత్యామ్నాయ భవనంలోకి రామన్నపేట పాఠశాల
- మరుగుదొడ్లు సహా అన్ని వసతుల కల్పన
- త్వరలోనే సర్కార్ భూమిలో బడి నిర్మాణానికి ఆదేశాలు

8

చీమ్లాతండా బాలికల అప్పగింత

- వరంగల్‌లో పట్టుకున్న కురవి పోలీసులు
- తహసీల్దార్ సమక్షంలో తల్లిదండ్రుల చెంతకు
- తిడుతున్నారు, కొడుతున్నారనే పరారీ..

4



WANTED



★ వాచ్‌మెన్, PET మరియు మామిడి తోటలో పనిచేయుటకు (భార్య, భర్త) కావలెను. రంగశాయిపేట, వరంగల్. సంప్ర : 8985786832, 8985786831, 9059928324

AJW-5945

★ Wanted 8th to 10th Physics Tr Male / Female, 6 Periods Salary Rs. 18000 School Timings 8-45 am to 5-15 pm Walk in Interview, Rising Sun School, Kothawada, Wgl. Cont : 8333996260

AJW- 10929

★ Wanted DTP Operator, Primary, Telugu & Hindi, Middle School, Chemistry, Mathematics, Floor Incharge (Lady). Cont : 9392522837, 9392522840, 8686236623

AJW- 10937

★ LKG నుండి IV వ తరగతి విద్యార్థులను 5-30 pm నుండి 8-30 pm వరకు చదివించుటకు అనుభవజ్ఞులైన Lady Tutors కావలెను. సంప్ర : శరత్ ట్యూటోరియల్స్, గోపాలస్వామి గుడి దగ్గర, వరంగల్. సెల్ : 9949202402

AJW- 2784

★ భారత్ పెట్రోల్ బంక్ (కింగ్స్ వె హోటల్ ప్రక్కన హంటర్ రోడ్ వరంగల్) లో పనిచేయుటకు 18 సంవత్సరాలు పై బడిన స్త్రీ / పురుష అభ్యర్థులు కావలెను. సంప్ర : 9848069232

AJW-240

★ Low Investment, High Profits GPS Tracking & GSM Calling Anti - Theft Security Products for Bike, Car, Home, Office, Warehouse & Personal Security Cell: 7075057057

AJW- 395847

★ GMR సెక్యూరిటీ సర్వీసెస్ నందు వరంగల్, హన్మకొండ, కాజీపేటలో ప్రముఖ షాపింగ్ మాల్, హస్పటల్స్, అపార్ట్‌మేంట్స్‌లో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. సంప్ర: 9908442799, 9949007023

AJW-395957

★ ప్రముఖ ఫైనాన్స్ కంపనీలో పనిచేయుటకు అనుభవము కలిగిన కలెక్షన్ Boys కావలెను. సంప్ర: 7075387304. ఇంటర్వ్యూ తేది: 21-08-2017

AJW-2150

★ శ్రీ కన్సల్‌టెంట్ సంస్థలో పనిచేయుటకు అనుభవం కలిగిన టెలికాలర్స్ (F) & సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (M) కావలెను. అర్హత: Any Degree. Cont: 8686968888, 9985751410

AJW-395913

★ మా వెల్‌నెస్ సెంటర్‌లో పని చేయుటకు వాక్చాతుర్యం గల లేడి ఆఫీసర్ ఇంచార్జ్ & మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఎలాంటి అర్హత అవసరం లేదు. అమృత థియేటర్ దగ్గర హన్మకొండ, సంప్ర: 9063499966

AJW-395965

★ JSR గ్రూప్ సన్‌సిటి యాదగిరి గుట్ట వరంగల్ హైవేలో రియల్ ఎస్టేట్, మార్కెటింగ్‌కు టీమ్ లీడర్స్, ఎగ్జిక్యూటీవ్స్ కావలెను. వయస్సు-25 పైన జీతం + కమీషన్ + ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. సంప్ర: 9704243073

AJW-395844

వరంగల్ ప్రజలకు ఉద్యోగ అవకాశం. వరంగల్ పట్టణం నందు Non Woven ప్రింటింగ్ బ్యాగ్స్/Plastic Covers మార్కెటింగ్ చేయుటకు సేల్స్ ఎక్స్‌క్యూటివ్ కావలెను. వరంగల్ పట్టణం వాసులకు ప్రాధాన్యత ఇవ్వబడును. ఆకర్షణీయమైన జీతం లభించును. Note: No Fees - Direct Job (Only For Gents) విద్యార్హత: 10వ తరగతి నుండి డిగ్రీ. , వయస్సు: 25సం॥ నుండి 35సం॥ **శ్రీరాజా బ్యాగ్స్, డోన్, కర్నూలు జిల్లా.** Contact No: **94406 52285, 99638 62168.**

AJL_390921

WANTED

★ వరంగల్ స్టేషన్ రోడ్ శ్రీదేవి ఎలక్ట్రానిక్ షాపులో పనిచేయుటకు సేల్స్ బాయ్స్ & హెల్పర్స్ కావలెను. సంప్ర: 9866206717

AJW-386899

★ నయీంనగర్‌లో నూతనంగా ఏర్పాటు చేయాలనుకుంటున్న మెస్‌లో పని చేయుటకు మాస్టర్‌కుక్ మరియు మెస్ వర్కర్స్ కావలెను. సంప్ర: 9700999786

AJW-395966

★ Govt. LIC of India లో అడ్వైజర్‌గా కమీషన్, సాలరీ పై పనిచేయుటకు Male / Female పార్ట్ టైం / ఫుల్ టైం పనిచేయుటకు సంప్రదించండి 8688573605

AJW- 2138

★ కిరాణం షాపులో పనిచేయుటకు అనుభవం కలిగిన గుమస్తాలు కావలెను. వరంగల్ వారికే ప్రాధాన్యత. మణికంఠ కిరాణం, అండర్ బ్రిడ్జి రోడ్, వరంగల్. సెల్: 9908883258

JW-212

★ వరంగల్‌లో గల మా ఆఫీస్ యందు M.S. Office, XML, HTML Typing పరిజ్ఞానం కలిగిన అభ్యర్థులు కావలెను. Note we are Providing our Office Work at Home. Cont: 8686685428, 9059526045

AJW-395807

★ GNM, B.Sc Nursing సిస్టర్స్ కావలెను. 6 గంటలు డ్యూటి, జీతం : 7 నుండి 12 వేలు, శ్రీదేవి హాస్పిటల్, విజయటాకీస్ ప్రక్కన, కాకాజీ కాలని, హన్మకొండ. సంప్ర : 9550155888

AJW- 395975

★ To teach VI to X, Telugu, Hindi, Comp. 1st to 5 th Sci, Eng, Wardens - 4 for E/M. VBHS, Dharmaram, Wgl. Cont : 9441104429, 9014597618

AJW- 405004

★ సక్సేస్ ఫుల్‌గా రన్ అవుతున్న పాఠశాలను మరింత డెవలప్‌మెంట్ చేయడం కోసం ఇన్వేస్ట్‌మెంట్ చేసే సామర్థ్యం ఉన్న పార్టనర్స్ (వర్కింగ్ / స్లిపింగ్) కావలెను. గోపాల్‌పూర్, హన్మకొండ. సంప్ర : 7981369597

AJW- 395971

★ Wanted Lab Technician and Staff Nurses Sri Sri Neuro Center, Hanamkonda, Cont : 9951682423, 9849942797

AJW- 395969

AUTOMOTIVES



కార్తికేయ కార్స్

★ I 20 Sport's 12, Magna 13, Swift VOI 11,12, Dizer 09, Alto 04, Zen"D"03, I, DLS, 06 Maruthi 800, 01,08, Tavera Ownplate: 07,12, Taxi Plate 13, Opp: Green Wood School Cont: 9849371226, 9000107227

AJW-395841

స్మూటి డ్రైవింగ్ స్కూల్

★ శ్రీమాత స్మూటి డ్రైవింగ్ స్కూల్ స్త్రీలకు స్త్రీచేత డ్రైవింగ్ నేర్పించబడును. వారం రోజులలో నేర్పించబడును. గోపాలస్వామి గుడి దగ్గర, వరంగల్. సంప్ర : 9550875281, 7207358568

AJW- 405002

ప్రతి నాలుగు లైన్ల క్లాసిఫైడ్ ప్రకటనకు
రూ. 250/- మాత్రమే.
అదనపు లైనుకు
రూ. 45/-

గమనిక :
మీరు ఇచ్చే ప్రతీ ప్రకటనలకు 5% GST అదనంగా చెల్లించవలెను.

HOUSE/PLOT/ LAND FOR SALE



★ రెడ్డి కాలనీ - 3 లోని N/F 150 గు॥ల 6 రూములు గల ఇల్లు మరియు కిట్స్ ఎదురుగా 245 గు॥ల (40 X 55), E/F కమర్షియల్ ప్లాట్ కావలసినవారు సంప్ర : 7386679932

AJW-3805

★ HNK అయ్యప్ప గుడి (ములుగురోడ్డు) నిర్మల పైపుల ఫ్యాక్టరి ముందు రోడ్డులో ఇల్లు అమ్మబడును. 100/Sq యార్డ్సలో, 40 ఫీట్ రోడ్డు సింగిల్ బెడ్‌రూమ్ మరియు మీ సొంత స్థలములో S.F.T పద్ధతిలో కట్టి ఇవ్వబడును. సంప్ర: 7207172289

AJW-395962

★ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో అభివృద్ధి చేసిన కుడా ఆమోదించిన లే అవుట్ ప్లాట్ల కై సం.ప్ర : 9032111600

AJW-386969

★ ములుగు ఘణపూర్ మండల కేంద్రంలో సినిమా థియేటర్ దగ్గర ఎకరంన్నర వ్యవసాయభూమి అమ్మబడును. బోర్ సౌకర్యం కలదు. క్లీయర్ టైటిల్. సంప్ర: 9492981983

AJW-395900

★ బీబీనగర్ ఏరియాలో హైవే ప్రక్కన HMDA లే అవుట్‌తో గేటెడ్ కమ్యూనిటిలో కేవలం 28 లక్షల 50 వేలకే ఫుల్ ఫర్నిచర్ హౌస్ (AC, T.V. ఫ్రిజ్, సోఫాసేట్, బదుల్‌కాట్ Ex Free) అమ్మకానికి కలవు. ఓపెన్ ప్లాట్లు కలవు. సంప్ర: 9010230303

AJW-395849

★ ప్రకాశ్‌రెడ్డి పేటలో 250 చు॥గజాల 4 ప్లాట్లు 29 1/2 X 76 Sft 30 Ft రోడ్ గల ప్లాట్లు మరియు 311 చు॥గు॥ ప్లాటు 40 X 70, 20 Ft రోడ్ గల ప్లాటు అమ్మబడును. సంప్ర : 7396864705, 9849630690

AJW-395892

★ Shivanagar రైల్వే స్టేషన్ దగ్గర 40 X 60 ఫ్లాట్ ఉత్తరం ఫేస్ అమ్మబడును. సంప్రదించండి : 9849147469, 7075329428

AJW-395835

★ వరంగల్ గిర్మాజిపేట్‌లో 186 చు॥గ సెమి కమర్షియల్ Ground + 2 Floor Each Floor 1000 Sft (112 గజాలు కన్‌స్ట్రక్షన్ ఏరియా + 76 గజాల పార్కింగ్ ఏరియా. In Prime Location రైల్వేస్టేషన్, చౌరస్తా & హస్పటల్స్. Cell: 9866097209 నో బ్రోకర్స్

AJW-395831

FOR SALE

★ వరంగల్ కాశిబుగ్గ చౌరస్తా 3 ఫ్లోర్లు గల M.S. బ్రదర్స్ రెడిమెడ్ షోరూమ్ ఫర్నిచర్ అమ్మకానికి కలదు. సంప్ర : 9396526555, 7993163634

AJW-405005

★ నర్సంపేట పట్టణంలో గల మేయిన్ రోడ్‌లో జిమ్ సెంటర్ (వ్యాయామశాల) అమ్మబడును లేదా లీజ్‌కు ఇవ్వబడును. ఈ జిమ్ సెంటర్ ద్వారా నెలకు 40 వేలకు పైగా సంపాదించే అవకాశం కలదు. సంప్ర : 7661990506, 9885912122

AJW-395733

★ వరంగల్ సిటి సెంట్రల్ షాపింగ్‌మాల్‌లోని షట్టర్ నెం. 21 E/F 230 Sft గలది అమ్మకానికి కలదు. గార్డియన్ హాస్పిటల్ ప్రక్కన ములుగురోడ్. సంప్ర : 9030240970

AJW-395873

★ HNK, KLN Reddy Colony లో మంచి రన్నింగ్ కండిషన్‌లో ఉన్న KIDS & TOYS Shop ఫర్నీచర్‌తో సహా KIDS & TOYS షాపు అమ్మబడును. సంప్ర : 8686083830, 9246344886

AJW-395679

★ Hanamkonda Prime Location లో మంచి రన్నింగ్ కండిషన్‌లో గల మెడికల్ షాపు అమ్మకమునకు కలదు. ఆసక్తి గలవారు సంప్ర : 8978909631

AJW- 395968

HOUSE/PLOT/ LAND FOR SALE

★ వరంగల్ శ్రీ దుర్గేశ్వరస్వామి, గుడి వీధి నందు Ground Floor 3 షట్టర్స్ & 1st Floor 1 BHK & 2 BHK & 2nd Floor 2 BHK Lift సౌకర్యం కలదు అమ్మబడును. సంప్ర : 9396533159

AJW-405003

★ ఖాజీపేట్ ప్రశాంత్‌నగర్‌లో (NIT) దగ్గర 170 గజాల స్థలము అమ్మకమునకు కలదు. LRS కూడ కలదు. సంప్ర: 9701829956, 9346359694

AJW-395698

★ సమత వెంచర్స్ భీమారంలో 200 ఫీట్ల NH2 రింగ్ రోడ్‌లో 1000 గజముల ప్లాటు రోడ్ ఫేసింగ్ గలది అమ్మబడును. పక్కా రిజిస్ట్రేషన్ కలదు. సంప్ర: 9399913107, 8686904586

AJW-5945

★ సమత వెంచర్స్ వరంగల్ లక్ష్మీ టౌన్‌షిప్ దేశాయిపేట నుండి పైడిపల్లి మెయిన్‌రోడ్‌కు 1000, 1000 గజాల ప్లాట్లు అమ్మబడును. సంప్ర: 9399913107, 8686904586

AJW-5945

★ వరంగల్ , దయానంద కాలనీలో 100 గజాల ఇల్లు అమ్మబడును. సంప్రదించండి : 8466077855, 9390527855

AJW- 395911

★ హన్మకొండ REC-NIT దగ్గర PF ఆఫీసు ఎదురుగా క్లియర్ టైటిల్ గల 210 చు॥గ E/P ప్లాటు అమ్మబడును. లోన్ సౌకర్యం కలదు. సంప్ర : 9849406780, 9908865181

AJW-395972

★ HNK, 100 Ft రోడ్ (తులసి బార్ దగ్గర) Two Sides 30 Ft Road, LRS, Clear Title, 50 X 45, 245 yards square Corner ప్లాట్ అమ్మబడును. సంప్ర : 9700459171

AJW-395970

★ హన్మకొండ, సుబేదారి MPDO ఆఫీస్ ప్రక్కన వీరభద్ర రెసిడెన్సీలో పెంట్ హౌస్ అమ్మబడును. సంప్ర : 8332907539

AJW- 405006

FINANCE



బాలాజి ఫైనాన్స్

★ గోల్డ్ లోన్స్, పర్సనల్ లోన్స్, మార్టిగేడ్ లోన్స్, హౌజింగ్ లోన్స్, బిజినెస్ లోన్స్, IT రిటర్న్స్, పాన్‌కార్డ్ చేయబడును. బాలాజి ఫైనాన్స్, వరంగల్. సెల్ : 9603070798, 8522825358

AJW-395842

శంకర్ ఫైనాన్స్

★ I.T రిటర్న్‌లు అవసరం లేదు. పర్సనల్ లోన్స్, బిజినెస్ లోన్లు, మార్టిగేజ్, హోం లోన్స్ ఇప్పించబడును. I.T లు Pancard చేయించబడును. సంప్ర: 9676989412, 7386124074

AJW-395845

హోంలోన్స్

★ హోంలోన్స్, ఇల్లు కట్టుకోవడానికి, కొనడానికి, మరియు మార్టిగేజ్ లోన్స్, మాడిఫైలోన్స్, మునిసిపల్ పరిమిషన్, IT రిటర్న్స్, సిబిల్‌స్కోర్ లేకున్న లోన్ ఇవ్వబడును. Cont: 7794824269, 9908716009

AJW-395964

గోల్డ్ ఫైనాన్స్

★ బంగారం బ్యాంకులలో గాని ఏ ఇతర ఫైనాన్స్ సంస్థలలో గాని తాకట్టు లోనికి విడిపించి మేమె కొనబడును. సంప్రదించండి సెల్: 9550026206

AJW-395848

హోం & మార్టిగేజ్ లోన్స్

★ గ్రేటర్ వరంగల్ పరిదిలో మార్టిగేజ్ లోన్స్, (హౌస్ మార్టిగేజ్ & ఓపెన్ ప్లాట్ మార్టిగేజ్) లోన్స్ ఇల్లు కట్టు కొనుటకు, కొనుటకు మరియు బ్యాలన్స్ టేక్ ఓవర్‌లోన్స్ మొ॥ అన్ని రకాల హోం & మార్టిగేజ్ లోన్స్ ఇప్పించబడును. సంప్ర: 9848541124

AJW-395951

EDUCATION / JOBS



TUTIONS

★ For Diploma B.Tech, Degree & Inter Students 100% Job Garantee Course. Spl Classes Maths Students, Kaleshwari Institute, Beside Vartha (Office), MG Road, Wgl. Cont : 9032857572, 8186050481

AJW-2783

కేవలము 2 1/2 నెలల్లోనే ఇంటర్ / డిగ్రీ

★ కేవలము 2 1/2 నెలల్లోనే ఇంటర్ / డిగ్రీ, బి.టెక్, ఎమ్ టెక్, MBA, M.Phil, P.hd పూర్తి Eligible for Govt & Private Jobs C/o DSR కాలేజి. HNK Cell: 9346634381

AJW-10921

స్పోకెన్ ఇంగ్లీష్ నేర్పబడును

★ 8సం॥ల నుండి 80సం॥ స్త్రీ/పు లకు తెలుగు మీడియం చదివిన వారికి స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ ఇవ్వబడును. హస్టల్ కలదు. హంసలేఖ ఆర్ట్స్ క్రియేషన్స్, సుబేదారి. హన్మకొండ. సంప్ర: 7981604859

AJW-10922

కంప్యూటర్ శిక్షణతో జాబ్ గ్యారంటీ

★ ఒక నెలలోనే DTP శిక్షణ ఇచ్చిజాబ్ ఇవ్వబడును. CCA, DCA, PGDCA, Video & Audio & Editing కలదు. హంసలేఖ ఆర్ట్స్ క్రియేషన్స్ Opp: DIG బంగ్లా సుబేదారి HNK. Cell: 7981604859

AJW-10924

ఫ్యాషన్ డిజైనింగ్ క్లాసెస్

★ హన్మకొండలోని ప్రముఖ లిడియా ఫ్యాషన్ బోటిక్‌నందు మహిళల కొరకు ఫ్యాషన్ డిజైనింగ్ క్లాసెస్ నిర్వహించబడుచున్నవి. కోర్సు వివరాల కొరకు సంప్ర : 9390112228


AJW-395974

హోం ట్యూషన్స్

★ హోం ట్యూషన్స్ For Maths Inter Mediate 1A, 1B, 2A, 2B and Teach Primary School All Subjects, Hanamkonda. Cont : 9505264356

AJW-395967

తలంబ్రాలు



జ్యోతి మ్యారేజ్ బ్యూరో

★ రెడ్డి, కాపు, పద్మశాలి, పెఱుక, SC, హిందూ, క్రిస్టియన్ & అన్ని కులాల మొదటి మరియు రెండవ సంబంధములు వెంటనే చూడబడును. అడ్రస్ : కాజీపేట, email : vijayamarriage@gmail.com. Cont : 9704899451, 8523883182

AJW-395681

3 +2
స్కీం కలదు

ఆరోగ్య జ్యోతి



పైల్స్ & ఫిస్టులా

★ పైల్స్ & ఫిస్టులా, ఫిషర్ 99.9% సక్సెస్ For Ladies (ఆపరేషన్ లేకుండా) No Hospitalisation & No Complications సంప్ర : డా.జి.హేమలత, సెల్ : 9491819416, 9440428208

AJW-5942

SEXOLOGIST

★ అన్ని రకాల సెక్స్ సమస్యలు మరియు చర్మ వ్యాధులకు సంప్ర॥ డా॥ ఎల్. కృపాదానం, MD, DVL, DA, FCSEPI, FACS (USA), S.R. కాలేజ్ ప్రక్కన, కాకాజీ కాలనీ, హన్మకొండ. సెల్ : 9394337099

AJW-5944

శ్రీరాజరాజేశ్వర హోమియో క్లీనిక్

★ ఎంతటి అసాధ్య వ్యాదులకైనను హోమిమో చికిత్సకై సంప్ర: 28 సం॥ల Exp.Dr సిహెచ్. జితేందర్ BHMS శ్రీరాజరాజేశ్వర హోమియో క్లినిక్, Opp: న్యూ బస్టాండ్ హన్మకొండ, సెల్: 9849117394

AJW-395668

ఉచిత హోమియో కన్సల్టేషన్స్

★ సోమవారము, శనివారము మాత్రమే కీళ్ళ నొప్పులు, థైరాయిడ్, బి.పి, షుగర్, స్త్రీల సమస్యలు దీర్ఘ కాలిక సమస్యలకు సంప్రదించండి డా॥ S. సునీత, HNK మరియు WGL. Cont : 9502560802, 9908431655

AJW-3598

SEX SPECIALIST

★ ఆపరేషన్ లేకుండా వరిబీజం, అర్షమొలలు, అంగస్థంభన, శీఘ్రస్కలనం, అన్ని రకాల సెక్స్ వ్యాధులకు చికిత్స చేయబడును. అమియా క్లినిక్ డా॥ ఎకె. సర్కార్ B.A.M.S, Opp : వివేకానంద జూ॥ కాలేజి కాశిబుగ్గ, వరంగల్. సెల్ : 9032546528

AJW-3591

ప్రకటనల కొరకు సంప్రదించండి

హన్మకొండ
9985400013
9985406217

వరంగల్
9985406505
9985406150

జనగామ
9985406775

మహబూబాబాద్
9985408211

భూపాలపల్లి
9985401232

తొర్రూర్
9985408003

పరకాల
9985411677

నర్సంపేట
9985418040

పోస్టాఫీసుల ద్వారా పింఛన్‌ల పంపిణీ

డీఆర్‌డీవో వైవి.గణేష్

మహబూబాబాద్ రూరల్ : జిల్లాలోని బయ్యారం, గార్ల మండలాలకు సంబంధించిన ఆసరా పింఛన్‌దారులు ఈ నెల పోస్టాఫీసు ద్వారా పింఛన్‌లు తీసుకోవాలని డీఆర్‌డీవో పీడీ వైవి.గణేష్ తెలిపారు.శనివారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఆయా మండలాలకు చెందిన ఆసరా పింఛన్‌లను గతంలో బ్యాంకు ద్వారా అందించేవారరన్నారు. సీఈవో, ఎస్‌ఈఆప్పీ కొత్తరూల్స్ మేరకు ఈనెల నుంచి పోస్టాఫీసుల్లో పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

అనుమతులు లేని వాహనాలు సీజ్

మహబూబాబాద్ క్రైం: జిల్లాలోని పలుగ్రామాల్లో అనుమతులు లేకుండా నడుపుతున్న ఆరు ఆటోలను సీజ్ చేసినట్లు డీటీవో భద్రునాయక్ శనివారం తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. నెల్లికుదురు మండలం రాజులకొత్తపల్లి, ఆలేరు, చిన్నముప్పారం, వావిలాల గ్రామాలకు బస్సు సౌకర్యం లేక పోవడంతో స్థానిక జిల్లా కోర్టు సీనియర్ న్యాయవాది కొండాసాయిరెడ్డి ఈ విషయమై కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్ పరిశీలించిన జడ్జీ పివి. రమణారావు విచారణ జరపాలని రవాణాశాఖకు ఆదేశించడంతో విచారణకు వెళ్లామన్నారు. ఆపరిసరప్రాంతాల్లో అనుమతులు లేకుండా ఆటోలు నడపడం వల్ల బస్సు సౌకర్యాన్ని నిలిపివేసినట్లు తెలిపారు. ఆయా గ్రామాల పరిధిలో అనుమతులు లేకుండా నడుపుతున్న ఆటోలను సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ విషయాన్ని స్థానిక డిపోమేనేజర్‌కుతెలుపగా గ్రామాలకు బస్సుసౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు డీటీవో తెలిపారు.

సాంకేతిక లోపంతో నిలిచిన గూడ్స్ రైలు

స్టేషన్ గుండ్రాతిమడుగలో 45నిమిషాలు ఆగిన పుష్‌పుల్

కురవి : గార్ల-స్టేషన్ గుండ్రాతిమడుగుల మధ్య డౌన్‌లైనులో గూడ్స్(ఎంఈసీజడ్ 6155) రైలు రెండుబోగీల మధ్య కప్లింగ్ ఊడిపోవడంతో శనివారం ఉదయం నిలిచిపోయింది. దీంతో కాజీపేట-డోర్నకల్ పుష్‌పుల్ రైలు(67269)ను రైల్వే అధికారులు కురవి మండలం స్టేషన్ గుండ్రాతిమడుగులో 45 నిమిషాల పాటు నిలిపివేశారు. దీంతో ప్రయాణీకులు ఇబ్బంది పడ్డారు. గూడ్స్‌రైలు కప్లింగ్‌లోపం సవరించాక రైలును పంపించి, అనంతరం పుష్‌పుల్‌ను డోర్నకల్‌కు పంపించారు.



స్టేషన్ గుండ్రాతిమడుగులో నిలిచిపోయిన పుష్‌పుల్ రైలు

100 కిలోల నల్ల బెల్లం స్వాధీనం

మహబూబాబాద్ క్రైం : జిల్లా కేంద్రం శివారు ధర్మన్న కాలనీలో 100కిలోల నల్లబెల్లం, 5 కిలోల పట్టిక, మూడు లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై రాయబారపు రవి కుమార్ శనివారం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ధర్మన్నకాలనీలో గుడుంబా తయారు చేస్తున్నారనే సమాచారంతో తనిఖీలు చేశామని చెప్పారు. ఈ తనిఖీల్లో బయ్యకృష్ణ ఇంట్లో నల్లబెల్లం, పటిక, మూడు లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అతడిపై కేసు నమోదు చేశామన్నారు. తనిఖీల్లోనర్సింహారావు,రమేష్‌పాల్గొన్నారు.

గెస్ట్ ఫ్యాకల్టీ భర్తీకి దరఖాస్తుల స్వీకరణ

మహబూబాబాద్ ఎడ్యుకేషన్ : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాలలో గెస్ట్ ఫ్యాకల్టీ భర్తీకి అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్. జి.పోశయ్య శనివారం తెలిపారు.

భౌతికశాస్త్రం, కంప్యూటర్ సైన్స్, కంప్యూటర్ అప్లికేషన్స్ సబ్జెక్టులకు తాత్కలిక పద్ధతిన ఖాళీలను భర్తీ చేయనున్నట్లు చెప్పారు. ఆయా సబ్జెక్టుల్లో పోస్టు గ్రాడ్యుయేషన్‌లో 55శాతం మార్కులు కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలని, నెట్, సెట్, పీహెచ్‌డీ ఉన్న వారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. అభ్యర్థులు ఈనెల 20 లోపు కళాశాల కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.



TO-LET



TOLET

★ Fully furnished house at Ramky Enclave for Rent to Office Only. Contat : 9347736482

AJW-2779

TOLET

★ Tolet Office or House in Kakatiya Colony 1500 Sft 2 BHK Front & Pooja Room with Putti Cubbord. Cont : 9849549468

AJW-240

గోదాము RENT (OR) LEASE

★ బొల్లికుంట వాగ్దేవి నుండి 1కిలో మీటర్ దూరంలో పున్నేలు దగ్గర 11000 Sft గోదాము కు కిరాయికి లేదా లీజుకు ఇవ్వబడును. సంప్ర: 8978635553

AJW-395952

TOLET

★ హన్మకొండ జులైవాడ గ్రామీణ వికాస్ బ్యాంక్ ఎదురుగా 1700 Sft బిల్డింగ్ 1st & 2nd Floor కిరాయికి ఇవ్వబడును. సంప్ర: 9440325787

AJW-395862

TOLET

★ # 1-7-1589 శ్రీనివాస నగర్ హనుమాన్ టెంపుల్ ఎదురుగా డబుల్ బెడ్ రూమ్, కిచెన్, హాల్ 24గం॥లు నీటి వసతి 3rd Floor Rs: 5500/- కిరాయికి ఇవ్వబడును. సంప్ర: 9395561655, 9490157175

AJW-395699

TOLET

★ హంటర్ రోడ్ నంది హిల్స్ రాజ్ హోటల్ దగ్గర HP Gas గోదాము వెనుక 2BHK Ground Floor కిరాయికి ఇవ్వబడును. సంప్ర : 8897071476, 9849734123

AJW-395973

TOLET

★ Spacious Family Portion with All Facilities Including Car Parking, H.No : 2-5-721, Opp : Raman High School, Subedari, Hanamkonda. Cont : 9390120460, 7288894096

AJW-395915

RENT / LEASE

★ HNK. కొత్తూరుజెండా-కుమార్‌పల్లి రోడ్డులో 4 అంతస్థుల New బిల్డింగ్ (Each ఫ్లోర్ 1850 Sq.Ft) గలది లాంగ్‌టర్మ్ లీజుకు/అద్దెకు నర్సింగ్‌హోమ్‌లు / బ్యాంక్‌లకు / మెడికల్ షాపులకు / స్కూల్స్‌కు / ట్యూటోరియల్స్‌కు / ప్రభుత్వం & ప్రైవేట్ ఆఫీసులకు లీజుకు/అద్దెకివ్వబడును. సంప్ర: 9032473508. renthnk@gmail.com

AJW-2256

WATER PROOFING

★ We Undertake Water Proofing Slabs / Bathrooms / Water Tank, Grouting Works & Materials available. Sri Sai Engineer's Consultancy, Circuit House Road, Hnk. Cell : 9492187832, 0870-2566266

AJW-635

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ : నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్పర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్.రావు. Cont : 9849145043, 9866584455.

AJW-395759

MOSQUITO SCREENS

★ దోమల నివారణకై అల్యూమినియం Mosquito డోర్ & విండోస్‌కు సరసమైన ధరలలో బిగించబడును. & న్యూ అల్యూమినియం బాత్‌రూమ్ డోర్స్ అమ్మబడును. Sri Raghavendra Marketing ప్రొ॥ బి.కిషన్, సెల్ : 9849467379.

AJW-395669

ఓం సాయిరాం క్యాటరింగ్ సర్వీసెస్

★ వివాహాది శుభకార్యములకు వంటలు చేయబడును రుచికరమైన వంటలు వెజిటేరియన్, నాన్ వెజిటేరియన్ చేయబడును & ఆర్డరుతో క్యాటరింగ్ చేయబడును. 5-11-1095/85, సగరవీధి, పోచమ్మకుంట, నయీంనగర్, హన్మకొండ. పేరేపి రాంబాబు, సెల్ : 9866315286, 9100199473

AJW-3802

శ్రీ జగదీష్ క్యాటరింగ్

★ శ్రీ జగదీష్ క్యాటరింగ్ పాయింట్ South & North (Veg & Non Veg) కూకింగ్ ప్రీపరేషన్ అవలేబుల్ కాక్‌టేబుల్ & స్టాల్ డెకరేషన్ చేయబడును. దేశాయిపేట్ రోడ్, వరంగల్ సంప్ర : 9849762885, 9866738885

AJW-405001

LEGAL HELPLINE

★ Phany, Passbook, Survey, NOC, MRO, RDO, Collector Works, Land Disputes, Out of Court Settelments, GHMC, Loans ACB & CBI, Cases, www.indianLegalhelpline.com Ph:7893011777 AJH-376400

సినిమా ఛాన్స్

★ ఈ జన్మ నీదేలే మా 3వ చిత్రంలో ప్రముఖ హీరో, కమెడియన్స్ నటిస్తున్న చిత్రంలో చైల్డ్ విలన్స్ క్యారెక్టర్ ఆర్టిస్టులు, సంగీత దర్శకులు కావలెను. 9030933995 AJH-11867

సినిమా ఆఫర్!

★ **10-55 సం.లలోపు కొత్తవారికి శుభవార్త!** మా నూతన చిత్రం ద్వారా నటీనటులు, అసిస్టెంట్ డైరెక్టర్లు, జూనియర్ రైటర్లుగా ఖచ్చితమైన సినీఛాన్స్‌తో వెండితెరకు పరిచయంకండి. తెలుగు సినీ హెల్ప్‌లైన్ (హైదరాబాద్) 8374122369. వాట్సాప్: 7981007391.

AJV-394580

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు.

బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.

పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

\- మేనేజర్









తెలంగాణ ఇంటిపార్టీ జిల్లా అధ్యక్షుడిగా శంకర్‌చౌహాన్



మహబూబాబాద్ టౌన్: తెలంగాణ ఇంటి పార్టీ జిల్లా అధ్యక్షుడిగా ఈదులపూసపల్లి గ్రామానికి చెందిన ఎల్.శంకర్‌చౌహాన్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు చెరుకు సుధాకర్ శనివారం ప్రకటించారు. ఈ సందర్భంగా శంకర్ చౌహాన్ మాట్లాడుతూ సామాజిక తెలంగాణ కోసం తెలంగాణ ఇంటిపార్టీ పోరాడుతుందన్నారు. పాలకులు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టి ఇంటిపార్టీ అధికారంలోకి తీసుకరావాడానికి కృషి చేయాలని కోరారు. తన నియామకానికి కృషి చేసిన ప్రతీ ఒక్కరికి శంకర్ చౌహాన్ కృతజ్ఞతలు తెలిపారు.



అంబేద్కర్‌నగర్‌లో మొక్కలు పంపిణీ చేస్తున్న జీవవైవిధ్య కమిటీ సభ్యులు

ఒక్క ఫోన్‌కాల్‌తో..

మొక్కల పంపిణీ

మహబూబాబాద్ టౌన్ : ఒక్క ఫోన్‌కాల్‌తో పట్టణ శివారు అంబేద్కర్‌నగర్‌లో శనివారం జీవవైవిధ్య కమిటీ ఆధ్వర్యంలో 300 మొక్కలను పంపిణీ చేశారు. ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తున్నప్పటికీ మొక్కలు కావాలంటూ అంబేద్కర్‌నగర్ కాలనీవాసులు ఫోన్ చేయడంతో వెంటనే స్పందించామని జీవవైవిధ్య యాజమాన్య కమిటీ సభ్యుడు ధైద వెంకన్న తెలిపారు. మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని, అందుకోసం ట్రీగార్డులను కూడ అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు ఈర్ల సారయ్య, తునం రాము, సైదులు, నాగేశ్వర్‌రావు, సత్యం, వెంకటయ్య, రేణుక, స్వరూప, రాజేశ్వరి, ఐలమ్మ, కేతమ్మ, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల్లో కేంద్రీయ విద్యాలయం

- తరగతులు ఎనిమిది...గదులు ఆరు
- 16గురికి... ఇద్దరే రెగ్యూలర్
- సమస్యలు పరిష్కరించాలని తల్లిదండ్రుల వేడుకోలు



మహబూబాబాద్‌లోని కేంద్రీయ విద్యాలయం

మహబూబాబాద్ ఎడ్యుకేషన్ : జిల్లా కేంద్రంలోని కేంద్రీయ విద్యాలయంలో అరకొర వసతులు రాజ్యమేలుతున్నాయి. 2014-15 విద్యాసంవత్సరం నుంచి కేంద్రీయ విద్యాలయంలో ఒకటి నుంచి ఐదు తరగతులు నిర్వహించారు. కాలక్రమేణా పాఠశాలను 8వ తరగతి వరకు అప్‌గ్రేడ్ చేశారు. ఇందుకు తగినట్లు తరగతి గదులుమాత్రం పెరుగలేదు. ఇప్పటికీ ఎనిమిది తరగతులకు ఆరు గదులు మాత్రమే ఉన్నాయి.

పేరుకే పది గదులు...

పాఠశాలలో మొత్తం పది గదులు, రెండు రేకుల షెడ్లున్నాయి. ఇందులో ఆఫీస్‌రూం, ప్రిన్సిపాల్, కంప్యూటర్, స్టాప్‌రూంలకు ఒక్కో గది చొప్పున మొత్తం నాలుగు గదులు కేటాయించారు. మిగిలిన ఆరు రూములు, రేకుల షెడ్లలో తరగతులు కొనసాగిస్తున్నారు. పాఠశాలలో మొత్తం విద్యార్థులు 1వ తరగతిలో 49, రెడు 41, మూడు 40, నాలుగు 40, ఐదు 41, ఆరవ 40, ఏడవ 40, ఎనిమిదవ తరగతిలో 40మంది విద్యార్థుల చొప్పున మొత్తం 331 మంది విద్యార్థులున్నారు. తరగతి గదులు సరిపడా లేకపోవటంతో పాటు విద్యార్థులు ఆడుకునేందుకు కావాల్సిన ఆట స్థలం కూడాలేదు. పాఠశాలలో టీచింగ్, నాన్‌టీచింగ్ స్టాఫ్ మొత్తం 16 పోస్టులు మంజూరు కాగా లైబ్రేరియన్, ఎల్డీసీ మాత్రమే రెగ్యూలర్ పోస్టుల్లో విధులు నిర్వహిస్తున్నారు. మిగిలిన 14 పోస్టుల్లో కాంట్రాక్ట్ ఉద్యోగులే ఉన్నారు.

నిత్య సమస్యలే...

కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కేంద్రీయ విద్యాలయంలో సెంట్రల్ సిలబస్ బోధనతోపాటు కార్పొరేట్‌స్థాయి విద్య అందుతుందనే ఆశతో పాఠశాలలో పిల్లలను చేర్పించామని ఆ స్థాయిలో విద్యాబోధన జరుగటం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఖమ్మం జిల్లా కేంద్రీయ విద్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ప్రిన్సిపాల్ మానుకోట కేంద్రీయ విద్యాలయంనకు అడిషనల్ ఇంచార్జి ప్రిన్సిపాల్‌గా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ప్రిన్సిపాల్‌తో సహా, రెగ్యూలర్ ఉపాధ్యాయులను నియమించటంతో పాటు తరగతి గదులు, క్రీడాప్రాంగణం కలిగిన భవనసముదాయాన్ని ఏర్పాటు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

శాశ్వత భవనం, ఉపాధ్యాయులను నియమించాలి

డి.వీరన్న, విద్యార్థి తండ్రి



కేంద్రీయ విద్యాలయానికి సొంత భవనం, శాశ్వత ఉద్యోగులను నియమించి విద్యాబోధనకు ఎటువంటి ఆటంకాలు లేకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. విద్యార్థులకు సరిపడా తరగతి గదులు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాలలో సీటు వచ్చిందంటే చాలా సంతోషపడ్డాము. కానీ సబ్జెకుల వారీగా ఉపాధ్యాయుల నియామకం లేక ఆశించిన స్థాయిలో విద్యాబోధన జరుగటంలేదు. ప్రభుత్వం వెంటనే స్పందించి భవన నిర్మా ణంతోపాటు ఉపాధ్యాయుల నియామకాలను చేపట్టి విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలి.

అసాంఘిక కార్యకలాపాల అణిచివేతకు కృషి

ప్రతిభ కనపర్చిన వారికి రివార్డులు మానుకోట ఎస్పీ కోటిరెడ్డి



టౌన్ పోలీస్ స్టేసన్‌లో రివార్డు మేళాలో మాట్లాడుతున్న ఎస్పీ కోటిరెడ్డి, హాజరైన పోలీసులు

మహబూబాబాద్ క్రైం: అసాంఘిక కార్యకలాపాల అణిచివేతలో పోలీసులు చాకచక్యంగా వ్యవహరించాలని ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి ఆదేశించారు. మానుకోట టౌన్ పోలీస్‌స్టేషన్‌లో శనివారం జిల్లాలోని ఆయా పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహించడంలో అత్యంత ప్రతిభ కనపర్చిన పోలీసులకు రివార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీలసు విధి నిర్వహణలో పోటీ పడాలన్నారు. పోలీస్‌స్టేషన్‌కు వస్తున్న వారితో సత్ప్రవర్తనతో మెలగాలన్నారు. అనంతరం హరితహారంలో భాగంగా పోలీస్‌స్టేషన్‌లలో నాటిన మొక్కలను పరిరక్షించాల్సిన బాధ్యత వారిదేనన్నారు. ప్రజల్లో పోలీసుల గౌరవాన్ని పెంచేలా నడుచుకోవాలని సూచించారు. రాష్ట్ర డీజీపీ అనురాగ్‌శర్మ జిల్లాలో పని చేస్తున్న రైటర్స్, కోర్టు కానిస్టేబుళ్లకు జియో మోడెంలను అందజేస్తారని తెలిపారు. తద్వారా సాంకేతికంగా అభివృద్ధి చెంది కేసులు సత్వర పరిష్కారంతో పాటు వాటిని భద్రపర్చుకునేందుకు వీలుగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు రాజ మహేంద్రనాయక్, రాజరత్నం, ఏఆర్ డీఎస్పీ రాంచందర్, డీసీఆర్‌బీ సంతోష్, ఎస్‌బీ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్‌రాజ్, ఆర్‌ఐ నర్సయ్య, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

మా యూనివర్సిటీ

మాకే కావాలి

మహబూబాబాద్ ఎడ్యుకేషన్ : జిల్లాకు మంజూరు అయిన గిరిజన యూనివర్సిటీని మానుకోటకే కేటాయించాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అల్లపు రజనీకాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ చౌరస్తాలో శనివారం ఎంపీ అజ్మీరా సీతారాంనాయక్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మానుకోటలో ఎక్కువ గిరిజన జనాభా ఉన్నందున గిరిజన యూనివర్శిటీని కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. కానీ ఎంపీ సీతారాం నాయక్, గిరిజన శాఖా మంత్రి అజ్మీరా చందులాల్ రాజకీయ లబ్ధి కోసం, కుట్రపూరిత ఆలోచనలతో వారి సొంత ప్రాంతమైన ములుగులో ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా మానుకోటకు వచ్చే గిరిజన యూనివర్శిటీని తరలించేందుకు చేసే ప్రయత్నాలను విరమించుకోవాలన్నారు. లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సాయి, నరేష్, నవీన్, సతీష్, శరత్, కావ్య, శ్రావణి, రజిత పాల్గొన్నారు.

21న ఎస్‌జీఎఫ్‌ఐ క్రీడలు

నెల్లికుదురు: నెల్లికుదురు మండల కేంద్రంలో ఈ నెల 21న మండల స్థాయి ఎస్‌జీఎఫ్‌ఐ క్రీడలు నిర్వహించనున్నట్లు ఎంఈవో గుగులోతు రాము శనివారం తెలిపారు. క్రీడల్లో పాల్గొనే విద్యార్థులు తప్పని సరిగా ఆధార్‌కార్డు, స్టడి సర్టిఫికెట్‌తో హాజరు కావాలని సూచించారు.

చీమ్లాతండా బాలికల ఆచూకీ లభ్యం

వరంగల్‌లో పట్టుకున్న కురవి పోలీసులు

తహసీల్దార్ సమక్షంలో తల్లిదండ్రులకు అప్పగింత



తప్పిపోయిన గిరిజన బాలికలను తహసిల్దార్ సమక్షంలో తల్లిదండ్రులకు అప్పగిస్తున్న ఎస్సై, ఐసీడీఎస్ పీడీ స్వర్ణలతలెనీనా

కురవి : కురవి మండలం నేరడ శివారు చీమ్లాతండాలో తీజ్‌పందిరి వద్ద నిద్రిస్తామని చెప్పి ఇంట్లో నుంచి పారిపోయిన గిరిజన బాలికలు భూక్య రేణుక, దారావత్ అనితల ఆచూకిని పోలీసులు ఎట్టకేలకు పట్టుకున్నారు. గిరిజన బాలికల అదృశ్యం మిస్టరీగా మారడంతో కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పోలీసులు ఎట్టకేలకు వారిని శనివారం సాయంత్రం తల్లిదండ్రులకు అప్పగించారు. కురవి తహసిల్దార్ జన్ను సంజీవ సమక్షంలో ఎస్సై అశోక్, ఐసీడీఎస్ జిల్లా అధికారి స్వర్ణలతాలెనినా, చైల్డ్‌లైన్ కో ఆర్డినేటర్ ప్రవీణ్‌కుమార్ బాలికలను వారి తల్లిదండ్రులు కిషన్, నర్సింహా దంపతులకు అప్పగించారు.

ఇంట్లో తల్లిదండ్రులు తిడుతున్నారని..

ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం..రేణుక, అనితలు ఒకరు 5, మరొకరు 2వతరగతి చదివి బడి మానేశారు. ఇంట్లో తల్లిదండ్రులు కూలీ పనిచేయించడం, తరచుగా తిట్టడం, కొడుతుండటంతో బాలికలు ఇంట్లో నుంచి వెళ్లిపోవాలని నిశ్చయించుకున్నారు. ఈనెల 10వ తేదీన తెల్లవారుజామున ఆటోలో మహబుబాబాద్ రైల్వేస్టేషన్‌కు చేరుకున్న బాలికలు స్టేషన్‌లో ఆగిన రైలు ఎక్కారు. అక్కడి నుంచి కరీంనగర్ చేరుకున్నారు. అక్కడ మరో రైలు ఎక్కి తిరుపతికి వెళ్లారు. తిరుపతిలో దేవుడిని దర్శించుకుని అన్నదాన సత్రంలో తింటూ ఎనిమిదిరోజులు గడిపారు. శుక్రవారం తిరుపతిలో కృష్ణ ఎక్స్‌ప్రెస్ ఎక్కిన బాలికలు వరంగల్‌లో దిగి రేణుక అక్కవాళ్లింటికి వెళ్లారు. ఈ క్రమంలో పోలీసులకు సమాచారం రావడంతో బాలికలను శుక్రవారం రాత్రి అదుపులోకి తీసుకున్నారు. చైల్డ్‌లైన్ 1098, చైల్డ్‌ప్రొటెక్షన్ అధికారులు బాలికల ఆచూకి కనుగొనడంలో పోలీసులకు సహకరించారు. కార్యక్రమంలో 1098 కో ఆర్డినేటర్ వెంకటేష్, మాధవి పాల్గొన్నారు.

గిరిజన వర్సిటీ తరలింపును నిరసిస్తూ రాస్తారోకో

కేసముద్రం : అధికార పార్టీ ఎంపీ, ఎమ్మెల్యేల వైఫల్యంతోనే మానుకోటకు రావాల్సిన గిరిజన యూనివర్సిటీ ములుగుకు తరలివెళ్తోందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుగులోత్ దస్రూనాయక్ ఆరోపించారు. ఈ మేరకు అధికార పార్టీ నాయకుల వైఖరిని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేసముద్రంలో శనివారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్‌లో గిరిజన యూనివర్సిటీని ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీని విస్మరించి ములుగుకు తరలించడం ఈ ప్రాంత గిరిజనులకు అన్యాయం చేసినట్లేనని విమర్శించారు. యూనివర్సిటీని తరలించడంపై నైతిక బాధ్యత వహిస్తూ ఎంపీ, ఎమ్మెల్యే తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన యూనివర్సిటీని సాధించేందుకు దశలవారీ ఆందోళనలు చేయనున్నట్లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అంబటి మహేందర్‌రెడ్డి, అల్లం నాగేశ్వర్‌రావు, గండి శ్రీను, గుగులోత్ వీరునాయక్, చిర్రగోని సారయ్య, ఓరుగంటి శ్రీను, బానోత్ చిన్నవెంకన్న, బాదావత్ శంకర్, అంబాల మురళి, కళ్లెం శ్రీను, కొలిపాక బాబు తదితరులు పాల్గొన్నారు.



కేసముద్రంలో రాస్తారోకో నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

తెలంగాణ ఇంటిపార్టీ జిల్లా అధ్యక్షుడిగా శంకర్‌చౌహాన్



మహబూబాబాద్ టౌన్: తెలంగాణ ఇంటి పార్టీ జిల్లా అధ్యక్షుడిగా ఈదులపూసపల్లి గ్రామానికి చెందిన ఎల్.శంకర్‌చౌహాన్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు చెరుకు సుధాకర్ శనివారం ప్రకటించారు. ఈ సందర్భంగా శంకర్ చౌహాన్ మాట్లాడుతూ సామాజిక తెలంగాణ కోసం తెలంగాణ ఇంటిపార్టీ పోరాడుతుందన్నారు. పాలకులు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టి ఇంటిపార్టీ అధికారంలోకి తీసుకరావాడానికి కృషి చేయాలని కోరారు. తన నియామకానికి కృషి చేసిన ప్రతీ ఒక్కరికి శంకర్ చౌహాన్ కృతజ్ఞతలు తెలిపారు.



అంబేద్కర్‌నగర్‌లో మొక్కలు పంపిణీ చేస్తున్న జీవవైవిధ్య కమిటీ సభ్యులు

ఒక్క ఫోన్‌కాల్‌తో..

మొక్కల పంపిణీ

మహబూబాబాద్ టౌన్ : ఒక్క ఫోన్‌కాల్‌తో పట్టణ శివారు అంబేద్కర్‌నగర్‌లో శనివారం జీవవైవిధ్య కమిటీ ఆధ్వర్యంలో 300 మొక్కలను పంపిణీ చేశారు. ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తున్నప్పటికీ మొక్కలు కావాలంటూ అంబేద్కర్‌నగర్ కాలనీవాసులు ఫోన్ చేయడంతో వెంటనే స్పందించామని జీవవైవిధ్య యాజమాన్య కమిటీ సభ్యుడు దైద వెంకన్న తెలిపారు. మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని, అందుకోసం ట్రీగార్డులను కూడ అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు ఈర్ల సారయ్య, తునం రాము, సైదులు, నాగేశ్వర్‌రావు, సత్యం, వెంకటయ్య, రేణుక, స్వరూప, రాజేశ్వరి, ఐలమ్మ, కేతమ్మ, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల్లో కేంద్రీయ విద్యాలయం

❖ తరగతులు ఎనిమిది...గదులు ఆరు ❖ 16గురికి... ఇద్దరే రెగ్యూలర్

❖ సమస్యలు పరిష్కరించాలని తల్లిదండ్రుల వేడుకోలు



మహబూబాబాద్‌లోని కేంద్రీయ విద్యాలయం

మహబూబాబాద్ ఎడ్యుకేషన్ : జిల్లా కేంద్రంలోని కేంద్రీయ విద్యాలయంలో అరకొర వసతులు రాజ్యమేలుతున్నాయి. 2014-15 విద్యాసంవత్సరం నుంచి కేంద్రీయ విద్యాలయంలో ఒకటి నుంచి ఐదు తరగతులు నిర్వహించారు. కాలక్రమేణా పాఠశాలను 8వ తరగతి వరకు అప్‌గ్రేడ్ చేశారు. ఇందుకు తగినట్టు తరగతి గదులుమాత్రం పెరుగలేదు. ఇప్పటికీ ఎనిమిది తరగతులకు ఆరు గదులు మాత్రమే ఉన్నాయి.

పేరుకే పది గదులు...

పాఠశాలలో మొత్తం పది గదులు, రెండు రేకుల షెడ్లున్నాయి. ఇందులో ఆఫీస్‌రూం, ప్రిన్సిపాల్, కంప్యూటర్, స్టాఫ్‌రూంలకు ఒక్కో గది చొప్పున మొత్తం నాలుగు గదులు కేటాయించారు. మిగిలిన ఆరు రూములు, రేకుల షెడ్లలో తరగతులు కొనసాగిస్తున్నారు. పాఠశాలలో మొత్తం విద్యార్థులు 1వ తరగతిలో 49, రెడు 41, మూడు 40, నాలుగు 40, ఐదు 41, ఆరవ 40, ఏడవ 40, ఎనిమిదవ తరగతిలో 40మంది విద్యార్థుల చొప్పున మొత్తం 331 మంది విద్యార్థులున్నారు. తరగతి గదులు సరిపడా లేకపోవటంతో పాటు విద్యార్థులు ఆడుకునేందుకు కావాల్సిన ఆట స్థలం కూడాలేదు. పాఠశాలలో టీచింగ్, నాన్‌టీచింగ్ స్టాఫ్ మొత్తం 16 పోస్టులు మంజూరు కాగా లైబ్రేరియన్, ఎల్డీసీ మాత్రమే రెగ్యూలర్ పోస్టుల్లో విధులు నిర్వహిస్తున్నారు. మిగిలిన 14 పోస్టుల్లో కాంట్రాక్ట్ ఉద్యోగులే ఉన్నారు.

నిత్య సమస్యలే...

కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కేంద్రీయ విద్యాలయంలో సెంట్రల్ సిలబస్ బోధనతోపాటు కార్పొరేట్‌స్థాయి విద్య అందుతుందనే ఆశతో పాఠశాలలో పిల్లలను చేర్పించామని ఆ స్థాయిలో విద్యాబోధన జరుగటంలేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఖమ్మం జిల్లా కేంద్రీయ విద్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ప్రిన్సిపాల్ మానుకోట కేంద్రీయ విద్యాలయంనకు అడిషనల్ ఇంచార్జి ప్రిన్సిపాల్‌గా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ప్రిన్సిపాల్‌తో సహా, రెగ్యూలర్ ఉపాధ్యాయులను నియమించటంతోపాటు తరగతి గదులు, క్రీడాప్రాంగణం కలిగిన భవనసముదాయాన్ని ఏర్పాటు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

శాశ్వత భవనం, ఉపాధ్యాయులను నియమించాలి

డి.వీరన్న, విద్యార్థి తండ్రి



కేంద్రీయ విద్యాలయానికి సొంత భవనం, శాశ్వత ఉద్యోగులను నియమించి విద్యాబోధనకు ఎటువంటి ఆటంకాలు లేకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. విద్యార్థులకు సరిపడా తరగతి గదులు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాలలో సీటు వచ్చిందంటే చాలా సంతోషపడ్డాము. కానీ సబ్జెకుల వారీగా ఉపాధ్యాయుల నియామకం లేక ఆశించిన స్థాయిలో విద్యాబోధన జరుగటంలేదు. ప్రభుత్వం వెంటనే స్పందించి భవన నిర్మాణంతోపాటు ఉపాధ్యాయుల నియామకాలను చేపట్టి విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలి.

అసాంఘిక కార్యకలాపాల అణిచివేతకు కృషి

ప్రతిభ కనపర్చిన వారికి రివార్డులు మానుకోట ఎస్పీ కోటిరెడ్డి



టౌన్ పోలీస్ స్టేసన్‌లో రివార్డు మేళాలో మాట్లాడుతున్న ఎస్పీ కోటిరెడ్డి, హాజరైన పోలీసులు

మహబూబాబాద్ క్రైం: అసాంఘిక కార్యకలాపాల అణిచివేతలో పోలీసులు చాకచక్యంగా వ్యవహరించాలని ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి ఆదేశించారు. మానుకోట టౌన్ పోలీస్‌స్టేషన్‌లో శనివారం జిల్లాలోని ఆయా పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహించడంలో అత్యంత ప్రతిభ కనపర్చిన పోలీసులకు రివార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీలసు విధి నిర్వహణలో పోటీ పడాలన్నారు. పోలీస్‌స్టేషన్‌కు వస్తున్న వారితో సత్ప్రవర్తనతో మెలగాలన్నారు. అనంతరం హరితహారంలో భాగంగా పోలీస్‌స్టేషన్‌లలో నాటిన మొక్కలను పరిరక్షించాల్సిన బాధ్యత వారిదేనన్నారు. ప్రజల్లో పోలీసుల గౌరవాన్ని పెంచేలా నడుచుకోవాలని సూచించారు. రాష్ట్ర డీజీపీ అనురాగ్‌శర్మ జిల్లాలో పని చేస్తున్న రైటర్స్, కోర్టు కానిస్టేబుళ్లకు జియో మోడెంలను అందజేస్తారని తెలిపారు. తద్వారా సాంకేతికంగా అభివృద్ధి చెంది కేసులు సత్వర పరిష్కారంతో పాటు వాటిని భద్రపర్చుకునేందుకు వీలుగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు రాజ మహేంద్రనాయక్, రాజరత్నం, ఏఆర్ డీఎస్పీ రాంచందర్, డీసీఆర్‌బీ సంతోష్, ఎస్‌బీ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్‌రాజ్, ఆర్‌ఐ నర్సయ్య, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

మా యూనివర్సిటీ

మాకే కావాలి

మహబూబాబాద్ ఎడ్యుకేషన్ : జిల్లాకు మంజూరు అయిన గిరిజన యూనివర్సిటీని మానుకోటకే కేటాయించాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అల్లపు రజనీకాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ చౌరస్తాలో శనివారం ఎంపీ అజ్మీరా సీతారాంనాయక్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మానుకోటలో ఎక్కువ గిరిజన జనాభా ఉన్నందున గిరిజన యూనివర్శిటీని కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. కానీ ఎంపీ సీతారాం నాయక్, గిరిజన శాఖా మంత్రి అజ్మీరా చందులాల్ రాజకీయ లబ్ధి కోసం, కుట్రపూరిత ఆలోచనలతో వారి సొంత ప్రాంతమైన ములుగులో ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా మానుకోటకు వచ్చే గిరిజన యూనివర్శిటీని తరిలించేందుకు చేసే ప్రయత్నాలను విరమించుకోవాలన్నారు. లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సాయి, నరేష్, నవీన్, సతీష్, శరత్, కావ్య, శ్రావణి, రజిత పాల్గొన్నారు.

21న ఎస్‌జీఎఫ్‌ఐ క్రీడలు

నెల్లికుదురు: నెల్లికుదురు మండల కేంద్రంలో ఈ నెల 21న మండల స్థాయి ఎస్‌జీఎఫ్‌ఐ క్రీడలు నిర్వహించనున్నట్లు ఎంఈవో గుగులోతు రాము శనివారం తెలిపారు. క్రీడల్లో పాల్గొనే విద్యార్థులు తప్పని సరిగా ఆధార్‌కార్డు, స్టడి సర్టిఫికెట్‌తో హాజరు కావాలని సూచించారు.

చీమ్లాతండా బాలికల ఆచూకీ లభ్యం

వరంగల్‌లో పట్టుకున్న కురవి పోలీసులు

తహసీల్దార్ సమక్షంలో తల్లిదండ్రులకు అప్పగింత



తప్పిపోయిన గిరిజన బాలికలను తహసిల్దార్ సమక్షంలో తల్లిదండ్రులకు అప్పగిస్తున్న ఎస్సై, ఐసీడీఎస్ పీడీ స్వర్ణలతలెనీనా

కురవి : కురవి మండలం నేరడ శివారు చీమ్లాతండాలో తీజ్‌పందిరి వద్ద నిద్రిస్తామని చెప్పి ఇంట్లో నుంచి పారిపోయిన గిరిజన బాలికలు భూక్య రేణుక, దారావత్ అనితల ఆచూకిని పోలీసులు ఎట్టకేలకు పట్టుకున్నారు. గిరిజన బాలికల అదృశ్యం మిస్టరీగా మారడంతో కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పోలీసులు ఎట్టకేలకు వారిని శనివారం సాయంత్రం తల్లిదండ్రులకు అప్పగించారు. కురవి తహసిల్దార్ జన్ను సంజీవ సమక్షంలో ఎస్సై అశోక్, ఐసీడీఎస్ జిల్లా అధికారి స్వర్ణలతాలెనినా, చైల్డ్‌లైన్ కో ఆర్డినేటర్ ప్రవీణ్‌కుమార్ బాలికలను వారి తల్లిదండ్రులు కిషన్, నర్సింహా దంపతులకు అప్పగించారు.

ఇంట్లో తల్లిదండ్రులు తిడుతున్నారని..

ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం..రేణుక, అనితలు ఒకరు 5, మరొకరు 2వతరగతి చదివి బడి మానేశారు. ఇంట్లో తల్లిదండ్రులు కూలీ పనిచేయించడం, తరచుగా తిట్టడం, కొడుతుండటంతో బాలికలు ఇంట్లో నుంచి వెళ్లిపోవాలని నిశ్చయించుకున్నారు. ఈనెల 10వ తేదీన తెల్లవారుజామున ఆటోలో మహబుబాబాద్ రైల్వేస్టేషన్‌కు చేరుకున్న బాలికలు స్టేషన్‌లో ఆగిన రైలు ఎక్కారు. అక్కడి నుంచి కరీంనగర్ చేరుకున్నారు. అక్కడ మరో రైలు ఎక్కి తిరుపతికి వెళ్లారు. తిరుపతిలో దేవుడిని దర్శించుకుని అన్నదాన సత్రంలో తింటూ ఎనిమిదిరోజులు గడిపారు. శుక్రవారం తిరుపతిలో కృష్ణ ఎక్స్‌ప్రెస్ ఎక్కిన బాలికలు వరంగల్‌లో దిగి రేణుక అక్కవాళ్లింటికి వెళ్లారు. ఈ క్రమంలో పోలీసులకు సమాచారం రావడంతో బాలికలను శుక్రవారం రాత్రి అదుపులోకి తీసుకున్నారు. చైల్డ్‌లైన్ 1098, చైల్డ్‌ప్రొటెక్షన్ అధికారులు బాలికల ఆచూకి కనుగొనడంలో పోలీసులకు సహకరించారు. కార్యక్రమంలో 1098 కో ఆర్డినేటర్ వెంకటేష్, మాధవి పాల్గొన్నారు.

గిరిజన వర్సిటీ తరలింపును నిరసిస్తూ రాస్తారోకో

కేసముద్రం : అధికార పార్టీ ఎంపీ, ఎమ్మెల్యేల వైఫల్యంతోనే మానుకోటకు రావాల్సిన గిరిజన యూనివర్సిటీ ములుగుకు తరలివెళ్తోందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుగులోత్ దస్రూనాయక్ ఆరోపించారు. ఈ మేరకు అధికార పార్టీ నాయకుల వైఖరిని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేసముద్రంలో శనివారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్‌లో గిరిజన యూనివర్సిటీని ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీని విస్మరించి ములుగుకు తరలించడం ఈ ప్రాంత గిరిజనులకు అన్యాయం చేసినట్లేనని విమర్శించారు. యూనివర్సిటీని తరలించడంపై నైతిక బాధ్యత వహిస్తూ ఎంపీ, ఎమ్మెల్యే తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన యూనివర్సిటీని సాధించేందుకు దశలవారీ ఆందోళనలు చేయనున్నట్లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అంబటి మహేందర్‌రెడ్డి, అల్లం నాగేశ్వర్‌రావు, గండి శ్రీను, గుగులోత్ వీరునాయక్, చిర్రగోని సారయ్య, ఓరుగంటి శ్రీను, బానోత్ చిన్నవెంకన్న, బాదావత్ శంకర్, అంబాల మురళి, కళ్లెం శ్రీను, కొలిపాక బాబు తదితరులు పాల్గొన్నారు.



కేసముద్రంలో రాస్తారోకో నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

'మీజిల్స్ , రూబెల్లా వ్యాక్సినేషన్‌ను విజయవంతం చేయాలి'

తొర్రూరు: జిల్లా వ్యాప్తంగా కొనసాగుతున్న మీజిల్స్, రూబెల్లా వ్యాక్సినేషన్‌ను విజయవంతం చేయాలని డీఎంఅండ్‌హెచ్‌వో శ్రీరాం కోరారు. శనివారం పట్టణ కేంద్రంలోని సెయింట్‌పాల్ పాఠశాలలో వ్యాక్సినేషన్ తీరును పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తొమ్మిది నెలల నుంచి 15ఏళ్లలోపు బాల బాలికలకు వ్యాక్సినేషన్ వేయించాలన్నారు. ప్రజలు ఎలాంటి అపోహాలకు లోను కాకుండా తమ పిల్లలకు వ్యాక్సినేషన్ చేయించాలని కోరారు. సెప్టెంబర్ 20 వరకు కార్యక్రమం కొనసాగుతుందన్నారు. వైద్య సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యులు సైదులు, విజయ్‌కుమార్, శ్రీకళ, సూపర్‌వైజర్ లంక కొండయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

ఎడతెరిపి లేని వర్షంతో పెసర రైతుల్లో ఆందోళన


మాటేడులో పూత, కాత లేని పెసర పంట

తొర్రూరు: రైతులు ఎన్నో ఆశలతో ఖరీఫ్ సీజన్‌లో పెసర పంటను సాగు చేశారు. వర్షాలు అరకొరగా కురిసిన పెసర పంట పండుతుందనే ఉద్దేశంతో పెసర సాగు చేయగా కీలక దశలోనే ఎడతెరిపి లేని వర్షం కురుస్తుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. జిల్లా వ్యాప్తంగా పంట పూత, కాత దశలో వర్షాలు కురియడం వల్ల పంట చేను ఏపుగా పెరిగినప్పటికి పూత రాలిపోవడంతో కాత కనిపించడం లేదు. రైతులు దుక్కులు సిద్ధం చేసుకోవడానికి ట్రాక్టర్ల కిరాయి, విత్తనాలు,

తగ్గనున్న పంట దిగుబడి

ఎరువులు, కూలీల వినియోగంతో పాటు ఎకరాకు రూ.8వేలకు పైగా పెట్టుబడులు పెట్టారు.

జిల్లా వ్యాప్తంగా 16 మండలాల పరిధిలో 16వేల హెక్టార్లలో పెసర పంటను సాగు చేశారు. తొర్రూరు మండలం మాటేడులో మధిర-295 రకాన్ని రైతులు విరివిగా సాగు చేశారు. ఆగ్రోస్ సెంటర్ ద్వారా విత్తనాలను పొంది పెసర పంటను సాగు చేసిన పంట ఏపుగా పెరిగినప్పటికి పూత, కాత కనిపించడం లేదు. దీంతో రైతులు తీవ్రమైన ఆందోళన చెందుతున్నారు.

పెట్టుబడి వచ్చే పరిస్థితి లేదు



దీకొండ కుమారస్వామి, రైతు మాటేడు

ఎంతోఆశతో పెసర పంట మధిర-295 రకాన్ని రెండు ఎకరాల్లో సాగు చేశాను. పంట చేను ఏపుగా పెరిగినప్పటికి పూత, కాత కనిపించడం లేదు. ఎకరానికి రూ.8వేలకుపైగా పెట్టుబడి పెట్టాను. కనీసం పెట్టుబడి రాని పరిస్థితి నెలకొంది. పంట నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలి.

ప్రగతిశీల భావ వ్యాప్తి కోసం ఉద్యమించాలి

ప్రొఫెసర్ విజయ్‌చంద్ర


సమావేశంలో మాట్లాడుతున్న విజయ్‌చంద్ర

తొర్రూరు: సమాజంలో ప్రగతిశీలభావ వ్యాప్తి కోసం విద్యార్థులు ఉద్యమించాలని కాకతీయ యూనివర్సిటీ న్యాయ కళాశాల ప్రొఫెసర్ టి.విజయ్‌చంద్ర కోరారు. శనివారం పట్టణ కేంద్రంలోని చాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు పైండ్ల యాకయ్య అధ్యక్షతన ఆసంఘం జిల్లా జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న విజయ్‌చంద్ర మాట్లాడుతూ దేశంలో మతతత్వ వాదుల ఆగడాలు పెరిగిపోతున్నాయని, హిందుమతోన్మాదానికి వ్యతిరేకంగా విద్యార్థులు ఉద్యమించాలన్నారు. ప్రభుత్వ విద్యను రక్షించుకోవాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందన్నారు.

సంక్షోభంలో విద్యరంగం : పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వల్ల విద్యరంగం సంక్షోభంలో కూరుకుపోయిందని పీడీఎస్‌యూ రాష్ట్రఅధ్యక్షుడు జూపాక శ్రీనివాస్ అన్నారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ అధికారంలోకి వస్తే ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తామని ప్రకటించారే తప్పా అమలు చేయడం లేదన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బి.నర్సింహారావు, జలగం శేఖర్, రాకేష్,తండాసురేష్, తొట్టిహరీష్, ధర్మారపు సందీప్, భువనగిరి మధు, యాకన్న, మహేందర్, శేఖర్, సుమన్, శ్రీకాంత్ న్యూడెమోక్రసీ నాయకులు సాయిలు, రవీందర్, పాల్గొన్నారు.

మీజిల్స్, రూబెల్లాను నిర్మూలించాలి

మరిపెడ: మీజిల్స్, రూబెల్లా వ్యాధిని నిర్మూలించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్‌రావు అన్నారు. శనివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో మీజిల్స్, రూబెల్లా వ్యాక్సిన్‌ను విద్యార్థులకు వేశారు. కార్యక్రమంలో డీఎంఅండ్‌హెచ్‌వో శ్రీరాం, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రావుల రంజిత్‌రెడ్డి, మల్లు ఉపేందర్‌రెడ్డి, సర్పంచ్ రాంలాల్, వైద్యాధికారి గుగులోతురవి, మాణిక్యం, లతీఫ్, హుస్సేన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యుత్ లైన్‌మెన్‌పై దాడి

మరిపెడ: విద్యుత్ లైన్‌మెన్ భూక్య బీకోజిపై విద్యుత్ రిటైర్డ్ ఉద్యోగి గుగులోతు రాంషా దాడి చేశాడని ఏఈ పాండునాయక్ తెలిపారు. శనివారం సబ్ స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ కరెంట్ బిల్లు పాత బకాయి ఉండడంతో ఆయన ఇంటికి కరెంట్ నిలిపివేశామన్నారు. బిల్లు కట్టడంతో కరెంట్‌ను పునరుద్ధరించామన్నారు. ఈక్రమంలో తన ఇంటికే కరెంట్‌ను నిలిపివేస్తారా అని రాంషా దాడి చేశారన్నారు. ఈవిషయంపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామన్నారు.

సంక్షేమ పథకాలపై కళా ప్రదర్శన

నర్సింహులపేట: రాష్ట్రప్రభుత్వ సంక్షేమ పథకాలపై తెలంగాణ సాంస్కృతిక సారధి కళా బృందం శనివారం మండలంలోని జయపురం, కౌసల్యాదేవిపల్లి, బొజ్జన్నపేట గ్రామాల్లో కళా ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలోరాజమౌళి,సురేష్,వెంకన్న,భరత్, అశ్విని, కవిత పాల్గొన్నారు.

దాట్లలో ఆంజనేయస్వాముల పూజలు

దంతాలపల్లి: మండలంలోని దాట్ల గ్రామంలో శనివారం ఆంజనేయ స్వాములు ప్రత్యేక పూజ చేశారు. 41 రోజుల పాటు భక్తి శ్రద్ధలతో దీక్ష నట్టిన వీరు ఆలయంలో అఖండ దీపారాధన చేశారు. కార్యక్రమంలో మోహన్, శ్రీను, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

బాలవికాస ఆధ్వర్యంలో వైద్య శిబిరం

దంతాలపల్లి: మండలంలోని నిధానపురం, ఆగపేట గ్రామాల్లో శనివారం బాలవికాస స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా తొర్రూరుకు చెందిన శ్రీకృష్ణ హాస్పిటల్ వైద్యుడు శ్రీకాంత్ 129 మందికి వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ శోభ, డీఏలు సంతోష్, నాగేశ్వర్, సర్పంచ్ పద్మ, పెండ్యాల నరేష్ పాల్గొన్నారు.

పారిశుధ్యం పనులు చేపట్టాలి

నర్సింహులపేట: గ్రామాల్లో పారిశుధ్యం పనులు చేపట్టాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భట్టునాయక్ కోరారు. శనివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ వర్షాల ప్రభావంతో వీధుల్లో బురద పేరుకుపోయిందన్నారు. ప్రజలు ఇంట్లో నుంచి బయటకు వెళ్ళలేని పరిస్థితిలో ఉన్నారన్నారు. పంచాయతీ అధికారులు స్పందించి పారిశుధ్యం పనులు చేయించాలన్నారు. కార్యక్రమంలో వంగవీటి నరేష్, శంకర్, మహేష్, సుమన్, వీరన్న, యాకయ్య పాల్గొన్నారు.

ఘనంగా శనిత్రయోదశి పూజలు


రాజరాజేశ్వరి ఆలయంలో శనిపూజల్లో పాల్గొన్న భక్తులు

నర్సింహులపేట: మండల కేంద్రంలోని రాజరాజేశ్వరి స్వామి ఆలయంలో శనివారం శనిత్రయోదశి పూజలు ఘనంగా నిర్వహించారు. కొమ్మలవంచ, దంతాలపల్లి, మరిపెడ, తొర్రూరు, నెల్లికుదురు, చిన్నగూడూరు, కేసముద్రం గ్రామాల నుంచి సుమారు 46మంది భక్తులు శనిపూజలు చేసినట్లు పూజారి దేవేంద్రశర్మ తెలిపారు.మోహన్‌రావు, లక్ష్మినారాయణరెడ్డి, వెంకన్న పాల్గొన్నారు.

'ఫొటో గ్రఫీపై జీఎస్టీ ఎత్తివేయాలి'


ఫొటో పితామహుడు లూయిస్ ముండేడా చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు

మరిపెడ: ఫొటోగ్రఫీ వస్తువులపై జీఎస్టీని ఎత్తి వేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ఫొటోగ్రాఫర్ల సంఘం కార్యవర్గ సభ్యుడు షేక్ ఫకృద్దీన్ కోరారు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో ఫొటో పితామహుడు లూయిస్ ముండేడా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు భద్రు, కార్యదర్శి లింగన్న, అభి, శ్రీరాం, నర్సయ్య, రహీం, వసంత్, నరేష్, చంటి, మధు, సాయి, రవి, సురేష్ పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ మండల కార్యవర్గం


మరిపెడ లయన్స్ క్లబ్‌కు ఎన్నికైన నూతన నాయకులు

మరిపెడ: మండలకేంద్రంలోని భార్గవ ఫంక్షన్ హాలులో శనివారం జరిగిన లయన్స్ క్లబ్ సమావేశంలో క్లబ్ మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రావులరంజిత్‌రెడ్డి,కార్యదర్శిగా శ్రీరంగం శ్రీనివాస్, కోశాధికారిగా శ్రీనివాస్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రాజేందర్‌రెడ్డి, జాన్‌బన్నీ, గుడిపుడి నవీన్‌రావు, ఉప్పల వెంకటేశ్వర్లు, మల్లు ఉపేందర్‌రెడ్డి, అచ్యుత్‌రావు, వెంకన్న, అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

7వవేతన కమిటీని అమలు చేయాలి

మరిపెడ: కేంద్ర ప్రభుత్వం పోస్టల్ సిబ్బందికి 7వవేతన కమిటీని తక్షణమే అమలు చేయాలని ఆసంఘం జిల్లా జాయింట్ సెక్రటరీ ఎం.యాదగిరి డిమాండ్ చేశారు. మరిపెడ పోస్ట్ ఆఫీస్ ఎదుటపోస్టల్ సిబ్బంది శనివారం ఆందోళన నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజీజీడీఎస్‌యూ సూచించిన సవరణలతో పాటు ఢిల్లీ, మద్రాస్‌క్యాట్ ప్రిన్సిపల్‌బెంచ్ తీర్పుప్రకారం పెన్షన్ మంజూరు చేయాలన్నారు. కార్యక్రమంలో ఖాదర్‌హుస్సేన్, రాజేందర్‌రెడ్డి, రవీందర్‌రావు, వెంకన్న, నాగజ్యోతి, నరేష్, అప్పిరెడ్డి పాల్గొన్నారు.


ఆందోళన నిర్వహిస్తున్న సిబ్బంది

యువత ప్రతిభను పెంపొందించుకోవాలి

తొర్రూరు: నిరుద్యోగ యువత ప్రతిభనుపెంపొందించుకొని ఉద్యోగ అవకాశాలు పొందాలని తొర్రూరు ఆర్‌డీవో కృష్ణవేణి కోరారు. శనివారం పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన సాధన కోచింగ్ సెంటర్‌ను ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం వివిధ విభాగాల్లో ఉద్యోగ ఖాళీల భర్తీ కోసం ప్రకటనలు జారీచేస్తున్నందున నిరుద్యోగులు కోచింగ్ సెంటర్ల ద్వారా ప్రతిభను పెంచుకొని ఉద్యోగాలను పొంది జీవితంలో స్థిరపడాలని కోరారు. కార్యక్రమంలో నిర్వహకులు పరంకుశం యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత మెగా వైద్యశిబిరం

తొర్రూరు: పట్టణ కేంద్రంలోని జడ్పీఉన్నత పాఠశాలలో ఆదివారం ఉదయం 10 గంటల నుంచి ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఇన్‌ఫిక్స్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు వి.సుధాకర్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌లోని యశోధ ఆస్పత్రికి చెందిన వైద్యులు హాజరవుతున్నట్లు తెలిపారు. గుండె సంబంధిత రోగులకు ఉచితంగా చికిత్స అందించనున్నట్లు తెలిపారు. తొర్రూరు సమీపంలోని మండలాలకు చెందిన ప్రజలు వైద్య శిబిరంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ప్రారంభోత్సవానికి ఎంపీ కెప్టెన్ లక్ష్మికాంతరావు, ఎమ్మెల్యేదయాకర్‌రావు హాజరవుతున్నట్లు తెలిపారు.

మండల స్థాయి క్రీడాకారుల ఎంపిక

తొర్రూరు: మండలంలోని కంఠాయపాలెం జడ్పీఉన్నత పాఠశాలలో శనివారం ఎస్‌జీఎఫ్ మండల స్థాయి క్రీడా పోటీలను నిర్వహించారు. క్రీడలను పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం ఉపేంద్రచారి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, విభాగాల్లో క్రీడాకారులను ఎంపిక చేశామన్నారు. కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ఐ జోన్ కార్యదర్శి పల్లె నర్సయ్య, పీడీ గండీ సతీష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు వస్తువుల బహూకరణ

తొర్రూరు: పట్టణ కేంద్రంలోని కస్తూర్బాగాంధీ విద్యాలయంలో శనివారం ప్రభుత్వం నుంచి మంజూరైన వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్‌డీవో కృష్ణవేణి, ఎంపీపీ కర్నె సోమయ్య మాట్లాడుతూ పేదవిద్యార్థుల విద్యను ప్రోత్సహించడానికి ప్రభుత్వం ప్లేట్లు, గ్లాసులు, బాక్స్‌లు, బెడ్‌షీట్స్ పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సహాకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ శైలజా పాల్గొన్నారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

తొర్రూరు: సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కాంట్రిబ్యూషనరీ పింఛన్ వ్యతిరేక పోరాట కమిటీ నాయకుడు సురేష్ కోరారు. శనివారం పట్టణకేంద్రంలో ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్1న ఉద్యోగులంతా ముకుమ్మడి సెలవులు పెట్టి నిరసనను తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో సోమారపు ఐలయ్య, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

పోలేపల్లిలో స్వచ్ఛభారత్

తొర్రూరు: మండలంలోని పోలేపల్లి గ్రామంలో శనివారం బాల వికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ నిర్వహించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ తండా వెంకన్న, సోమలింగం, రాము, శ్రీశైలం, మధు, జ్యోతి, శోభ, సుకన్య తదితరులు పాల్గొన్నారు.

ఎడతెరిపి లేని వర్షాలతో కూలిన ఇంటిగోడ

మహబూబాబాద్ రూరల్ : గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండ కురుస్తున్న వర్షాలతో జమాండ్లపల్లి గ్రామశివారులోని చంద్రుతండాలో గిరిజనుడికి చెందిన మట్టి గోడ శనివారం ఉదయం కూలిపోయింది. బాధితుల కథనం ప్రకారం జమాండ్లపల్లి శివారు చంద్రుతండాకు చెందిన బానోత్ బాల్యా ఇంటిని బానోత్ పెంటమ్మ, లాలు కు అద్దెకిచ్చాడు. ఈ క్రమంలో ఇటీవల కురుస్తున్న వర్షాలకు గోడ నాని ఒక్కసారిగా కూలింది. దీంతో అద్దెకు తీసుకున్న గూడు కూలీ పోవడంతో మొత్తం రూ.20 వేలు నష్టం వాటిల్లినట్లు బాధితుడు ఆందోళన వ్యక్తం చేస్తున్నాడు. ప్రభుత్వం స్పందించి తమను ఆదుకోవాలని బాల్యా ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

ఫొటో జర్నలిస్టులను ఆదుకుంటాం

ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్


ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్

మహబూబాబాద్ టౌన్: ఫొటో జర్నలిస్టులను ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం ప్రపంచ ఫొటో గ్రఫీ దినోత్సవాన్ని నిర్వహించారు. కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫొటో జర్నలిస్టులు ఎండలో ఎండుతూ వానలో తడుస్తూ ప్రజా సమస్యలపై ఫొటోలు తీస్తూ అధికారులు, ప్రభుత్వం ముందుకు తీసుకువచ్చి పరిష్కార మార్గం చూపుతున్నారని వెల్లడించారు. ప్రజా సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి మధు, మురళీ మోహన్, ఎం. కృష్ణ, రఘు, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ..

మహబూబాబాద్ మునిసిపల్ 20వ వార్డు పరిధిలోని జగన్ కాలనీలో మోత్కూరి వెంకటేశ్వర్లును తెలంగాణ కో-ఆపరేటివ్ కమిషనర్ వీరబ్రహ్మయ్య, స్థానిక శాసనసభ్యుడు బానోత్ శంకర్‌నాయక్ శనివారం పరామర్శించారు. వెంకటేశ్వర్లు కుమారుడు పద్మాకర్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కో-ఆపరేటివ్ కమిషనర్ వీరబ్రహ్మయ్య, ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ శనివారం జగన్ కాలనీకి చేరుకుని పద్మాకర్ కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వారి వెంట టీఆర్ఎస్ అర్బన్ ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీన్, కౌన్సిలర్ ఎండి.ఫరీద్, టీఆర్ఎస్ మండల కార్యదర్శి చిట్టోజు రవీంద్రాచారి తదితరులు ఉన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

పాఠశాలలను సందర్శించిన ఎమ్మెల్యే శంకర్‌నాయక్


రామన్నపేట కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే శంకర్‌నాయక్

మహబూబాబాద్ ఎడ్యుకేషన్ : జిల్లా కేంద్రం శివారు రామన్నపేట కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, ధర్మన్న కాలనీలోని కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయాలను ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ శనివారం సందర్శించారు. ఆంధ్రజ్యోతి మెయిన్ ఎడిషన్‌లో ప్రచురితమైన భయం..భయంగా ఆరుబయటికి అనే శీర్షికకు స్పందించిన ఎమ్మెల్యే శంకర్‌నాయక్ రామన్నపేట కాలనీ పాఠశాలను సందర్శించారు. అనంతరం కాలనీలోని వీధులన్ని కాలినడకన తిరుగుతూ.. కాలనీ అభివృద్ధికి రూ.5 లక్షలు మంజూరు చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కౌన్సిలర్లు మార్నేని వెంకన్న, యాళ్ల పుష్పలత, డోలి లింగుబాబు, నాయకులు భూక్య ప్రవీన్, ఎడ్ల రమేష్, ఎడ్ల వేణు, చిట్టోజు రవీంద్రాచారి తదితరులు ఉన్నారు.

కేసముద్రంలో కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ...

కేసముద్రం : ఎంపీడీవో కార్యాలయంలో శనివారం 70 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం స్టేషన్, విలేజి కేసముద్రంలలోని ఎన్టీఆర్‌నగర్, ఆదర్శనగర్, ఎర్రగడ్డకాలనీల్లో ఇంటింటికి తిరిగి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమాల్లో ఎంపీపీ కదిరె రాధిక, జడ్పీటీసీ, సొసైటీ చైర్మన్ బండారు పద్మ, వెంకన్న, తహసీల్దార్ యోగీశ్వర్‌రావు, మార్కెట్ వైస్ చైర్మన్ చంద్రమోహన్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మాచర్ల రమేష్, కోఆప్షన్ సభ్యులు నజీర్ అహ్మద్, సీఈవో మల్లారెడ్డి, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

విద్యార్థులకు మార్గనిర్దేశకులు ఉపాధ్యాయులే

● అంకితభావంతో పనిచేస్తేనే గుర్తింపు ● జేసీ దామోదర్‌రెడ్డి


ఉపాధ్యాయులు తయారు చేసిన చార్ట్‌ను ప్రదర్శిస్తున్న దృశ్యం

మహబూబాబాద్ ఎడ్యుకేషన్ : విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను, నైపుణ్యాన్ని వెలికితీసే విధంగా విద్యాబోధన ఉండాలని జాయింట్ కలెక్టర్ దామోదర్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల శిక్షణ శిబిరాన్ని శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పాఠశాలల్లో విలువలతో కూడిన విద్యనందించాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు మార్గనిర్దేశకులుగా ఉండాలని తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు చదువుకోవటంతో కలిగే ఉపాధి అవకాశాలపై ఉపాధ్యాయులు అవగాహన కల్పిస్తూ పాఠశాలకు క్రమం తప్పకుండా వచ్చే విధంగా చూడాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను వివరించాలన్నారు. శిక్షణలో పొందిన ప్రతీ అంశాన్ని పాఠశాల స్థాయిలో విద్యార్థులకు అందించే విధంగా చూడాలన్నారు. ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలన్నారు. మహబూబాబాద్ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు వృత్తిలో నైపుణ్యం పెంపొందించేందుకు శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేయటం హర్షించదగిన విషయమన్నారు. సామాజిక సేవకే కాకుండా విద్యార్థులకు మెళకువలతో కూడిన విద్యనందించేందుకు లయన్స్‌క్లబ్ ఇటువంటి కార్యక్రమాలు చేపట్టిందని వెల్లడించారు. ఉపాధ్యాయలకు పీఎస్.శర్మ శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమంలో లయన్స్ క్వెస్ట్ సభ్యుడు బవిరిశెట్టి నాగేశ్వర్‌రావు, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు ఎ.వెంకటేశ్వర్లు, సభ్యులు యాళ్ల మురళీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హరిత హారంపై నేనుసైతం సైకిల్‌యాత్ర

నెల్లికుదురు: హరితహారం కార్యక్రమంలో భాగంగా ప్రతీ గ్రామంలో మొక్కలు నాటాలని కోరుతూ నేను సైతం స్వచ్ఛంధ సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి మహ్మద్ సలీమా చేపట్టిన సైకిల్ యాత్ర శనివారం నెల్లికుదురుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొక్కలునాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలన్నారు. ప్రతీ గ్రామంలో వేలాది మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పొక్కుల సదానందం, మార్కెట్ వైస్ చైర్మన్ జిలుకర యాలాద్రి, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ బాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

వీఆర్ఏ మృతి

మహబూబాబాద్ రూరల్ : మహబూబాబాద్ మండలం అనంతారం గ్రామానికి చెందిన వీఆర్ఏ చింతమల్ల విజయ రాజు(28) శుక్రవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. రాజుకు భార్య, ఇద్దరు కుమారులు, తల్లి ఉన్నారు. మృతుడిని పరామర్శించిన వారిలో సర్పంచ్ బూర్ల సుశీల, టీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు ప్రభాకర్, వీఆర్వో ఫాతిమా, గ్రామ పంచాయితీ సిబ్బంది ఉన్నారు.

కలెక్టరేట్ ఎదుట రెవెన్యూ ఉద్యోగుల నిరసన


కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న రెవెన్యూ అసోసియేషన్ నేతలు, ఉద్యోగులు

మహబూబాబాద్ టౌన్: భూపాలపల్లి జయశంకర్ జిల్లా భీమదేవరపల్లి తహసీల్దార్ కిరణ్‌పై మాణిక్యపురం సర్పంచ్ వనపర్తి రాజయ్య దుర్భాషలాడడాన్ని వ్యతిరేకిస్తూ కలెక్టరేట్ ఎదుట జిల్లా రెవెన్యూ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో రెవెన్యూ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మాధవపెద్ది వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ విధుల్లో ఉన్న తహసీల్దార్‌ను సర్పంచ్ దుర్భాషలాడడం సరికాదన్నారు. తరుచుగా రాష్ట్రంలో అక్కడక్కడా రెవెన్యూ ఉద్యోగులపై ప్రజా ప్రతినిధులు దాడులు చేయడం, దుర్భాషలాడడం జరుగుతోందని వారిపై కఠిన చర్యలు తీసుకుని ఇలంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు.

బురద రోడ్డుపై నాట్లు వేసి నిరసన


మహబూబాబాద్ మండలం శనిగపురం పాతతండా రోడ్డుపై నాట్లు వేస్తున్న గిరిజనులు

మహబూబాబాద్ రూరల్ : మహబూబాబాద్ మండలం శనిగపురం గ్రామశివారు బోడతండా, పాతతండాకు వెళ్లే దారి మూడురోజులుగా ఎడతెరిపి లేకుండ కురుస్తున్న వర్షాలకు బురదమయంగా మారింది. దీంతో తండాలోని గిరిజనులు గుగులోతు రాములునాయక్ ఆధ్వర్యంలో తమతండాకు రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరుతూ శనివారం బురదమయంగా ఉన్న రోడ్లపై నాట్లు వేసి నిరసన తెలిపారు. కార్యక్రమంలో వెంకన్న, బాలు, అమృత, రమ, ఉపేందర్ పాల్గొన్నారు.

కేసముద్రంలో...

కేసముద్రం : మండలంలోని ఇనుగుర్తి నుంచి కట్టుకాల్వతండా మీదుగా నెక్కొండ మండలం బొల్లికొండకు వెళ్లే రోడ్డు బురదమయంగా మారడంతో తండావాసులు శనివారం నాట్లు వేసి నిరసన వ్యక్తం చేశారు. కొన్నేళ్ల క్రితం నిర్మించిన ఈ రోడ్డు పూర్తిగా బురదమయంగా మారి నడిచేందుకు వీలు లేకుండా ఉందని, పాలకులకు ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని ఆరోపించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు కొట్టం మహేందర్, తండావాసులు నూనావత్ శంకర్, వెంకన్న, యాకు, గుగులోత్ దామ, వెంకట్రాం పాల్గొన్నారు.


నెల్లికుదురు పోలీస్‌స్టేషన్ ఎదుట కోతకు గురైన రోడ్డు


కేసముద్రం మండలం ఇనుగుర్తి కట్టుకాల్వతండా రోడ్డుపై నాట్లు వేస్తున్న తండావాసులు

బురదమయమైన రోడ్లు..

నెల్లికుదురు: రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఎదుట ప్రధాన రాహదారి కోతకు గురైంది. దీంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి. స్థానిక పీహెచ్‌సీ ఎదుట బ్రాహ్మణకొత్తపల్లి రోడ్డుపై గుంతలు ఏర్పడి నీరు నిలిచింది. మునిగలవీడు దొమ్మరిగడ్డ కాలనీలో రోడ్డు బురదమయమైంది. మరమత్తులు చేపట్టాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

కరువు తీరా వానలు



గార్ల సమీపంలోని పాకాల వాగులోని చెక్‌డ్యాంపై ప్రవహిస్తున్న వరదనీరు

నిండుతున్న చెరువులు

వరిసాగుపై లేచొచ్చిన ఆశలు

చురుకుగా సాగుతున్న నాట్లు

శనివారం జిల్లాలో 282.4 మి.మీటర్ల వర్షపాతం

బయ్యారంలో అత్యధికం

మహబూబాబాద్ అగ్రికల్చర్ : బంగాళ ఖాతంలో ఏర్పడ్డ అల్పపీడన ప్రభావంతో జిల్లాలో ఒక మోస్తారు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నెల 8 నుంచి జిల్లాలో వర్షాలు ప్రారంభమయ్యాయి. అంతకు ముందు 20 రోజుల వరకు వర్షాలు లేకపోవడంతో వరిసాగుపై ఆశలు వదులుకున్న రైతులకు ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో ప్రాణం లేచొచ్చినట్లయింది. పునాస పంటలకు ప్రాణం పోసిన ఈ వర్షాలు వరికి కూడ ప్రాణాలు పోశాయి. జిల్లాలోని వివిధ చెరువులకు నీరు చేరుతుండడంతో కొన్ని చెరువులు దాదాపు అలుగులు పోస్తున్నాయి. తొర్రూరులోని చెర్లపాలెం, కర్రెవాణికుంట, దంతాలపల్లిలోని జమ్మికుంట, ఇనుగుర్తిలోని బేటీ చెరువు, కురవిలోని చెరువులు, గార్లలోని పెద్దచెరువు నిండి అలుగుపోస్తుండగా వివిధ మండలాల్లోని చెరువుల్లోకి నీరు భారీగా నీరు చేరి నిండుకునేందుకు సిద్దంగా ఉన్నాయి. గత మూడ్రోజులుగా కురుస్తున్న వర్షాలతో, పై జిల్లాలో కురుస్తున్న వర్షాలతో వాగులు, వంకల్లో వరదనీరుతో భారీగా ప్రవహిస్తున్నాయి. ఈ రెండు, మూడు రోజులు వరుసగా వర్షాలు కురిస్తే ఎక్కువశాతం చెరువులు నిండే అవకాశం కనబడుతోంది. దీంతో చెరువులకు నీరు చేరుతుండడంతో వరినాట్లను వేగతరం చేశారు. సాధారణ విస్తీర్ణం కంటే ఎక్కువ విస్తీర్ణంలో వరిసాగు అయ్యే అవకాశం కనబడుతోందని జిల్లా వ్యవసాయాధికారులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా గార్ల పాఖాలలోని చెక్‌డ్యాం పై నుంచి శనివారం వాగు నీరు ప్రవహిస్తుండడంతో రాంపూరం, మద్దివంచ గ్రామాలతో గార్ల మండల కేంద్రంతో సంబంధాలు తెగిపోయాయి.

జిల్లాలో 282.4 మి.మీటర్ల వర్షపాతం...

బంగాళఖాతంలో ఏర్పడ్డ అల్పపీడనం కారణంగా మహబూబాబాద్ జిల్లాలో వర్షాలు కురుస్తున్నాయి. జిల్లాలోని 16 మండలాల్లో శనివారం 282.4 మి.మీటర్ల వర్షపాతం కురిసినట్లు జిల్లా అధికారులు ప్రకటించారు. బయ్యారం మండలంలో అత్యధిక వర్షపాతం నమోదుకాగా నర్సింహులపేట, గూడూరు, కురవి, తొర్రూరు, కొత్తగూడ, మహబూబాబాద్, మరిపెడ, నెల్లికుదురు మండలాల్లో భారీగా వర్షం కురిసింది. బయ్యారంలో 32.2 మి.మీటర్లు, నర్సింహులపేటలో 30.0, గూడూరులో 29.8, కురవిలో 28.4, కొత్తగూడలో 27.4, తొర్రూరులో 27.6, మరిపెడలో 24.0, నెల్లికుదురులో 22.4, గార్లలో 13.8, కేసముద్రంలో 16.4, డోర్నకల్‌లో 10.2 మి.మీటర్ల వర్షపాతం కురిసింది. గంగారం, చిన్నగూడూరు, దంతాలపల్లి మండలాల్లో సాధారణ వర్షపాతం కురిసింది. మరో మూడ్రోజుల పాటు ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని హైద్రాబాద్ వాతావరణశాఖ హెచ్చరిస్తున్నారు. గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలతో ఓవైపు చెరువులోకి నీరు చేరుతుండగా మరికొన్ని చెరువులు అలుగులు పోస్తున్నాయి. వరుసగా వర్షాలు కురుస్తుండడంతో పెసరపంట, మొక్కజొన్న పంటలకు నష్టం వాటిల్లింది.

గొడుగుల నీడలో రెవెన్యూ సిబ్బంది విధుల నిర్వహణ

కొద్దిరోజులుగా జిల్లాలో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. శనివారం కురిసిన వర్షాలతో జిల్లాలోని గంగారం, తహసీల్ కార్యాలయం పూర్తిగా కురవడంతో తహసీల్దార్‌తో పాటు సిబ్బంది గొడుగులు ఏర్పాటు చేసుకుని విధులు నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడింది. అలాగే గంగారంలో పాఠశాలలు తెరుచుకోలేదు. మహబూబాబాద్ జమాండ్లపల్లి శివారులోని చంద్రుతండాలో ఓ గిరిజనుడికి చెందిన మట్టిఇంటిగోడలు కూలిపోయి రూ.20 వేల నష్టం వాటిల్లింది. బయ్యారంలో ఓ ఇంటిగోడ కూడ కూలిపోయింది. నెల్లికుదురు, ఇతర మండలాల్లో చెరువుల్లోకి భారీగా నీరుచేరుతోంది.

ఏజెన్సీలో..
భారీ వర్షం



జీసీసీ డిపో వద్ద బురదమయం



కొత్తగూడలో వర్షం

కొత్తగూడ : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో ఏజెన్సీ మండలమైన కొత్తగూడలో గత రెండురోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. శుక్రవారం 25.2ఎంఎం వర్షపాతం నమోదుకాగా శనివారం కూడా మండలంలో భారీ వర్షం కురిసింది. మండలంలోని చెరువులు మత్తడి పోశాయి. మండలంలోని వాగులు పొంగి ప్రవహించాయి. దీంతో మండల కేంద్రానికివచ్చే ప్రజలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. మండల కార్యాలయంలోని వ్యవసాయశాఖ, గిరిజన సంక్షేమశాఖ సహాయఅభివృద్ధి అధికారికార్యాలయం, ఎంఎల్ఎస్ గోదాంవద్ద, రెవెన్యూ కార్యాలం, ఎంపీడీవో కార్యాలయం, ప్రాథమికోన్నత పాఠశాల, ప్రభుత్వ వైద్యాశాలతో పాటు పలు కార్యాలయాలలో భారీగా వర్షం నీరు నిలబడటంతో అధికారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు పడ్డారు.

కొమ్ములవంచ గేట్లు శిథిలం..

లీకేజీతో సాగునీరు వృథా

నర్సింహులపేట : మండలంలోని కొమ్ములవంచ గ్రామ శివారు ఆకేరు వాగుపై ఏర్పాటు చేసిన ఆనకట్ట కుడి కాల్వ గేట్లు శిథిలమై లీకేజీ అవుతున్నాయి. రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఆనకట్టలోకి వరద నీరు వచ్చి చేరడంతో శనివారం కట్ట మత్తడిపోస్తోంది. ఐదు దశాబ్దాల క్రితం ఏర్పాటు చేసిన కట్ట ఇసుకతో పూడిపోవడమే కాకుండా, గేట్ల తలుపులు శిథిలమయ్యాయి. ఏళ్ల తరబడి మరమ్మతు చేయకపోవడంతో సాగుకు ఉపయోగ పడాల్సిన వరద నీరు ఆకేరులో వృథాగా పోతోందని కొమ్ములవంచ, జయపురం, రామన్నగూడెం, ముంగిమడుగు గ్రామాల రైతులు ఆందోళన చెందుతున్నారు. కుడి కాల్వ పూడికతో పేరుకుపోవడంతో సిమెంట్ లైనింగ్ కోసం 1997లో కోటి రూపాయలను మంజూరు చేసి కాల్వ పనులను పునర్‌నిర్మించినప్పటికీ ఫలితం లేకుండా పోతోందన్నారు.

కొమ్ములవంచ ఆనకట్టకు ఆరు దశాబ్దాల కిందట ఏర్పాటు చేసిన గేట్లు కావడంతో క్రమేపి శిథిలావస్థకు చేరాయి. ఆనకట్ట వచ్చి చేరిన వరద నీరు గేట్లు లీకేజవుతూ సాగుకు ఉపయోగపడాల్సిన నీరు ఆకేరులో వృథాగా పోతోంది. ఇరిగేషన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఆనకట్టును పునర్‌నిర్మించాలి..

- డొనికని రామన్న ఉప సర్పంచ్ కొమ్ములవంచ

ఐదు దశాబ్దాల కిందట ఆకేరు వాగుపై నిర్మించిన ఆనకట్ట పూర్తిగా పూడుకుపోయింది. కట్టు గేట్లు సైతం శిథిలావస్థకు చేరి గేటు తలుపులు లీకేజీ అవుతూ కట్టలో నిల్వ ఉన్న నీరు వృథాగా పోతోంది. పాలకులు స్పందించి నిధులు మంజూరు చేసి పునర్ నిర్మించాలి.



మత్తడి పోస్తున్న కొమ్ములవంచ ఆనకట్ట, శిథిలమైన గేట్ల నుంచి వృథాగా పోతున్న నీరు

పెసర, మొక్కజొన్న పంటలకు నష్టం



పర్వతగిరిలో వర్షాలతో పెసర్లలో మొలకెత్తిన విషయాన్ని చూస్తున్న ఏడీఏ లక్ష్మీనారాయణ, ఏవో రామారావు

నేలవాలుతున్న మొక్కజొన్న

పెసర కాయలకు మొలకలు

మరో రెండ్రోజులు వర్షాలు కొనసాగితే భారీ నష్టం

మహబూబాబాద్ అగ్రికల్చర్ : బంగాళఖాతంలో ఏర్పడ్డ అల్పపీడన ప్రభావంతో కొద్ది రోజులుగా మహబూబాబాద్ జిల్లాలో కురుస్తున్న వర్షాలతో పలు మండలాల్లో పెసర, మొక్కజొన్న పంటలకు నష్టం వాటిల్లుతోంది. జూన్‌లో వేసిన పెసరపంట కాయ తెంపేదశలో ఉంది. మరో ఐదారురోజుల్లో పెసర చేను తెంపేందుకు సిద్దమవుతున్న తరుణంలో వర్షాలు కురవడంతో నష్టపోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. మహబూబాబాద్, కేసముద్రం మండలాల్లోని పెసర పంటల్లో కాయ చెట్టుమీద ఉండగానే వర్షాలతో మొలకెత్తడంతో రైతులు లబోదిబోమంటున్నారు. జిల్లాలో పెసర 15,778 హెక్టార్లలో పెసర వేయాల్సి ఉండగా ఈ ఖరీఫ్‌లో 12,834 హె క్టార్లలో సాగు చేశారు. మొక్కజొన్న 13880 హెక్టార్లకు గాను 15,301 హెక్టార్లలో సాగు చే స్తున్నారు. మహబూబాబాద్, కేసముద్రం మండలాల్లో దాదా పు 400 ఎకరాల్లో పెసర పం టకు నష్టం వాటిల్లిందని వ్యవసాయశాఖ అధికారులు ప్రాథమిక అంచనా వేస్తున్నారు. పర్వతగిరి గ్రామంలో పెసరపంటకు తీవ్ర నష్టం జరగడంతో రైతులు వ్యవసాయశాఖకు సమాచారం అందించడంతో మహబూబాబాద్ ఏడీఏ లక్ష్మీనారాయణ, మండల వ్యవసాయాధికారి కె.రామారావులు అక్కడికి వెళ్లి మొలకెత్తిన పెసరపంటను పరిశీలించారు. పెసరపంట కోత దశకు రావడంతో వానదేవుడు తమను నిట్టనిలువునా ముంచాడని, తాము నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందించాలని రైతులు అధికారులకు విన్నవించారు. దీంతో సుమారు 400 ఎకరా ల్లో పెసరపంటకు నష్టం వాటిల్లిందని ప్రాథమిక అం చనా వేశా రు. అలాగే కేసముద్రం మండలంలో గత రెండు రోజుల క్రితం బలమైన గాలులు వీచ డం వల్ల మొక్కజొన్న పంట చేలు నేలకు వంగిపోయాయి. తాళ్లపూసపల్లి, కల్వల గ్రామాల్లో వంద ఎకరా లకు పైగా మొక్కజొన్నకు నష్టం వాటిల్లిందని వ్యవసాయాధికారి వాసుదేవరెడ్డి ప్రాథమిక అంచనా వేశారు. ఇదే వర్షాలు మరో రెండుమూడ్రోజులు కొనసాగితే పెసర, మొక్కజొన్న పంటలకు భారీ నష్టం వాటిల్లుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.



పెసరకాయలకు మొలకలు వస్తున్న దృశ్యం



పాలంపేటలోని రామప్ప దేవాలయంలో కూలిపోయిన ప్రాకారం

కూలిన రామప్ప దేవాలయం తూర్పు ప్రాకారం

వెంకటాపురం (రామప్ప) : జయశంకర్ జిల్లా వెంకటాపురం మండలంలోని పాలంపేట గ్రామంలో రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తుండడంతో సుప్రసిద్ధ రామప్ప దేవాలయం తూర్పు ప్రాకారం(ప్రహరీగోడ) శనివారం కూలింది. గతంలో తూర్పు ముఖద్వారం కూలిపోగా దానిని అనుకుని ఉన్న సుమారు 36 మీటర్ల పొడవైన గోడ పూర్తిగా నేలమట్టమైంది. నంది మంటపం వెనుక ఉన్న గోడ కొంతకాలంగా శిథిలావస్థలో ఉంది. రాతి శిలలతో నిర్మించిన గోడను పురావస్తు శాఖ అధికారులు పట్టించుకోకపోవడంతోపూర్తిగా కూలిపోయింది. కామేశ్వరాలయాన్ని పునరుద్ధరణ పేరుతో విప్పి కుప్పపెట్టిన అధికారులు పునర్నిర్మాణం మాత్రం చేయలేదు. ఇప్పటికైనా పురావస్తు శాఖ అధికారులు పట్టించుకుని రామప్ప పరివార ఆలయాలను పునరుద్ధరించాలని భక్తులు, సందర్శకులు కోరుతున్నారు.

చక్రాల వాగులో చిక్కుకున్న కానిస్టేబుల్

● గంటపాటు నరకయాతన ● కాపాడిన గిరిజనులు



ఒర్రెలో కొట్టుకుపోతూ చెట్టు సాయంతో వరదలో చిక్కుకున్న కానిస్టేబుల్ నాగేశ్వర్‌రావు

ములుగు(జయశంకర్ జిల్లా) : ఓ కానిస్టేబుల్ వరదలో చిక్కుకొని గంటపాటు నరకయాతన అనుభవించాడు. ములుగు మండలం పంచోత్కులపల్లి గ్రామ సమీపంలో భారీ వర్షాలకు ఉధృతంగా ప్రవహిస్తున్న చక్రాల ఒర్రెను దాటే క్రమంలో శనివారం ఈ సంఘటన చోటుచేసుకుంది. మంగపేట పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్సైగా పనిచేస్తున్న దోజె సారయ్య శుక్రవారం విధి నిర్వహణలో ఉండగా గుండెపోటుతో మరణించగా స్వగ్రామమైన కొత్తూరు గ్రామపంచాయతీ పరిధి పంచోత్కులపల్లిలో శనివారం అంత్యక్రియలుజరిగాయి. దూరపు బంధువైన సారయ్యను చివరి చూపు చూసేందుకు వరంగల్ రూరల్ జిల్లా నల్లబెల్లి పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న జయశంకర్ జిల్లా ఏటూరునాగారం మండలం తుపాకులగూడానికి చెందిన మల్లెల నాగేశ్వర్‌రావు తోటి సిబ్బందితో కలిసి వచ్చాడు. తిరుగు ప్రయాణమైన క్రమంలో దారిమధ్యలోని చక్రాల ఒర్రె రోడ్డుపై నుంచి ప్రవహిస్తోంది. కాలినడకన దాటే ప్రయత్నం చేసిన నాగేశ్వర్‌రావు ఒక్కసారిగా నీటి ఉధృతికి కొట్టుకుపోయాడు. కొద్దిదూరం వెళ్లగానే ఓచెట్టును అదును చేసుకొని ఆగిపోయాడు. ఈ సంఘటనను ప్రత్యక్షంగా చూస్తున్నవారు తీవ్ర ఆందోళనకు గురయ్యాడు. వరద అంతకంతకు పెరుగుతుండటంతో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. నాగేశ్వర్‌రావును అప్రమత్తం చేస్తూనే గ్రామస్థులు బయటకు తీసుకువచ్చేందుకు ప్రయత్నించారు. గంట పాటు వరదలో నరకయాతన పడ్డ నాగేశ్వర్‌రావు తాడు సహాయంతో మెల్లగా ఒడ్డుకు చేరుకున్నాడు. ఈ విషయం తెలుసుకున్న ములుగు పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి పరిస్థితిని సమీక్షించారు.

పరిశ్రమల స్థాపనకు ఓరుగల్లు అనుకూలం

● ప్రతిభావంతులైన నిరుద్యోగులకు టాస్క్ ద్వారా శిక్షణ ● వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్

సుబేదారి(హన్మకొండ): పరిశ్రమల స్థాపనకు ఓరుగల్లులో అనుకూలవాతావరణం ఉందని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు.తెలంగాణ అకాడమీ ఆఫ్ స్కిల్అండ్‌నాలెడ్జ్(టాస్క్) ప్రతినిధులు, వివిధ పరిశ్రమల నిర్వాహకులతో హన్మకొండ నక్కలగుట్టలోని హరిత కాకతీయ హోటల్‌లో శనివారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ నగర అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ రూ.300 కోట్లు కేటాయించారని తెలిపారు. హైదరాబాద్ తర్వాత అతిపెద్ద రాజధానిగా వరంగల్ నిలవాలనే ఉద్దేశంతో ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ పరిశ్రమలు, ఐటీ సెక్టార్లు ఇక్కడికి తీసుకురావడానికి కృషి చేస్తున్నారన్నారు. ఎడ్యుకేషన్ హబ్‌గా ఉన్న వరంగల్ అనేక ఇంజనీరింగ్ కళాశాలల్లోని ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో టాస్క్ రీజినల్ సెంటర్‌ను ఇక్కడ ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. ఐటీ, ఇతర కంపెనీలు లేక ప్రతిభావంతులువలన వెళ్తున్నందున తెలుత టాస్క్ సెంటర్లను నెలకొల్పి క్రమేపి పరిశ్రమల స్థాపనకు చర్యలు తీసుకుంటామన్నారు. ఇక్కడ కాటన్, మిర్చి, టెక్స్‌టైల్ పరిశ్రమల స్థాపనకు అనుకూల పరిస్థితులు ఉన్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అలాగే స్కిల్డ్ లేబర్ శిక్షణ కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. రిటైర్డ్ ఉద్యోగుల అనుభవాలను, పని తీరు ఆధారంగా టాస్క్‌లో అవకాశాలు ఉంటాయన్నారు. త్వరలో యూత్ కోసం సెమినార్ ఏర్పాటు చేసి నైపుణ్యంపై కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. వరంగల్‌లో ఉన్న ఇంజనీరింగ్, ఫార్మసీ కళాశాలలతో పాటు నిట్, ఇతర వృత్తి విద్యా కళాశాలల ద్వారా సుమారు 40వేల మంది విద్యార్థులు పట్టభద్రులై ఉపాధి అవకాశాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వరంగల్ నగర యువత సంక్షేమం కోసం రాష్ట్ర ఐటీశాఖ మంత్రి కేటీఆర్‌తో పలుమార్లు చర్చించగా టాస్క్ సెంటర్ ఏర్పాటు చేయడానికి సమ్మతించారని ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్ తెలిపారు. ఈ సమావేశంలో టాస్క్ సీఈవో సుజీవ్‌నాయర్, ఓఎస్‌డీ సూర్యప్రకాశ్, టాస్క్ ప్రతినిధులు బి.రమేష్, జి.సుధీర్, రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

గొడుగులు పట్టుకుని విధులు

గంగారం (మహబూబాబాద్ జిల్లా) : గంగారంలోని మండల రెవెన్యూ కార్యాలయం వర్షాలకు కురుస్తుండడంతో సిబ్బంది శనివారం గొడుగులు పట్టుకుని విధులు నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొంది. కొత్త మండలానికి భవనాలు నిర్మించకపోవడంతో పాత ఉపాధ్యాయుల క్వార్టర్‌లో తహసీల్దార్ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో రెండు రోజులుగా కురుస్తున్న వానలకు కార్యాలయంలోని ప్రతీ గది కురుస్తోంది. దీంతో రెవెన్యూ సిబ్బంది గొడుగులు పట్టుకునివిధులు నిర్వహిస్తున్నారు. రెవెన్యూ రికార్డులు, కంప్యూటర్లు సైతం తడుస్తుండటంతో టార్పాలిన్ కవర్లు కప్పి ఉంచారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి కార్యాలయ భవనం కోసం నిధులు మంజూరు చేయాలని కోరుతున్నారు.



విధుల్లో గొడుగు పట్టుకుని ఉన్న సిబ్బంది



మండలంలోని చీకుపల్లి అటవీ ప్రాంతంలో ఉధృతంగా ప్రవహిస్తున్న బొగత జలపాతం

ఉధృతంగా ప్రవహిస్తున్న బొగత జలపాతం

వాజేడు (జయశంకర్ జిల్లా) : వాజేడు మండలంలోని చీకుపల్లి అటవీ ప్రాంతంలో గల బొగత జలపాతం ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు ఉధృతంగా ప్రవహిస్తోంది. జలధారలు సుమారు 50 అడుగుల ఎత్తు నుంచి కిందకు వస్తుండడంతోజలపాతం నిండు కుండలా ప్రవహిస్తోంది. దీంతో బొగత జలపాతం అందాలు రెట్టింపుఅయ్యాయి. జలపాతం ఉధృతంగా ప్రవహిస్తుండడంతో ఇటీవల నిర్మించిన రాళ్ల కట్టలు కొంతమేర దెబ్బతిన్నాయి. జలపాతం అందాలను చూసేందుకు శనివారం పర్యాటకులు పోటెత్తారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన పర్యాటకులకు జలపాతం అందాలు కొత్తఅనుభూతులను మిగులుస్తున్నాయి. అలాగే జలపాతంవద్ద రెస్క్యూ టీం రక్షణ చర్యలను పటిష్టం చేసింది.

బొగత అందాలను ఆస్వాదించండి

రాష్ట్ర బేవరీజెస్ కార్పొరేషన్ చైర్మన్ దేవీప్రసాద్

జలపాతం వద్ద అటవీశాఖ ఆధ్వర్యంలో హరితహారం

వాజేడు(జయశంకర్ జిల్లా) : తెలంగాణ నయాగారాగా పేరుగాంచిన వాజేడు మండలంలోని చీకుపల్లి అటవీ ప్రాంతంలో గల బొగత అందాలను ఆస్వాదించాలని రాష్ట్ర బేవరీజెస్ కార్పొరేషన్ చైర్మన్ దేవీప్రసాద్ అన్నారు. బొగత జలపాతాన్ని శనివారం ఆయన సందర్శించి అటవీశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన హరితహారంలో భాగంగా ఏటూరునాగారం ఐటీడీఏ పీవో చక్రధర్‌రావుతో కలిసి మొక్క నాటారు. అనంతరం జలపాతం వద్దకు చేరుకుని అందాలకు మంత్రముగ్ధులయ్యారు. టీఎన్‌జీవోస్ రాష్ట్ర అధ్యక్షుడు రవీందర్, మిగిలిన సభ్యులు, స్నేహితులు, కుటుంబసభ్యులతో కలిసి జలపాతం అందాలను వీక్షించారు. జలపాతం విశేషాలను స్థానిక రేంజర్ డోలి శంకర్‌ను అడిగి తెలుసుకున్నారు. జలపాతం వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. అటవీశాఖ ఉద్యోగులు, స్థానికులు, పర్యాటకులు దేవీప్రసాద్‌తో కలిసి సెల్ఫీలు దిగారు. ఈ సందర్భంగా దేవీప్రసాద్ మాట్లాడుతూ సమైక్య రాష్ట్రంలో తెలంగాణ చాలా వెనుకబడిపోగా, ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు తర్వాత ఎంతో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. జలపాతం అభివృద్ధిలో కలెక్టర్ మురళిని ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు తెలిపారు. ఈ జలపాతం రాష్ట్రంలో ప్రధాన పర్యాటక కేంద్రంగా మారుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే హరితహారం కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని దేవీప్రసాద్ కోరారు. ఈ కార్యక్రమంలో జేకే.శ్రీనివాస్, ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, ఈవోపీఆర్డీ నిమ్మటూరి వెంకటేశ్వర్‌రావు, రేంజర్ శంకర్, ఎఫ్‌బీవోలు కేవల్‌రామ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



జలపాతం సమీపంలో మొక్క నాటుతున్న దేవీప్రసాద్, ఐటీడీఏ పీవో

22న నర్సింగ్ ఉద్యోగాలకు జాబ్‌మేళా

కాకతీయ కాలనీ(హన్మకొండ): వరంగల్ ములుగురోడ్డులోని ప్రభుత్వ ఐటీఐ క్యాంపస్‌లో గల జిల్లా ఉపాధి కార్యాలయంలో ఈనెల 22న 150 నర్సింగ్ ఉద్యోగాల భర్తీకి జాబ్‌మేళా నిర్వహించనున్నట్లుఅర్బన్ జిల్లా ఉపాధి అధికారి వి.వెంకటపతి ఒక ప్రకటనలో తెలిపారు.హైదరాబాద్ అపోలో హోం కేర్‌లో నర్సింగ్ ఉద్యోగాలకుకోసం నిర్వహించే జాబ్ మేళాలో పాల్గొనే అభ్యర్థులు 20-35ఏళ్లు కలిగి ఏఎన్‌ఎం/జీఎన్‌ఎం/బీఎస్సీ నర్సింగ్ అర్హత కలిగి ఉండాలన్నారు. ఎంపికైన వారికి రూ.14,500 నుంచి రూ.21వేల వరకువేతనం చెల్లిస్తారని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు బయోడేటాతో విద్యార్హత జిరాక్స్ కాపీలను తీసుకుని 22న ఉదయం 10 గంటల వరకు పాల్గొనాలన్నారు.

స్పాన్సర్ కోటా సీట్లకు దరఖాస్తుల ఆహ్వానం

కేయూ క్యాంపస్ (కాళోజీ జంక్షన్) : కాకతీయ యూనివర్సిటీ పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సులలో స్పాన్సర్ కోటా కింద అడ్మిషన్లు పొందేందుకు ఈ నెల 27వ తేదీ వరకు గడువు ఉందని కేయూ అడ్మిషన్ల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.రవీందర్, జాయింట్ డైరెక్టర్ డాక్టర్ వై.వెంకయ్య తెలిపారు. స్పాన్సర్ కోటాలో ఎంఎల్‌ఐసీ, ఎంఎస్సీ బాటనీలో 4, ఎంఎస్సీ ఐదేళ్ళ బయోటెక్నాలజీ, ఎంఎస్సీ ఐదేళ్ళ కెమిస్ట్రీలో 6, ఎంఎస్‌డబ్ల్యూ ఆర్ట్స్ కళాశాలలో 10సీట్లు అందుబాటులో ఉన్నాయని ప్రకటించారు. అభ్యర్థులు కేయూ పీజీ సెట్ 2017లో ఉత్తీర్ణులై ఉండాలని, ఏదేని సంబంధిత పరిశ్రమ, కంపెనీ నుంచి ఆమోద పత్రాన్ని జతపరుచాలని తెలిపారు. పీజు వివరాలను అడ్మిషన్ల డైరక్టరేట్ కార్యాలయంలో పొందాలని పేర్కొన్నారు.

ఇక భయముండదు..



మహబూబాబాద్‌లోని రామన్నపేట ప్రభుత్వ పాఠశాలను పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రీతిమీనా

'ఆరుబయట'కు చెక్

ఆంధ్రజ్యోతి ఫొటో కథనానికి కలెక్టర్ ప్రీతిమీనా స్పందన.. సందర్శన

తాత్కాలికంగా ప్రత్యామ్నాయ భవనం

సర్కార్ భూమిలో నిర్మాణానికి ఆదేశాలు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

మహబూబాబాద్, ఆంధ్రజ్యోతి: ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం రోజున 'భయం భయంగా ఆరుబయటకు' శీర్షికన ఆంధ్రజ్యోతి మెయిన్‌లో ప్రచురితమైన ఫొటోకథనానికి జిల్లా కలెక్టర్ ప్రీతిమీనా స్పందించారు. స్వయంగా జిల్లా అధికార యంత్రాంగంతో కలిసి మహబూబాబాద్‌లోని రామన్నపేటకాలనీలోఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను శనివారం సందర్శించారు. 17 ఏళ్లుగా అద్దె భవనంలో పాఠశాల నిర్వహణపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాల ఏర్పాటుకు ప్రభుత్వ పరంగా నిధుల మంజూరి ఎందుకు జరుగలేదని అధికారులను అడిగారు. విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యంతో రెండుసార్లు నిధులు మంజూరైనప్పటికీ సద్వినియోగం చేసుకోకపోవడం వల్ల అవి ఇతర పాఠశాలలకు మళ్లించారని తెలుసుకుని ఇకనైనా అధికారులు బాధ్యత గుర్తెరిగి పనిచేయాలని కలెక్టర్ ప్రీతిమీనా హెచ్చరించారు. మరుగుదొడ్లు లేని దుస్థితిలో చుట్టూ దట్టంగా పెరిగిన పొదల్లోకి భయం..భయంగా ఆడపిల్లలు వెళ్లివస్తున్న దైన్యంపై ఆరా తీశారు. ఆ భవనాన్ని వెంటనే ఖాళీ చేయాలని డీఈవో నాగేశ్వర్‌రావును ఆదేశించారు. ప్రత్యామ్నాయంగా సమీపంలోని ప్రభుత్వ పాఠశాలల్లో తరగతులు నిర్వహించాలని సూచించగా విద్యార్థుల తల్లిదండ్రులు అభ్యంతరం తెలపడంతో స్వయంగా కలెక్టరే అక్కడికి సమీపంలో అద్దె భవనాల కోసం కాలనీవాసులను అడిగితెలుసుకున్నారు. కొద్ది దూరంలో ఆర్‌సీసీతో మూడు గదులు, మరుగుదొడ్లు కలిగి ఉన్న ఒక భవనాన్ని పరిశీలించారు. సోమవారం నుంచి అందులోనే ఈ పాఠశాల తరగతులు ప్రారంభించాలని ఆదేశించారు. ఈ లోగా సదరు భవనానికి సున్నం వేయించి మరమ్మతులుంటే పూర్తి చేయించాలని అధికారికి సూచనలిచ్చారు. రామన్నపేట కాలనీ నుంచి బడి వరకు సుమారు 200 మీటర్ల రోడ్డు వేయడానికి రూ.9లక్షలు కేటాయించాలని ఇన్‌చార్జి మునిసిపల్ కమిషనర్, ఆర్డీవో భాస్కర్‌రావుకు చెప్పారు. ఆ బడి పరిసరాల్లోనే ఉన్న దేవాదాయ భూమిని పాఠశాలకు కేటాయించి త్వరలోనే సొంత భవనం నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఆ భూమి వెంటనే ఖరారు చేయాలని ఆదేశాలిచ్చారు. ఆపై రామన్నపేటకాలనీ సర్కార్ బడిని సందర్శించిన ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ ఇంత దైన్యంగా ఉందని తన దృష్టికి రాలేదన్నారు. కాలనీలో రోడ్ల అభివృద్ధికి నియోజకవర్గ నిధుల నుంచి రూ.5లక్షలు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు.

నీళ్లలో కస్తూర్బా సందర్శన..

మహబూబాబాద్ ధర్మన్న కాలనీలో చెరువు శిఖంలో చుట్టూ నీరుచేరి నడవలేని స్థితిలో ఉన్న కస్తూర్భాగాంధీ బాలికల గురుకుల విద్యాలయం గురించి తెలుసుకున్న కలెక్టర్ ప్రీతిమీనా అధికారులతో అక్కడికి చేరుకున్నారు. శిఖం భూమిలోనే స్కూల్ నిర్మాణం చేయడం తప్పిదంగా గుర్తించారు. నీటిని బయటకు పంపి తాత్కాలికంగా కంకరచూర (స్టోన్‌క్రష్) వేయించి మార్గం సుగమం చేయాలన్నారు. పాఠశాల వెనుక కూడా పగిలి ఉండడాన్ని గుర్తించి బాలికలకు సెక్యూరిటీ పరంగా ఇలా ఉండడం సరికాదని స్పెషల్ ఆఫీసర్‌ను మందలించారు. రాత్రిపూట లైట్ ఉండేలా ఏర్పాటు చేయాలని మునిసిపల్ ఇన్‌చార్జి కమిషనర్‌ను ఆదేశించారు. మరుగుదొడ్లను పరిశీలించారు. మొత్తం 195 మంది పిల్లలకు తక్కువ ఎందుకు ఉన్నారని ఇన్‌చార్జిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విద్యాలయాన్ని కూడా ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ సందర్శించి పిల్లల బాగోగులను అడిగి తెలుసుకున్నారు.

తహసీల్దార్‌ను దూషించిన సర్పంచ్ అరెస్టు

భీమదేవరపల్లి(వరంగల్ అర్బన్ జిల్లా) : భీమదేవరపల్లి తహసీల్దార్ కిరణ్‌కుమార్‌ను దూషించి దాడికి యత్నించిన మాణిక్యాపూర్ సర్పంచ్ వనపర్తి రాజయ్యను శనివారం అరెస్టు చేసినట్లు ముల్కనూర్ ఎస్‌ఐ సంతోష్‌కుమార్ తెలిపారు. తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం విధులు నిర్వహిస్తున్న తహసీల్దార్ కిరణ్‌కుమార్‌ను వీఆర్‌ఏ విధుల పట్ల సర్పంచ్ రాజయ్య ప్రశ్నించారు. గ్రామంలోని గ్రామసేవకులు తహసీల్దార్ కార్యాలయంలో పనిచేస్తుండడంతో ఇబ్బందులు తలెత్తున్నాయని రాజయ్య కేక లేశారు. సిబ్బంది విషయం డిప్యూటీ తహసీల్దార్ చూస్తారని చెబుతున్నా పట్టించుకోక తహసీల్దార్‌పై చిందులు వేశాడు. అంతేకాకుండా విధులకు ఆటంకం కల్పించి తీవ్ర పదజాలంతో దూషిస్తూ తహసీల్దార్‌పై దాడికి ప్రయత్నించాడు. దీంతో తహసీల్దార్ కిరణ్‌కుమార్ శుక్రవారం రాత్రి ముల్కనూర్ పోలీస్‌స్టేషన్‌లో సర్పంచ్‌రాజయ్యపై ఫిర్యాదు చేయగా, శనివారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్‌ఐ సంతోష్ తెలిపారు.

రెవెన్యూ సిబ్బంది నిరసన..

తహసీల్దార్ కిరణ్‌కుమార్‌పై దౌర్జన్యంగా వ్యవహరించిన మాణిక్యాపూర్ సర్పంచ్ వనపర్తి రాజయ్య తీరు పట్ల రెవెన్యూ సిబ్బంది శనివారం నల్లబ్యాడ్జీలు ధరించి తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ పోతిరెడ్డి రవీందర్, ఆర్‌ఐ సదానందం, సీనియర్ అసిస్టెంట్ రజినీకాంత్, వీఆర్వోలు, కంప్యూటర్ ఆపరేటర్, వీఆర్‌ఏలు తదితరులు పాల్గొన్నారు.

అధికారులపై కడియం ఆగ్రహం

ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ సస్పెన్షన్‌కు ఆదేశాలు

సమీక్షకు వివరాలతో రాలేదని మండిపాటు





సమీక్షలో ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ అనిల్‌కుమార్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న కడియం శ్రీహరి

జనగామ, ఆంధ్రజ్యోతి : జనగామ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో శనివారం దేవాదుల ఎత్తిపోతల పథకం, మిషన్ భగీరథ తదితర అభివృద్ధి పనులపై జరిగిన సమీక్షలో ఉపముఖ్యమంత్రి కడియంశ్రీహరి అధికారులపై మండిపడ్డారు. జనగామ డివిజన్ ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ అనిల్‌కుమార్‌పై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసి సస్పెన్షన్‌కు ఆదేశించారు. మిషన్ భగీరథ పనుల పురోగతిపై కడియం శ్రీహరి, ప్రభుత్వ విప్ బి.వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యేలతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని లింగాలఘణపురం మండల పరిధిలో జరిగే మిషన్ భగీరథ పనులపై డీఈ అనిల్‌కుమార్‌ను వివరాలు కోరగా పనులకు సంబంధించిన పూర్తి వివరాలు లేకపోవడంతో తీవ్రంగా మందలించారు. ఇదే మండలంలోని కుందారం గ్రామంలో భగీరథ పనుల పురోగతిపై వాకబు చేయగా పనులు వందశాతం పూర్తయ్యాయని డీఈ తెలిపారు. ఇదే విషయమై ఏజెన్సీ కాంట్రాక్టర్‌ను కడియం ప్రశ్నించగా పనులు పూర్తి కాలేదన్నారు. అదే విధంగా స్థానిక ఎమ్మెల్యే టి.రాజయ్య కూడా పనులు పూర్తికాలేదని తెలపడంతో కడియం డీఈ అనిల్‌కుమార్‌పై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తంచేశారు. కనీస సమాచారం లేకుండా సమీక్ష సమావేశానికి హాజరు కావడం, తప్పుడు సమాచారం అందించి విధినిర్వహణలో నిర్లక్ష్యం చేసినందున వెంటనే డీఈని సస్పెండ్ చేయాల్సింగా ఎస్‌ఈని ఆదేశించారు.

డీఈకి షోకాజ్ నోటీసు..

జనగామ కలెక్టరేట్‌లో అభివృద్ధి పనులపై జరిగిన సమీక్షకు పూర్తి వివరాలతో హాజరు కాని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ అనిల్‌కుమార్‌కు షోకాజ్ నోటీసు జారీ చేసినట్లు కలెక్టర్ శ్రీదేవసేన తెలిపారు. కలెక్టర్ శనివారం రాత్రి మాట్లాడుతూ పూర్తి సమాచారంతో సమీక్షకు హాజరు కాకపోవడానికి గల కారణాన్ని తెలుపుతూ సంజాయిషి కోరినట్లు తెలిపారు. ఈ మేరకు డీఈ అనిల్‌కుమార్‌ను వివరణ కోరినట్లు కలెక్టర్ తెలిపారు.

పాకిస్తాన్ ఖైదీ హర్షద్‌కు విముక్తి

వరంగల్ సెంట్రల్ జైలులో 14ఏళ్ల శిక్షా కాలం పూర్తి

సిట్, అబిట్స్ పోలీసులకు అప్పగించిన జైలు అధికారులు



జిల్లా జైలు నుంచి హర్షద్‌ను సిట్‌కు అప్పగిస్తున్న సిబ్బంది

వరంగల్ అర్బన్ క్రైం : దేశద్రోహం కేసులో 14 సంవత్సరాలపాటు శిక్ష అనుభవించిన పాకిస్తాన్ దేశానికి చెందిన మహమ్మద్ హర్షద్ అహ్మద్(53)అనే ఖైదీకి జైలు నుంచి విముక్తి లభించింది. వరంగల్ సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ మందారపు సంపత్ తెలిపిన ప్రకారం... పాకిస్తాన్ దేశంలోని రహింయారహీ జిల్లాకు చెందిన హర్షద్ అహ్మద్ హైదరాబాద్‌లో ఉంటూ దేశభద్రతా రహస్యాలు, నకిలీ పాస్‌పోర్టులు తయారు చేస్తూ 2004లో హైదరాబాద్‌లోని అబిట్స్ పోలీసులకు పట్టుబడ్డాడు. అతనిపై దేశద్రోహం కేసుతో పాటు అఫిషియల్ సర్వీస్ యాక్ట్, ఐపీసీ 120బి కింద కేసులు నమోదైనట్టు తెలిపారు. కొంతకాలం జైలు జీవితం అనుభవించినా అతనిలో మార్పు రాలేదు. పాత నేరాలకు పాల్పడగా పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. నిందితుడు తప్పులను ఒప్పుకోవడంతో హైకోర్టు 2009 ఏప్రిల్ 30న 14 సంవత్సరాల పాటు జీవిత ఖైదీగా శిక్ష విధించింది.

ముందుగా చర్లపెల్లి జైలు, ఆ తర్వాత విశాఖపట్నం, 2014 జూన్ 7న వరంగల్ కేంద్ర కారాగారానికి హర్షద్ అహ్మద్‌ను తరలించారు. అప్పటినుంచి అతను ఇక్కడే శిక్ష అనుభవిస్తున్నాడు. 16 ఆగస్టు 2016 వరకు హర్షద్ అహ్మద్ శిక్షా కాలం ముగిసింది. సొంత దేశం నుంచి అనుమతి రాకపోవడంతో మరో సంవత్సరం పాటు ఇక్కడి జైలులోనే ఉండాలని ప్రభుత్వం ఆదేశించింది. సంవత్సర కాలం తర్వాత రాష్ట్ర జైళ్లశాఖ డీజీ వీకే సింగ్ ప్రత్యేక శ్రద్ధతో మినిస్ట్రీ ఆఫ్ హోం అఫైర్స్ ఫారినర్ డివిజన్ శాఖ హర్షద్ అహ్మద్‌ను విడుదల చేసేందుకు ఆదేశాలు జారీ చేసింది. దీంతో శనివారం ఉదయం హైదరాబాద్ సిట్ అధికారులు, అబిట్స్ పోలీసులకు హర్షద్ అహ్మద్‌ను అప్పగించామని చెప్పారు. ఈ నెల 22న ఎఫ్ఆర్‌ఆర్‌వో అమృత్‌సర్‌లోని వాఘా సరిహద్దులో పాకిస్తాన్ రేంజర్స్‌కు అప్పగిస్తారని తెలిపారు. తన ఆరోగ్యం పట్ల వరంగల్ సెంట్రల్ జైలు అధికారులు మంచి శ్రద్ధ కనబరిచారని, ఇక్కడి నుంచి వెళ్తుంటే బాధగా ఉందని హర్షద్ అహ్మద్ మీడియాతో చెప్పాడు. కాగా, సిట్ ఎస్‌ఐలు సత్యనారాయణ, అక్బర్, కానిస్టేబుల్ మల్లేశ్, జైలర్ నర్సింహస్వామి, అకౌంటెంట్ సారయ్య హర్షద్‌ను అప్పగించే సమయంలో అక్కడ విధుల్లో ఉన్నారు.

మరుగుదొడ్లు నిర్మించకుంటే పథకాలు నిలిపేస్తాం : ఎంపీడీవో

బయ్యారం : ప్రతీ కుటుంబం తమ ఇంట్లో మరుగుదొడ్డి నిర్మించకుంటే ప్రభుత్వ సంక్షేమ పథకాల్ని నిలిపివేస్తామని ఎంపీడీవో చంద్రశేఖర్ పేర్కొన్నారు. బయ్యారంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మరుగుదొడ్డి నిర్మించుకునేందుకు ప్రభుత్వం రూ.12వేలు ఇస్తున్నప్పటికి అనాసక్తి కనబర్చడం బాధాకరమన్నారు. విద్యుత్, నీటి సరఫరాను నిలుపుదల చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికైన ప్రజలు సహకరిస్తూ స్వచ్ఛ భారత్ నిర్మాణం వైపు అడుగులు వేయాలని సూచించారు. కాగా ఇప్పటికే నిర్మించిన మరుగుదొడ్ల బిల్లులు రాక లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే.. మరో పక్క కొత్తవి ఎలా కట్టాలని పలువురు విమర్శిస్తున్నారు. ముందు పెండింగ్ బిల్లులన్ని చెల్లించి ఆతరువాత షరతులు విధిస్తే మంచిదని సూచిస్తున్నారు.

బురదలోంచి బడికి..



బయ్యారంలో బురుదలోంచే బడికి వెళ్తున్న చిన్నారులు

బయ్యారం : మండల కేంద్రంలోని పీజీ రోడ్డు పాఠశాలకు సరైన రహదారి లేక విద్యార్థులు మొదటి నుంచి తీవ్ర అవస్థపడుతున్నారు. ఇంత కాలం పొలాల్లోంచే రాకపోకలు సాగించినప్పటికి ఇటీవల విస్తారంగా కురుస్తున్న వర్షాలతో అదికాస్తా బురదమయంగా మారడంతో చిన్నారుల తిప్పలు వర్ణాతీతంగా మారాయి. దీనికి తోడు పాఠశాల్లోని బోరు పది రోజులుగా పనిచేయకపోవడంతో మధ్యాహ్నభోజన సమయంలో నీటికి తీవ్ర ఇబ్బంది ఏర్పడుతోంది. విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదని పాఠశాల హెచ్ఎం భాస్కర్ తెలిపారు.

యువకుడిపై కేసు నమోదు

డోర్నకల్: డోర్నకల్ అంబేద్కర్ నగర్‌కు చెందిన రవిరాజు మృతికి కారణమైన స్థానిక గొల్ల బజారుకు చెందిన పాషపై కేసు నమోదు చేసినట్లు డోర్నకల్ సీఐ రాజయ్య శనివారం తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. రవిరాజు శుక్రవారం తన ఇంటివద్ద నుంచి నడుచుకుంటూ బజారుకు వెళ్తుండగా పాష అతివేగంగా ద్విచక్రవాహనం ఢీకొట్టడంతో తీవ్ర గాయాలై మృతి చెందాడు. మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు పాషపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

అర్ధాకలితో అలమటిస్తున్న యానిమేటర్స్

36 నెలలుగా వేతనం అందక ఇబ్బందులు

గార్ల : పేదరిక నిర్మూలన లక్ష్యంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన గ్రామీణ పేదరిక నిర్మూలన పథకం(సెర్ఫ్) ఇందిరా క్రాంతి పథకంలో పని చేస్తున్న యానిమేటర్స్ (వీవోఏ)ల పరిస్థితి దినదిన గండంగా మారింది. ఏళ్ళ తరబడి వేతనాలు లేక అర్ధాకలితో అలమటిస్తున్నారు. 36 నెలల వేతనం బకాయిలో ఉందని వాపోతున్నారు. 21రకాల విధులతో నిత్యం ప్రభుత్వ పథకాలను ప్రచారం చేస్తున్న వీరికి వెట్టిచాకిరే దిక్కవుతోంది. పేదరికాన్ని నిర్మూలించాల్సిన పథకంలో పనిచేస్తున్న సిబ్బందే నిరుపేదలుగా మారుతోన్నారు. గత ఏడాది సమ్మె చేస్తే కనీస స్పందన లేక పోగా సెర్ఫ్ నుంచి వీవోఏ తొలగింపునకు ప్రతిపాదనలు కోరారు. దీంతో కార్మిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకించి ప్రభుత్వంపై ఒత్తిడి తేవడంతో ప్రతిపాదనలు నిలిచిపోయాయి. పాలకులు మారినా తమ తల రాతలు మారడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మండలంలో 46 మంది యానిమేటర్స్ పదేళ్లుగా పనిచేస్తున్నారు. మండల పరిధిలోని 896 డ్వాక్రా గ్రూప్‌లు 9437 సభ్యులను పర్యవేక్షిస్తుంటారు. డివిజన్ వ్యాప్తంగా సుమారు 400 మంది యానిమేటర్స్ విధులు నిర్వహిస్తున్నారు. డ్వాక్రా గ్రూపులకు సంబంధించిన ఆర్థిక లావా దేవీలు మొదలు బ్యాంక్ లింకేజీ వరకు యానిమేటర్స్‌లదే బాధ్యత. వ్యక్తి గత రుణాలు, లబ్ధిదారుల ఎంపికలో వీరే కీలకం. ఈజీఎస్ పనుల్లోను జాబ్‌కార్డు నుంచి వేజ్ పేమెంట్ వరకు వీరు దగ్గరుండి చూసుకోవాలి. ఒక్కో యానిమేటర్ పది నుంచి పదిహేను



మండల కేంద్రంలో ఐకేపీ కార్యాలయం

గ్రూప్‌లను పర్యవేక్షిస్తుంటారు. అనేక సార్లు ఆందోళనలు చేసిన ఫలితంగా 2013 ఏప్రిల్‌లో అప్పటి సమైక్య రాష్ట్రప్రభుత్వం యానిమేటర్స్‌కు నెలకు రూ. 2000 వేతనం ఇవ్వాలని జీవో జారీ చేసింది. కేవలం రెండు నెలలు మాత్రమే ఇచ్చి నిలిపివేసింది. తర్వాత తెలంగాణ రాష్ట్రంలో యానిమేటర్స్‌కు నెలకు రూ. 5000 లు ఇస్తామని, హెచ్ఆర్‌సీ పాలసీ వర్తింప చేస్తామని కేసీఆర్ ఉద్యమ సమయంలో హామీచ్చారు. తాజాగా సెర్ఫ్ మరో ప్రతిపాదన తెచ్చింది. ప్రభుత్వ పరంగా రూ. 3000 వేతనంగా ఇస్తామని మరో రూ. 2000 వేలు ఆయా గ్రూప్‌లు చెల్లించాలని మెలిక పెట్టింది. అది సైతం అమలు కాకపోవడం, వేతన బకాయిలను విడుదల చేయక పోవడంపై యానిమేటర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పొంగి పొర్లుతున్న మున్నేరు..

డోర్నకల్: డోర్నకల్ సమీపంలోని మున్నెరువాగు శనివారం పొంగి పొర్లుతోంది. మూడు రోజుల నుంచి ఎగువ ప్రాంతంలో విస్తారంగా కురుస్తున్న వర్షాలతో మున్నెరులోకి వరదనీరు చేరుతోంది.

బురదమయంగా పాఠశాల

డోర్నకల్‌లో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు శనివారం స్థానిక జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల బురదమయంగా మారింది. దీంతో స్కూల్‌లోకి వెళ్లేందుకు విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి మరమ్మతు చేయాలని విద్యార్థులు కోరుతున్నారు.

పాక్షికంగా దెబ్బతిన్న ఇండ్లు

బయ్యారం: మండలంలో మూడు రోజులుగా కురుస్తున్న వర్షంతో పాక్షికంగా ఆస్తినష్టం వాటిల్లుతోంది. శనివారం మండల కేంద్రంలోని మామిళ్ల బుచ్చిరాములమ్మ ఇంటి గోడ నేలమట్టమైంది. ఏజెన్సీ ప్రాంతంలోని పలు ఇండ్లు పాక్షికంగా దెబ్బతిన్నట్లు సమాచారం. జాఫర్‌బాద్ సమీపంలోని మంచినీటి బావి సమీపంలో రోడ్డుపై చెట్టు విరిగిపడటంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

జనజీవనం అస్తవ్యస్తం..

గంగారం : రెండు రోజులుగా ఎడతెరిపిలేకుండా కుంభవృష్టిగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలో జనజీవనం స్తంభించింది. భారీ వర్షాలకు ఇండ్లనుంచి



డోర్నకల్‌లో పొంగిపొర్లుతున్న మున్నెరువాగు

ప్రజలు బయటకు రాకపోవడంతో వీధులన్నీ నిర్మాణుష్యంగా మారాయి. ఎడతెరిపి లేని వర్షాలకు తల్లి తండ్రులు పిల్లలను బడులకు పంపకపోవడంతో అనేక పాఠశాలలు తెరచుకోలేదు. వ్యవసాయ పనులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

గ్రామాలు జలమయం..

దంతాలపల్లి: మండలంలో శనివారం కురిసిన భారి వర్షానికి గ్రామాల్లోని వీధులు జలమయ్యాయి. దీంతో గ్రామస్థులు పనులకు వెళ్లకుండా ఇళ్లలోనే ఉండిపోయారు. చెరువులు, కుంటలు నిండడంతో వరి నాట్ల కోసం రైతులు వర్షంలోనే ట్రాక్టర్ సహాయంతో పొలాలు దున్నుతున్నారు. మండలంలోని బొడ్లాడ, దాట్ల, ఆగపేట, నిధానపురం, ఆగపేట తూర్పుతండాలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో వర్షపు నీటి నిలిచి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

డోర్నకల్: పిల్లలకు సంభవించే ప్రమాదకరమైన వ్యాధులపై తల్లి దండ్రులు అప్రమత్తంగా ఉండాలని డోర్నకల్ పీహెచ్‌సీ వైద్యాధికారి ప్రదీప్‌రెడ్డి అన్నారు. స్థానిక జడ్పీఎస్ఎస్‌లో విద్యార్థులకు మీజిల్స్, రుబెల్లా టీకాలను శనివారం వేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మీజిల్స్, రుబెల్లా వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు సున్నారాణి, జర్పుల చందు, జె. శ్రీనివాస్, కుమార్ , మేఘన, పద్మ, స్వరూప. ఎంవీ. రామంజాచార్యులు , జేవీఆర్, గొర్రె ఇమ్మాన్యూల్, మాధవరావు, రాంచంద్రయ్య పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు ప్రారంభం

డోర్నకల్: డోర్నకల్‌లో ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు ప్రారంభమైనట్లు ఓపెన్ స్కూల్ అసిస్టెంట్ కోఆర్డినేటర్ జేవీఆర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 4 వరకు ఎలాంటి అపరాధ రుసుము లేకుండా మీసేవా కేంద్రంలో ఫీజు చెల్లించాలని కోరారు. పూర్తివివరాలకు సెల్: 9603226756, 9440047945 లలో సంప్రదించాలని కోరారు.

నేడు ముత్యాలమ్మ పండుగ

బయ్యారం : మండల కేంద్రంతో పాటు రంగాపురంలో ఆదివారం ముత్యాలమ్మ (బోనాల) పండుగ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించుకోవాలి

కొత్తగూడ: తొమ్మిది నెలలనుంచి 15 సంవత్సరాల లోపు పిల్లలకు తప్పనిసరిగా మీజిల్స్, రుబెల్లా వ్యాధినిరోధక టీకాలు వేయించాలని వైద్యాధికారి శ్రీనివాస్ కోరారు. మండలం పరిధిలోని బత్తులపల్లి, తాటివారివేంపల్లి పాఠశాలల్లో 439 మంది పిల్లలకుగాను, 398 మంది పిల్లలకు వ్యాక్సిన్ వేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వార్డు సమస్యలు పరిష్కరించాలి

కురవి: మండల కేంద్రంలోని ఒకటో వార్డు సమస్యలను పరిష్కరించాలని సీపీఎం నాయకులు భూక్య వెంకన్న, గుగులోత్ హుస్సేన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు కురవి గ్రామపంచాయతీలో శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డులో సరైన రోడ్డు సదుపాయం లేదని, వీదిలైట్లు, సైడుకాల్వలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో గంధసిరిపద్మ, స్వామి, రమేష్, రాంచంద్రు, మల్లయ్య, శ్రీను పాల్గొన్నారు.

అనారోగ్యంతో వ్యక్తి మృతి

డోర్నకల్: డోర్నకల్ గొల్లబజారుకు చెందిన ఎమ్డీ. యూసూఫ్(43) రెండు కిడ్నీలు చెడిపోయి శుక్రవారం రాత్రి హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ మృతి చెందాడు. డోర్నకల్‌కు చెందిన యూసూఫ్ కొత్తగూడెంలో నివాసముంటున్నాడు. మృతుడికి భార్య, కుమారుడు ఉన్నారు.

ముస్లింలకు ఖబరస్తాన్ పట్టాల అందజేత

కురవి : మండలంలోని గుండ్రాతిమడుగులో 15ఏళ్లుగా వివాదంలో ఉన్న ఖబరస్థాన్ సమస్య పరిష్కారమైంది. ఈస్థలం విషయమై గ్రామానికి చెందిన ముస్లీంలు, యాదవులు తరచుగా ఘర్షణ పడేవారు. ఇరువర్గాలు కోర్టుకు సైతం వెళ్లారు. చివరకు గ్రామపెద్దలు ఇరువర్గాల మధ్య రాజీ కుదిర్చి సమస్యను పరిష్కరించారు. శనివారం తహసీల్దార్ జన్నుసంజీవ ఖబరస్థాన్‌కు సంబంధించిన పట్టా, పాస్‌పుస్తకాలను ముస్లీంలకు అందించారు. ఈ సందర్భంగా ఖబరస్తాన్ స్థలంలో తహసీల్దార్ మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఆర్ఐ ఫిరోజ్, వీఆర్వో నాగరాజు, బండి అజయ్ రెడ్డి, జంగిలి ప్రసాద్, ఎస్‌కె రంజాన్, జాఫర్‌ఖాన్, షరీఫ్ పాల్గొన్నారు.



పట్టా అందజేస్తున్న సంజీవ

ఇంధన వనరులపై వ్యాసరచన పోటీలు



పోటీలలో పాల్గొన విద్యార్థులు

కొత్తగూడ : మండల కేంద్రంలో నేషనల్ గ్రీన్‌కోర్ ఆధ్వర్యంలో 'తరగని ఇంధన వనరులు' అంశంపై శనివారం స్థానిక గిరిజన బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయుడు ఈసం సురేందరావు, నేషనల్ గ్రీన్‌కోర్ కన్వీనర్ చేరాలు మాట్లాడుతూ సూర్యరశ్మి, నీరు, గాలి, బయొగ్యాస్‌లను ఎక్కువ మొత్తంలో వాడుకుని బొగ్గు, పెంట్రొలియం వంటి సహజవనరులను తక్కువ మొత్తంలో వాడుకోవాలని సూచించారు. ఆగస్టు 20న మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ పుట్టిన రోజును పురస్కరించుకుని దేశవ్యాప్తంగా వనరుల దినోత్సవాన్ని జరుకుంటున్నామన్నారు. వ్యాసరచనలో ఉత్తమ ప్రతిభ కనపర్చిన వి.శ్రీనివాస్‌కు ప్రథమ, ఎం. రామ్‌ప్రసాద్‌కు ద్వితీయ, ఎం. బాబుకు తృతీయ బహూమతులను అందచేశారు. కార్యక్రమంలో బ్రహ్మాచారి, బాల్య, వెంకన్న, నారాయణరావు, పూర్ణచందరావు, పాపారావు, రమేష్ తదితరులుపాల్గొన్నారు.


జలమయమైన బస్టాండ్ జంక్షన్


శాయంపేట మండలం వసంతాపూర్‌లో మత్తడి పోస్తున్న మొద్దుల చెరువు


జలమయమైన హన్మకొండ బస్టాండ్

పంటలకు ఊపిరి

- రైతన్నల్లో ఆనందాన్ని నింపిన వాన
- ఎండుతున్న దశలో ఆదుకున్న వర్షం
- పొంగుతున్న వాగులు.. నిండుకుండలా లక్నవరం
- ఇలాగే ఉంటే చెరువులన్నీ మత్తళ్ళు పోసే అవకాశం

❑ ఆంధ్రజ్యోతి, వరంగల్ అర్బన్

వర్షం పంటలకు ఊపిరి పోసింది. రైతాంగానికి ఆనందాన్ని ఇచ్చింది. వరుణుడి జాడకోసం ఇన్ని రోజులుగా ఎదురుచూసిన రైతన్నలు రెండురోజులుగా కురుస్తున్న వర్షంతో ఊపిరి పీల్చుకున్నారు. సకాలంలో వర్షాలు లేక పంటలు ఎండి పోయే పరిస్థితి ఉన్న పరిస్థితిలో అల్పపీడన ద్రోణి రూపంలో వర్షం ఆపద్బాంధవుడిలా ఆదుకున్నదని ఆనంద పడుతున్నారు. పత్తి, మొక్కజొన్న, మిరప, పసుపు పంటలతోపాటు వరి నాటు వేసేందుకు ఈ వర్షం ఎంతో దోహదం చేస్తుందని ఆశ పడుతున్నారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల ఉమ్మడి జిల్లాలోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. ఏటూరునాగారం లాంటి అటవీ ప్రాంతాల్లో రాకపోకలు స్థంభించాయి. ఇదే వర్షం మరో రెండు రోజులు కొనసాగితే ఉమ్మడి జిల్లాలోని చెరువులన్నీ మత్తళ్ళు పోసే అవకాశం ఉందని నీటి పారుదలశాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.

పొంగుతున్న వాగులు

ఎప్పుడూ ఉన్నట్టే భారీస్థాయిలో వర్షం జయశంకర్ జిల్లాలోని ములుగు, ఏటూరునాగారం పరిసర అటవీ ప్రాంతాల్లో కనిపిస్తోంది. వరంగల్ నగరంలో ఓ మోస్తరు వర్షం పడింది. మహబూబాబాద్, వరంగల్ రూరల్ జిల్లాలోనూ ఓ మోస్తరు వర్షం కురిసింది. జనగామ జిల్లాలో మాత్రం స్వల్పంగానే వర్షపాతం నమోదైంది. జయశంకర్ జిల్లా ఏటూరునాగారం మండలంలో జీడి వాగు, మనుమంతుల వాగు పొంగడంతో పరిసర ప్రాంతాల గ్రామాలకు రాకపోకలు స్థంభించాయి. ములుగు మండలం సర్వాపూర్- అంకన్నగూడెం మధ్య బొగ్గుల వాగు ఒక్కసారిగా ఉప్పొంగడంతో రాకపోకలు నిలిచి పోయాయి. గుండెపోటుతో మృతి చెందిన ఏఎస్ఐ అంత్యక్రియలకు హాజరయ్యేందుకు వెళ్లిన నల్లబెల్లి పోలీస్‌స్టేషన్ కానిస్టేబుల్ మల్లెల నాగేశ్వర్‌రావు వరద ప్రవాహంలో చిక్కుకున్నాడు. పంచోత్కుల పల్లి గ్రామస్తులు తాళ్ల సహాయంతో ఆయనను రక్షించారు. వరంగల్ రూరల్ జిల్లా చెన్నారావుపేట మండలంలో మున్నేరు వాగు పొంగి ప్రవహిస్తుండడంతో రాకపోకలు నిలిచిపోయాయి. లక్నవరం సరస్సు నిండు కుండలా మారింది. మత్తడి పడేందుకు ఒక్క అడుగు దూరంలో ఉంది. పాఖాల మాత్రం 19.2 అడుగుల నీటి మట్టానికి చేరుకున్నది. భారీ ఎత్తున వరద వస్తే రామప్ప, పాఖాల చెరువులు నిండే అవకాశం లేదు.

పత్తికి ప్రాణం

ఈ వర్షాల వల్ల పత్తికి ప్రాణం వచ్చినట్లు అయింది. వర్షాధార పంటగా పత్తిని పెద్దఎత్తున ఉమ్మడి జిల్లాలో సాగు చేశారు. మొత్తం సాగు విస్తీర్ణంలో సగం పత్తి పంట సాగయింది. ఏపుగా పెరుగుతున్న దశలోనే పత్తికి గులాబీ రంగు పురుగు, పిండి నల్లి పురుగులు ఇప్పటికే పంటకు నష్టం చేస్తున్నాయి. ఈ వర్షాల వల్ల గులాబీ రంగు పురుగులతో పాటు, పిండి నల్లి పురుగులు కొట్టుకుపోతాయని వ్యవసాయ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. కాకపోతే మరో ఉపద్రవం కూడా పొంచి ఉన్నదంటారు. తేమ వల్ల తెగుళ్ళు వచ్చే అవకాశాలు ఉంటాయని హెచ్చరిస్తున్నారు. కేవలం పత్తి పంటకే కాదు మొక్కజొన్న, మిరపనారు, పసుపు తదితర పంటలకు వచ్చే అవకాశాలు ఉంటాయి. ఇలాంటి సమయంలో రైతులు కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే పంటను కాపాడుకునే అవకాశాలు ఉంటాయని వ్యవసాయ శాస్త్రవేత్త ఉమారెడ్డి అంటున్నారు. లీటర్ నీటికి 3 గ్రాముల కాపర్ ఆక్సిక్లోరైడ్, 10 లీటర్ల నీటిలో 2 గ్రాముల ప్లాంటో మైసిన్ పంటలపైన పిచికారి చేయాలంటున్నారు. దీని వల్ల పంటలకు ఎలాంటి తెగుళ్ళు రాకుండా ఉండే అవకాశాలుంటాయని చెబుతున్నారు.

ముదిరిన వరి నారు- దిగుబడి తగ్గకుండా చూడాలి

మరో రెండు రోజులు వర్షం ఇదే విధంగా కురిస్తే చెరువలన్నీ జలకళతో కళకళలాడతాయి. ఇప్పటివరకు నీటి సమస్యవల్ల వరి నాట్లు వేసుకునేందుకు రైతులు ముందుకు రావడం లేదు. ఉమ్మడి జిల్లాలో దాదాపు లక్ష ఎకరాల్లో ఇంకా వరి నాట్లు వేయాల్సి ఉంది. ఆగష్టు 31 వరకు నాటు వేసుకునే అవకాశం ఉంటుంది కాబట్టి రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వ్యవసాయాధికారులు అంటున్నారు. ముదిరిన నారు వేసేటప్పుడు మూడు జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. ఎక్కువ పోచలతో నాటు వేయడం, దగ్గర, దగ్గరగా వేయడం, సిఫారసు చేసిన యూరియా ఎప్పటిలాగా 20 రోజులకోసారి కాకుండా 10 రోజులకోసారి పిచికారి చేయాలి.. దీని వల్ల దిగుబడి తగ్గకుండా ఉంటుందని వ్యవసాయ శాస్త్ర వేత్తలు చెబుతున్నారు.


మానుకోట కస్తూర్బా పాఠశాల చుట్టూ నిలిచి ఉన్న నీటిలోంచి వెళ్తున్న కలెక్టర్ ప్రీతిమీనా


గంగారం తహసీల్దార్ కార్యాలయం కురుస్తుండటంతో గొడుగులేసుకుని విధులు నిర్వహిస్తున్న సీనియర్ అసిస్టెంట్


ములుగు-పత్తిపల్లి మధ్యలో ఉప్పొంగి ప్రవహిస్తున్న దస్రూమాటు


జనగామ బస్టాండ్ ప్రాంగణంలో నిలిచిన వర్షపు నీరు


జనగామ అండర్ బ్రిడ్జి కింద నీరు నిలవడంతో ఇబ్బందులు పడుతున్న వాహనదారులు


మహబూబాబాద్‌లో మున్నేరువాగు ప్రవహిస్తున్న దృశ్యం


చెన్నారావుపేట మండలంలోని గురిజాలలో రోడ్డుపై ప్రవహిస్తున్న వరదనీరు


హన్మకొండలో జలమయమైన శ్రీదేవి మాల్ రోడ్


జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఉధృతంగా ప్రవహిస్తున్న మోరంచ వాగు


ఏటూరునాగారం మండలం రామన్నగూడెం పుష్కరఘాట్ వద్ద పెరుగుతున్న గోదావరి


నిండుకుండలా పాకాల సరస్సు

డబ్ల్యూహెచ్ఓ రాయబారి మిల్కాసింగ్

కరెంట్ అఫైర్స్



రామచంద్రారెడ్డి ఉప్పుల

అంతర్జాతీయం

పోలియో రహిత దేశంగా సోమాలియా

ప్రపంచ ఆరోగ్య సంస్థ సోమాలియాను పోలియో రహిత దేశంగా ఆగస్టు 13న ప్రకటించింది. మూడేళ్లగా సోమాలియాలో ఒక్క పోలియో కేసు కూడా నమోదు కాలేదు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఆఫ్ఘనిస్థాన్, నైజీరియా, పాకిస్థాన్‌లలో మాత్రమే పోలియో కేసులు నమోదవుతున్నాయి. సోమాలియాలో చివరిగా 2014లో పోలియో కేసు నమోదైంది. సోమాలియాను పోలియో రహిత దేశంగా ప్రకటించినా వ్యాధికి గురయ్యే అవకాశాలు ఉన్నందువల్ల టీకాలను నిరంతరం అందించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించింది.

బార్సిలోనాలో ఉగ్రదాడి



స్పెయిన్‌లోని బార్సిలోనాలో ఆగస్టు 17న ఉగ్రవాదులు జరిపిన దాడిలో 13 మంది మరణించారు. బార్సిలోనాలోని లస్ రంబ్లస్ రహదారిలో ఉగ్రవాదులు వ్యానుతో పాదచారుల పైకి దూసుకెళ్లడంతో పలువురు గాయపడ్డారు. దాడి తమ పనేనని ఐసిస్ ఉగ్రవాద సంస్థ ప్రకటించింది. పోలీసులు ఐదుగురు ఉగ్రవాదులను కాల్చి చంపారు. పర్యాటకులు, జనసంచారంతో ఉండే ఈ దారిని దాడికి ఉగ్రవాదులు ఎన్నుకొన్నారు. 2004లో స్పెయిన్‌లోని మాడ్రిడ్‌లో అల్‌ఖైదా ప్రేరేపిత ఉగ్రవాదులు రైళ్లలో పేలుళ్లకు పాల్పడటంతో 191 మంది మరణించారు.

అమెరికా ఉగ్ర జాబితాలో 'హిజ్బుల్ ముజాహిదీన్'

కశ్మీర్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న హిజ్బుల్ ముజాహిదీన్‌ను విదేశీ ఉగ్రవాద సంస్థగా అమెరికా ప్రకటించింది. హిజ్బుల్ అధిపతి సయ్యద్ సలావుద్దీన్‌ను రెండు నెలల క్రితం అంతర్జాతీయ ఉగ్రవాదిగా అమెరికా ప్రకటించింది. 1989లో ఏర్పాటైన హిజ్బుల్ కశ్మీర్‌లో పెద్ద ఉగ్రవాద సంస్థల్లో ఒకటి. తాజా ప్రకటనతో ఆ సంస్థకు నిధుల సమీకరణ కష్టతరం కానుంది. ఆంక్షల కారణంగా హిజ్బుల్‌పై చట్టపరమైన సంస్థలు చర్యలు చేపట్టడానికి వీలుంటుంది.

డబ్ల్యూహెచ్ఓ రాయబారి మిల్కాసింగ్

పరుగుల వీరుడు మిల్కాసింగ్ ప్రపంచ ఆరోగ్య సంస్థ సౌహార్ద రాయబారిగా నియమితులయ్యారు. దక్షిణాసియా ప్రాంతంలో శారీరక శ్రమ పెంపుదల ఆవశ్యకతపై ప్రచారం చేయడానికి మిల్కాను ప్రపంచ ఆరోగ్య సంస్థ ఎంపిక చేసింది. ఈ ప్రాంతంలో 2025 నాటికి శారీరక శ్రమ 90 శాతం ఉండేలా, అంటువ్యాధులు కాని రోగాల విస్తృతిని 25 శాతానికి పరిమితం చేసేలా డబ్ల్యూహెచ్ఓ కార్యాచరణ రూపొందించింది. దీనికి ప్రచార కర్తగా మిల్కాను నియమించింది.

జాతీయం

రికార్డు స్థాయిలో ఆహార ధాన్యాల దిగుబడి

దేశంలో ఆహార ధాన్యాల దిగుబడి 2016-17 సంవత్సరంలో రికార్డు స్థాయిలో నమోదైంది. 2016-17 మొత్తం 27.56 కోట్ల టన్నుల ఆహార ధాన్యాలు ఉత్పత్తి అయినట్లు కేంద్రం ఆగస్టు 16న ప్రకటించింది. 2015-16లో 25.17 కోట్ల టన్నుల ఆహార ధాన్యాల దిగుబడి వచ్చింది. వరి దిగుబడి 10.41 కోట్ల టన్నుల నుంచి 11.01 కోట్ల టన్నులకు పెరిగింది. గోధుమలు 9.29 కోట్ల టన్నుల నుంచి 9.83 కోట్ల టన్నులకు, పప్పు ధాన్యాలు 1.63 కోట్ల టన్నుల నుంచి 2.29 కోట్ల టన్నులకు పెరిగింది. చెరకు ఉత్పత్తి 11.98 శాతం మేర పడిపోయింది. పత్తి ఉత్పత్తి 3.01 కోట్ల బేళ్ల నుంచి 3.30 కోట్ల బేళ్లకు పెరిగింది.

ఇన్ఫోసిస్ సీఈవో విశాల్ సిక్కా రాజీనామా



ఇన్ఫోసిస్ సీఈవో విశాల్ సిక్కా తన పదవికి ఆగస్టు 18న రాజీనామా చేశారు. సీఈవోగా తప్పుకొన్న సిక్కాను కంపెనీ ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్‌గా నియమించారు. తాత్కాలిక సీఈవో & ఎండీగా యూబీ ప్రవీణ్ రావును నియమించారు. 2014 జూన్ 12న సిక్కా ఇన్ఫోసిస్ సీఈవో & ఎండీగా బాధ్యతలు చేపట్టారు. 1986లో ఇన్ఫోసిస్‌లో చేరిన ఆయన ప్రస్తుతం చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. సీఐఐ నేషనల్ కౌన్సిల్, నాస్కామ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో ప్రవీణ్ సభ్యుడిగా ఉన్నారు. ఇన్ఫోసిస్ బీపీవోకు కూడా ప్రవీణ్ ఛైర్మన్.

పురస్కారం

శంకర్‌రావుకు రాష్ట్రపతి పోలీస్ శౌర్య పతకం

చత్తీస్‌గఢ్ పోలీస్ జవానుకు ఈ ఏడాది అత్యున్నత పోలీస్ పురస్కారం లభించింది. కమాండర్ శంకర్‌రావుకు మరణానంతరం 'రాష్ట్రపతి పోలీస్ శౌర్య' పతకాన్ని ప్రకటించారు. 2015లో నక్సల్స్‌తో జరిగిన పోరులో చత్తీస్‌గఢ్ పోలీస్ ప్లటూన్ కమాండర్ శంకర్‌రావు ప్రాణాలు కోల్పోయారు. పోలీస్ విభాగంలో అత్యున్నత పురస్కారంగా భావించే రాష్ట్రపతి పోలీస్ శౌర్య పతకాన్ని పొందారు.

ఐదుగురికి 'కీర్తిచక్ర'

శాంతి సమయంలో సైనికులకు ఇచ్చే రెండో అత్యున్నత పురస్కారం 'కీర్తిచక్ర'కి ఈ సారి ఐదుగురిని ఎంపిక చేశారు. వీరిలో ముగ్గురికి మరణానంతరం ప్రకటించారు. వారిలో గూర్ఖా రైఫిల్స్‌కి చెందిన హవాల్దార్ గిరిస్ గురుంగ్, నాగా రెజిమెంట్‌కు చెందిన మేజర్ డేవిడ్ మన్లుం, సీఆర్పీఎఫ్ 49వ బెటాలియన్ కమాండెంట్ ప్రమోద్ కుమార్ ఉన్నారు. గార్వారా రైఫిల్స్‌కు చెందిన మేజర్ ప్రీతం సింగ్, సీఆర్పీఎఫ్ సీనియర్ అధికారి చేతన్‌కుమార్ చీతా కీర్తిచక్ర పొందిన మిగిలిన ఇద్దరు.

క్రీడలు

బల్గేరియా ఓపెన్ విజేత లక్ష్యసేన్



బల్గేరియా ఓపెన్ బ్యాడ్మింటన్ పురుషుల సింగిల్స్ టైటిల్ విజేతగా భారత యువ క్రీడాకారుడు లక్ష్యసేన్ నిలిచాడు. బల్గేరియా రాజధాని సోఫియాలో జరిగిన టోర్నీ పురుషుల సింగిల్స్ ఫైనల్లో లక్ష్యసేన్ 18-21, 21-12, 21-17తో క్రోయేషియాకు చెందిన రెండో సీడ్ డుర్‌కిన్ జాక్‌పై గెలిచి టైటిల్ సొంతం చేసుకొన్నాడు. లక్ష్యకు ఇది రెండో అంతర్జాతీయ టైటిల్. గతేడాది ఇండియా ఇంటర్నేషనల్ సిరీస్ టైటిల్‌ను గెలుచుకొన్నాడు. ప్రస్తుతం జూనియర్ ప్రపంచ నెంబర్ వన్‌గా ఉన్న లక్ష్యసేన్‌కు సీనియర్ విభాగంలో ఇది రెండో అంతర్జాతీయ టైటిల్.

శ్రీలంకతో టెస్ట్ సిరీస్ క్లీన్‌స్వీప్



శ్రీలంకతో జరిగిన మూడు టెస్టుల సిరీస్‌ను భారత్ 3-0తో క్లీన్‌స్వీప్ చేసింది. విదేశీ గడ్డపై మూడు టెస్టుల సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసిన తొలి భారత జట్టుగా కోహ్లీ సేన ఘనత సాధించింది. 'మ్యాన్ ఆఫ్ ద సిరీస్' శిఖర్ ధావన్‌కు, 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు హార్దిక్ పాండ్యకు లభించింది. చివరి టెస్టులో భారత ఇన్నింగ్స్ 171 పరుగులతో విజయం సాధించింది. తాజా విజయంతో టెస్టు ర్యాంకింగ్‌లో భారత్ 125 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతోంది.

రోజర్స్ కప్ విజేత అలెగ్జాండర్

వింబుల్డన్ గెలిచి మంచి ఫామ్‌లో ఉన్న రోజర్ ఫెదరర్‌ను రోజర్స్ కప్ ఫైనల్లో జర్మనీ యువ ఆటగాడు అలెగ్జాండర్ జ్వెరెవ్ ఓడించాడు. మాంట్రియాల్‌లో జరిగిన ఫైనల్లో జ్వెరెన్ 6-3, 6-4 తేడాతో ఫెదరర్‌ను ఓడించి కప్ గెలుచుకొన్నాడు. ఈ విజయంతో అలెగ్జాండర్ ప్రపంచ టెన్నిస్ ర్యాంకింగ్స్‌లో ఏడో స్థానానికి చేరుకొన్నాడు.

స్వయం ఉపాధి



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

కారప్పూస, బూందీ, మురుకులు, మిక్చర్ వంటి సంప్రదాయ చిరు ఆహార పదార్థాలు; ఆలు చిప్స్, ఫ్రెంచి ఫ్రైస్, కుర్‌కురే, ఫ్రెయూమ్స్ వంటి ఆధునిక టైంపాస్ స్నాక్స్ గురించి మనందరికీ తెలుసు. వీటిలో కొన్ని వంటనూనెలో ఫ్రై చేసినవి కాగా మరికొన్ని ఎక్స్‌ట్రూడెడ్ ఆహార పదార్థాలు. మధ్యాహ్న సమయంలో టీ తోపాటు స్నాక్స్‌గా/ టైంపాస్ స్నాక్స్‌గా వీటిని ఎక్కువగా తింటుంటారు. ఈ ఆహార పదార్థాలు రుచిగా ఉన్నప్పటికీ కొన్ని రకాల అనారోగ్యాలకు కారణమౌతున్నాయి. అందుకే వీటికి ప్రత్యామ్నాయంగా సహజమైన గింజలను లేదా నట్స్‌ను తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది. జీడిపప్పు, వేరుశనగ గింజలు, బఠాణీలు వంటివి మంచి బలవర్ధకమైన

మిక్స్‌డ్ నట్స్ స్నాక్స్



పోషకవిలువలు ఉన్న నట్స్/ గింజలుగా పరిగణించవచ్చు. వీటిలో తక్కువ కార్బొహైడ్రేట్స్, అధిక పీచు పదార్థం, అధిక కేలరీల శక్తితోపాటు అధికంగా అన్‌శాచురేటెడ్ కొవ్వు ఉంటాయి. అందుకే ఇవి శరీరాన్ని ఆరోగ్యంగా పుష్టిగా ఉంచేందుకు తోడ్పడతాయి. వేరు శనగ గింజల్లో ఉండే మోనోశాచురేటెడ్ ఫాటీ యాసిడ్స్, రక్తంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచడానికి తోడ్పడుతున్నట్లు పరిశోధనల్లో వెల్లడయింది. అంతేకాకుండా వీటిలో పుష్కలంగా ఖనిజాలు, విటమిన్లు ఉండటం వల్ల ప్రతిరోజూ పిడికెడు వేరుశనగ గింజలను తినడం ఆరోగ్యానికి మంచిదని న్యూట్రిషనిస్ట్‌లు చెబుతున్నారు. జీడిపప్పులో అధిక అన్‌శాచురేటెడ్ కొవ్వు, విటమిన్ ఇ, మెగ్నీషియం, జింక్ ఖనిజాలు అధికంగా ఉంటాయి. జీడిపప్పును తినడం వల్ల గుండె సంబంధ వ్యాధులు రాకుండా నివారించవచ్చని, మధుమేహాన్ని కూడా రానివ్వదని పరిశోధకులు తెలియజేస్తున్నారు. బఠానీల్లో ఎముకల వృద్ధికి తోడ్పడే విటమిన్ కె, మాంగనీస్ ఖనిజాలు అధికంగా ఉంటాయి.

రెడీ టు ఈట్ స్నాక్స్ మార్కెట్: ఇటీవల మనదేశంలో ప్యాక్‌డ్ ఫుడ్ వినియోగం గణనీయంగా పెరుగుతూ వచ్చింది. ప్రస్తుతం రెడీ - టు - ఈట్ స్నాక్స్, నమ్‌కిన్స్ మార్కెట్ రూ.50,000 కోట్లకు పైగా ఉంది. 2014 - 19 కాలంలో సగటున ఏడాదికి 22 శాతం వృద్ధి ఉండవచ్చని పరిశ్రమ వర్గాల అంచనా. పల్లెలు, పట్టణాలు, నగరాల్లో మారుతున్న జీవన సరళి; నూతన ఉత్పత్తుల ఆవిష్కరణపై పెరుగుతున్న ఆసక్తి; పెరుగుతున్న రిటైలింగ్ ; ప్రభుత్వ ప్రోత్సాహకాల కల్పన వంటి కారణాల వల్ల రెడీ టు ఈట్ స్నాక్స్ మార్కెట్ రోజురోజుకీ వృద్ధి చెందుతోంది.

మిక్స్‌డ్ నట్స్ స్నాక్స్: పలు ఆరోగ్య అనుకూల లక్షణాలు ఉన్న అన్ని రకాల గింజలను కలిపి తినడం ద్వారా శరీరానికి మెరుగైన పలు పోషకాలు లభించడానికి అవకాశం ఉంటుంది. బఠాణీలు, జీడిపప్పు, వేరుశనగ వంటివాటిని నేరుగా తినడానికి వీలుగా ఉండేలా తయారుజేసి నిర్ణీత నిష్పత్తిలో వాటిని కలిపి ప్రత్యేకమైన ఒక ప్యాకెట్ ద్వారా అందివ్వడమే మిక్స్‌డ్ నట్స్ స్నాక్స్ యూనిట్ పని.

అవసరమైన యంత్ర పరికరాలు: • ట్రే డ్రయ్యర్ • రోస్టర్ • ఫ్రయ్యింగ్ పాన్ • కోటింగ్ పాన్ • ప్యాకింగ్ మిషన్ • తూనిక యంత్రాలు తదితరాలు

ముడి పదార్థాలు: • జీడిపప్పు • వేరుశనగ గింజలు • డ్రై బఠాణీలు • వంట నూనె • ఉప్పు • మసాలా దినుసులు • ప్లాస్టిక్ ప్యాకింగ్ ఫిల్మ్ • అట్టపెట్టెలు

తయారీ విధానం: బఠాణీలను ముందుగా 8 గంటలపాటు నీటిలో నానబెట్టి తరవాత నీరు తీసివేసి రోస్టింగ్ చేయాలి. బఠాణీల పై పొర తీసివేయాలి. వేరు శనగ గింజలను కూడా రోస్టింగ్ చేసి పైపొట్టు తీసివేయాలి. నాణ్యమైన జీడిపప్పును కూడా రోస్టింగ్ చేయాలి. ఈ మూడింటిని నిర్ణీత నిష్పత్తిలో కలిపి ఉప్పు చేర్చి రెడీ టు ఈట్ స్నాక్స్‌గా ప్యాక్ చేయాలి. వీటికి కొంత పరిమాణంలో మసాలా దినుసుల పొడి కలిపి మసాలా నట్స్‌గా కూడా తయారుచేయవచ్చు. మార్కెటింగ్ అవసరాల మేరకు 35గ్రా, 100గ్రా, 250గ్రా, 500గ్రా, 1 కిలో పరిమాణాల్లో ప్యాకెట్లను రూపొందించుకోవచ్చు. ఎక్కువగా 35గ్రా, 50గ్రా ప్యాకెట్స్ వినియోగదారులకు అనుకూలంగా ఉంటాయి.

మార్కెటింగ్: వినియోగదారుల సౌలభ్యం మేరకు అన్ని రకాల రిటైల్ దుకాణాల్లో, సూపర్ మార్కెట్లలో రెడి టు ఈట్ స్నాక్ ప్యాకెట్స్ అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేయాలి. బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్లలో, బార్ & రెస్టారెంట్లలో వీటికి డిమాండ్ అధికంగా ఉంటుంది.

పరిశ్రమ వివరాలు:

ఉత్పత్తి సామర్థ్యం: 250 కేజీలు(ఒక రోజు - ఒక షిఫ్ట్‌కు)

పరిశ్రమ వ్యయం: రూ.25 లక్షలు

What are the total marks scored...

QUANTITATIVE APTITUDE

Direction (1-5) : What value should come in place of the question mark (?) in the following questions?

1. $\frac{\sqrt{4356}\times\sqrt{?}}{\sqrt{6084}}=11$
   (1) 196 (2) 125 (3) 169 (4) 225 (5) 81

2. $4\frac{1}{2}+\left(1\div2\frac{8}{9}\right)-3\frac{1}{13}=?$
   (1) $\frac{23}{13}$ (2) $\frac{13}{23}$ (3) $\frac{25}{13}$ (4) $\frac{25}{26}$
   (5) None of these

3. $\left\{(441)^{\frac{1}{2}}\times207\times(343)^{\frac{1}{3}}\right\}\div\left\{(14)^2\times(529)^{\frac{1}{2}}\right\}=?$
   (1) 5.75 (2) 6.75 (3) 7.75 (4) 6.25 (5) 6.50

4. –676.76 + 1237 + 897.34 – ? = 1294.25
   (1) 168.2 (2) 164.2 (3) 154.2 (4) 164.8
   (5) None of these

5. $\frac{(22\times5+8^2+4^2)^2}{12\times25\times6\div36\times2}+\frac{85\times240\times750}{51\times8\times100}+\frac{800\times289}{17\times25}$
   = ?
   (1) 1360 (2) 1177 (3) 1470 (4) 1280 (5) 1170

Direction (6-10): Study the following table carefully and answer the given questions. Table shows the percentage of marks scored by five different students in six different subjects.

Student→ Marks ↓	Math (150)	English (120)	Reasoning (50)	Computer (50)	Marketing (100)	GS (200)
Lucky	64%	65%	52%	60%	77%	49.5%
Priti	70%	50%	56%	58%	57%	54.5%
Kumkum	65%	75%	70%	54%	63%	57%
Alka	48%	55%	64%	56%	71%	61%
Poonam	56%	40%	48%	46%	53%	52.5%

6. What are the total marks scored by Priti in all the six subjects together?
   (1) 378 (2) 386 (3) 388 (4) 398 (5) None of these
7. What is the average marks scored in Reasoning by all the students?
   (1) 26 (2) 27 (3) 28 (4) 29 (5) None of these
8. Marks scored by Kumkum in Computer is **approximately** what percentage of marks scored by Alka in English?
   (1) 42% (2) 41% (3) 40% (4) 39%
   (5) None of these
9. What is the difference between the total marks scored by Lucky in Reasoning and Kumkum in GS and total marks scored by Priti in Reasoning and Alka in Math?
   (1) 80 (2) 100 (3) 90 (4) 120 (5) None of these
10. What is the aggregate **approx** percentage of Poonam considering all the six subjects?
   (1) 47% (2) 54% (3) 57% (4) 50%
   (5) None of these

Direction (11-15) : What will come in place of question mark (?) in the following number series.

11. 3 11 ? 115 567 3411
   (1) 25 (2) 27 (3) 42 (4) 37 (5) 33
12. 326.34375 219.0625 90.125 29.25 11 ?
   (1) 9 (2) 8 (3) 5.5 (4) 7.5 (5) 6.5
13. 5 4 23 7 3 24 9 2 ? 11 1 14
   (1) 29 (2) 31 (3) 20 (4) 21 (5) 25
14. 19 35 89 217 ? 899
   (1) 429 (2) 431 (3) 420 (4) 421 (5) 467
15. 19 29 47 77 125 ?
   (1) 235 (2) 283 (3) 200 (4) 220 (5) 225
16. A tank is fitted with 8 pipes, some of them that fill the tank and other pipes are meant to empty the tank. Each pipe that fills the tank can fill it in 8 hours, while each of those that empty the tank can empty it in 6 hours. All the pipes are kept open. When the tank is full, it will take exactly 6 hours for the tank to empty. How many pipes are filling the tank?
   (1) 4 (2) 3 (3) 6 (4) 2 (5) None of these
17. Wheels of diameters 7 cm and 14 cm start rolling simultaneously form X and Y, 1980 cm apart, towards each other in opposite directions. Both of them make same number of revolutions per second. If both of them meet after 10 second, then find the speed of the smaller wheel.
   (1) 32 cm/s (2) 42 cm/s (3) 56 cm/s
   (4) 66 cm/s (5) 44 cm/s
18. There is a ring road connecting points P, Q, R and S. The road is in a complete circular form but having several approach roads leading to the centre. Exactly in the centre of the ring road there is a tree which is 20 Km from Point P on the circular road. You have taken a round of circular road starting from point P and finish at the point after touching points Q, R and S. You then drive 20 km interior towards the tree from point P and from there, reach somewhere in between Q and R on the ring road. How much distance do you have to travel from the tree to reach the point between Q and R on the ring road?
   (1) 35 km (2) 42 km (3) 20 km (4) 25 km
   (5) None of these



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

RRB, PO's & Clerks Special

Answers With Explanation

(1-5) :

1. (3) $\frac{\sqrt{4356}\times\sqrt{?}}{\sqrt{6084}}=11$

$\Rightarrow \frac{66\times\sqrt{?}}{78}=11$

$\Rightarrow \sqrt{?}=\frac{78\times11}{66}=13$

$\therefore$? = 169

2. (1) $4\frac{1}{2}+\left(1\div2\frac{8}{9}\right)-3\frac{1}{13}=?$

$=\frac{9}{2}+\left(1\times\frac{9}{26}\right)-\frac{40}{13}$

$=\frac{9}{2}+\frac{9}{26}-\frac{40}{13}$

$=\frac{117+9-80}{26}$

$=\frac{46}{26}=\frac{23}{13}$

3. (2) $\left[(441)^{\frac{1}{2}}\times207\times(343)^{\frac{1}{3}}\right]\div\left[(14)^2\times(529)^{\frac{1}{2}}\right]$

= (21 × 207 × 7) ÷ (196 × 23)

$=\frac{21\times207\times7}{196\times23}=6.75$

4. (5) – 676.76 + 1237 + 897.34 – ? = 1294.25
$\Rightarrow$ 1457.58 – ? = 1294.25
$\Rightarrow$? = 1457.58 – 1294.25
= 163.33

5. (4) $\frac{(22\times5+8^2+4^2)^2}{12\times25\times6\div36\times2}+\frac{85\times240\times750}{51\times8\times100}+\frac{800\times289}{17\times25}$

$=\frac{(110+64+16)^2}{100}+375+544$

$=\frac{36100}{100}+919$

= 919 + 361 = 1280

(6-10) :

6. (3) Required total

$=150\times\frac{70}{100}+120\times\frac{50}{100}+50\times\frac{56}{100}+50\times\frac{58}{100}+100\times\frac{57}{100}+200\times\frac{54.5}{100}$

= 105 + 60 + 28 + 29 + 57 + 109
= 388

7. (4) Required average

$=\frac{50}{5\times100}\times(52+56+70+64+48)$

$=\frac{1}{10}\times290$

= 29

8. (2) Required percentage (%)

$=\left[\frac{50\times\frac{54}{100}}{120\times\frac{55}{100}}\times100\right]\%$

$=\left(\frac{27}{66}\times100\right)\%$

= 40.90% ≈ 41%

9. (5) Required difference

$=\left(50\times\frac{52}{100}+200\times\frac{57}{100}\right)-\left(50\times\frac{56}{100}+150\times\frac{48}{100}\right)$

= (26 + 114) – (28 + 72)
= 140 – 100 = 40

10. (4) Total marks obtained by Poonam

$=150\times\frac{56}{100}+120\times\frac{40}{100}+50\times\frac{48}{100}+50\times\frac{46}{100}+100\times\frac{53}{100}+200\times\frac{52.5}{100}$

= 84 + 48 + 24 + 23 + 53 + 105
= 337

$\therefore$ Required % $=\left(\frac{337}{670}\times100\right)\%$
= 50.29 %
≈ 50%

(11-15) :


11. (2) The number series is as follows:
3 × 2 + 5 = 11
11 × 3 – 6 = **27**
27 × 4 + 7 = 115
115 × 5 – 8 = 567
567 × 6 + 9 = 3411

12. (4) The number series is as follows:
326.34375 ÷ 1.5 + 1.5 = 219.0625
219.0625 ÷ 2.5 + 2.5 = 90.125
90.125 ÷ 3.5 + 3.5 = 29.25
29.25 ÷ 4.5 + 4.5 = 11
11 ÷ 5.5 + 5.5 = **7.5**

13. (4) The number series is as follows:
5 × 4 + 3 = 23
7 × 3 + 3 = 24
9 × 2 + 3 = **21**
11 × 1 + 3 = 14

14. (5) The number series is as follows :
$19+2\times2^3=35$
$35+2\times3^3=89$
$89+2\times4^3=217$
$217+2\times5^3=$ **467**
$467+2\times6^3=899$

15. (3) The number series is as follows:



16. (1) Let the no. of filler pipe = x
$\therefore$ No. of empty pipe = $8-x$

ATQ, $\frac{8-x}{6}-\frac{x}{8}=\frac{1}{6}$

$\Rightarrow \frac{4(8-x)-3x}{24}=\frac{1}{6}$

$\Rightarrow 32-4x-3x=4$
$\Rightarrow 7x=28$
$\Rightarrow x=4$

17. (4) Let the speed of smaller wheel = x c.m/s
In 10 sec, it will cover $10x$ cm.
$\therefore$ Distance covered by the smaller wheel in one revolution

$=2\times\frac{22}{7}\times3.5=22$ cm

$\therefore$ No. of revolutions made by smaller wheel in 10 sec

$=\frac{10x}{22}=\frac{5x}{11}$ .... (i)

Distance covered by bigger wheel in 10 sec = $(1980-10x)$ cm
$\therefore$ No. of revolutions made by bigger wheel

in 10 sec = $\frac{1980-10x}{44}$ ....(ii)


ATQ,

$\frac{5x}{11}=\frac{1980-10x}{44}$

$\Rightarrow 20x+10x=1980$
$\Rightarrow 30x=1980$

$\Rightarrow x=\frac{1980}{30}=66$ cm/sec.

18. (3)



Clearly, radius of the circle is 20 km.
Hence, One has to cover a distance of 20 km to reach a point between Q and R.

ఉద్యోగాలు

ఒఎన్‌జిసి

ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఒఎన్‌జిసి) - నెట్ 2017 ద్వారా **ఇ 1 లెవెల్ ఎగ్జిక్యూటివ్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: 27
హ్యూమన్ రిసోర్స్ ఎగ్జిక్యూటివ్ ఖాళీలు: 20
అర్హత: 60 శాతం మార్కులతో ఎంబిఏ(పర్సనల్ మేనేజ్‌మెంట్/ హెచ్‌ఆర్‌డి/ హెచ్‌ఆర్‌ఎం)/ పీజీ (పర్సనల్ మేనేజ్‌మెంట్/ ఐఆర్/ లేబర్ వెల్ఫేర్)/ రెండేళ్ల పీజీ డిప్లొమా(పిఎం/ ఐఆర్/ లేబర్ వెల్ఫేర్) ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: జనవరి 1 నాటికి 30 ఏళ్లు మించరాదు
యుజిసి నెట్ సబ్జెక్ట్: లేబర్ వెల్ఫేర్/ పర్సనల్ మేనేజ్‌మెంట్/ ఇండస్ట్రియల్ రిలేషన్స్/ లేబర్ అండ్ సోషల్ వెల్ఫేర్/ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ (సబ్జెక్ట్ కోడ్ 55)/ మేనేజ్‌మెంట్(సబ్జెక్ట్ కోడ్ 17)
ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్ ఖాళీలు: 5
అర్హత: 60 శాతం మార్కులతో ఎంబిఏ(ఫైనాన్స్) పూర్తిచేసి ఉండాలి
వయసు: జనవరి 1 నాటికి 30 ఏళ్లు మించరాదు
యుజిసి నెట్ సబ్జెక్ట్: మేనేజ్‌మెంట్(సబ్జెక్ట్ కోడ్ 17)
అఫీషియల్ లాంగ్వేజ్ ఆఫీసర్ ఖాళీలు: 2
అర్హత: 60 శాతం మార్కులతో పీజీ(హిందీ) పూర్తి చేసి ఉండాలి. డిగ్రీలో ఇంగ్లీష్ ఒక సబ్జెక్టుగా చదివి ఉండాలి. ట్రాన్స్‌లేషన్ వర్క్‌లో అనుభవం ఉండాలి.
వయసు: జనవరి 1 నాటికి 40 ఏళ్లు మించరాదు
యుజిసి నెట్ సబ్జెక్ట్: హిందీ(సబ్జెక్ట్ కోడ్ 20)
ఎంపిక: యుజిసి నెట్(నవంబర్ 2017) స్కోరు, అకడమిక్ మెరిట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
అభ్యర్థులు ముందుగా యుజిసి నెట్ 2017కు దరఖాస్తు చేసుకొని రిజిస్ట్రేషన్/ రోల్ నెం వచ్చిన తరవాతనే ఒఎన్‌జిసికి అప్లయ్ చేసుకోవాలి
యుజిసి నెట్ 2017 ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
యుజిసి నెట్ 2017 : నవంబరు 5
యుజిసి నెట్ వెబ్‌సైట్ : http://cbsenet.nic.in
ఒఎన్‌జిసి దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 21 నుంచి
ఒఎన్‌జిసి ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 19
ఒఎన్‌జిసి ఇంటర్వ్యూలు: 2018 జనవరిలో
వెబ్‌సైట్: www.ongcindia.com

ఎన్‌ఎఫ్‌ఎల్

నేషనల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్(ఎన్‌ఎఫ్‌ఎల్)- **మేనేజ్‌మెంట్ ట్రైనీస్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 36**
విభాగాలవారీ ఖాళీలు: హెచ్‌ఆర్ 12, మార్కెటింగ్ 24
వయసు: ఆగస్టు 31 నాటికి 29 ఏళ్లు మించరాదు
అర్హత: 60 శాతం మార్కులతో (ఎంబిఏ/ పీజీ డిగ్రీ/ డిప్లొమా) (పర్సనల్ మేనేజ్‌మెంట్ & ఇండస్ట్రియల్ రిలేషన్స్/ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్/ హెచ్ ఆర్)/ ఎమ్మెస్సీ(అగ్రికల్చర్)/ (ఎంబిఏ/ పీజీడిబిఎం) (మార్కెటింగ్/ అగ్రి బిజినెస్ మార్కెటింగ్ / ఇంటర్నేషనల్ మార్కెటింగ్ / రూరల్ మేనేజ్‌మెంట్) ఉత్తీర్ణులై ఉండాలి.
ఎంపిక: ఆన్‌లైన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ టెస్ట్: సెప్టెంబరు 23న
పరీక్ష కేంద్రం: హైదరాబాద్ తదితర ప్రధాన నగరాలు
దరఖాస్తు ఫీజు: రూ.735(ఎస్సీ/ ఎస్టీ/ ఎక్స్ సర్వీస్‌మెన్/ దివ్యాంగులు/ డిపార్టుమెంటల్ అభ్యర్థులకు ఫీజు మినహాయింపు ఉంది)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 6
వెబ్‌సైట్: www.nationalfertilizers.com

అడ్మిషన్స్

ఎన్‌ఎల్‌ఎస్‌ఐయు

నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ (ఎన్‌ఎల్‌ఎస్‌ఐయు)- కింది **డిస్టెన్స్ ఎడ్యుకేషన్** కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: రెండేళ్ల మాస్టర్ ఆఫ్ బిజినెస్ లాస్ (ఎంబిఎల్) ప్రోగ్రామ్, ఏడాది పీజీ డిప్లొమా (హ్యూమన్ రైట్స్ లా/ మెడికల్ లా & ఎథిక్స్/ ఎన్విరాన్‌మెంటల్ లా/ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ లా/ చైల్డ్ రైట్స్ లా/ కన్స్యూమర్ లా & ప్రాక్టీస్/ సైబర్ లా& సైబర్ ఫోరెన్సిక్) **అర్హత:** డిగ్రీ పూర్తిచేసి ఉండాలి
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: http://ded.nls.ac.in

సూక్తి

మనిషి ఔన్నత్యానికి కొలబద్ద మేధస్సు కాదు హృదయం

- మదర్ థెరిసా

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. వియంన ▸ ....
2. రకోత ▸ ....
3. రంశివ ▸ ....
4. కివాలి ▸ ....

టంగ్ ట్విస్టర్స్

1. If you're keen on stunning kites and cunning stunts,buy a cunning stunning stunt kite.
2. Two tiny tigers take two taxis to town.

ఔనా!

ఆస్ట్రేలియాలో 10 వేల బీచ్‌లు ఉన్నాయి. రోజుకో బీచ్‌ను సందర్శించినా 27 ఏళ్ల పడుతుంది.





ఎవరైనా పిల్లలు బాగా హుషారుగా ఉంటే అబ్బో ఈ అబ్బాయికి తెలివి అంతా ఇంతా కాదు అని అంటుంటారు. మరి నిజంగా తెలివిని పరీక్షించాలంటే? ఓ వ్యక్తిని మేధావిగా గుర్తించాలంటే? అవి తెలుసుకోవడానికే ఓ పరీక్ష ఉంది.. అదే - 'ఐక్యూ(Intelligence Quotient) టెస్ట్. మహామహులే ఆ పరీక్షలో నెగ్గాలంటే తలలు పట్టుకుంటారు. అలాంటిది తెలివితేటల్లో ప్రఖ్యాత శాస్త్రవేత్తలు అల్బర్ట్ ఐన్‌స్టీన్, స్టీఫెన్ హాకింగ్‌ల స్థాయిని దాటేశాడు ఓ తెలుగు కుర్రాడు. అతడే బండి యశ్వంత్.

ఐక్యూ 162.. భాషలు 5

బ్రిటన్‌లో ఉన్న 'మెన్సా' క్లబ్ ఐక్యూను పరీక్షించడంలో ఎంతో ప్రఖ్యాతి చెందింది. ప్రపంచంలోనే అతి పురాతనమైన ఐక్యూ క్లబ్ ఇదే కావడం విశేషం. 1964లో రోలాండ్ బెరిల్, డాక్టర్ లాన్స్‌వేర్ కలిసి దీన్ని ప్రారంభించారు.

తెలివితేటలకు తూకం వేయాలంటే.. 'ఐక్యూ'(ఇంటెలిజెన్స్ కోషంట్) పరీక్షలో సత్తా చాటాల్సిందే. అందులో నెగ్గితే.. ప్రపంచ మేధావుల జాబితాలో ఒకరిగా పేరు పొందొచ్చు. బ్రిటన్‌లో ఈమధ్యే జరిగిన ఐక్యూ టెస్ట్‌లో మన తెలుగు అబ్బాయి మెరిశాడు. పన్నెండేళ్ల 'బండి యశ్వంత్' 162 మార్కులు గానూ, 162 సాధించి(ఐక్యూ పరీక్షలో అత్యధిక మార్కులు) ఔరా అనిపించాడు. వృత్తిరీత్యా యశ్వంత్ కుటుంబం లండన్‌లోని 'రీడింగ్'లో నివాసముంటుంది. యశ్వంత్ తండ్రి కృష్ణమోహన్, తల్లి మాధవి లత సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా చేస్తున్నారు. కృష్ణమోహన్ స్వస్థలం తెనాలి(గుంటూర్)లోని కొలకలూరు కావడం విశేషం.



'నేను ఈ విజయాన్ని నమ్మలేకపోతున్నాను. ఎంతో ఆనందంగా ఉంది. నాకు పజిళ్లు పూర్తి చేయడమంటే భలే సరదా. రూబిక్ క్యూబ్ సాల్వ్ చేసేదాకా పట్టు వదలను. త్వరలోనే ముంబైలో జరిగే 'ప్రపంచ రూబిక్ క్యూబ్ టోర్నమెంట్'లో పాల్గొనబోతున్నాను. నాకు ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టులంటే చాలా ఇష్టం. భవిష్యత్తులో మంచి వ్యాపారవేత్తను కావాలని అనుకుంటున్నాను. కాల్పనిక కథలు చదువుతుంటాను. కొత్త టెక్నాలజీ గురించి ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతుంటాను. కరాటేలో బ్లాక్ బెల్ట్ సాధించాను. క్రికెట్ నా ఫేవరేట్ గేమ్. జర్మనీ, ఫ్రెంచి, స్పానిష్ భాషల్లో కూడా మాట్లాడగలను. ప్రస్తుతం లాటిన్, రష్యన్ భాషలను నేర్చుకుంటున్నాను. 'ఆస్ట్రానమీ క్లబ్'లో నేను ఓ మెంబర్‌ని కూడా. నాకు ఇష్టమైన పనిని, మనసు పెట్టి చేస్తాను'.

- యశ్వంత్

ఐక్యూ టెస్ట్ పరీక్ష ఎలా ఉంటుందంటే..

- ఇందులో రెండు పేపర్లు ఉంటాయి. ఒకటి 'కెటెల్ 3బీ పేపర్'. రెండోది 'కల్చర్ ఫెయిర్ స్కేల్'. ఈ రెండూ కలిపి రెండున్నర గంటల పరీక్ష ఇది. మొదటి పేపర్లో 42 ప్రశ్నలుంటే, రెండో దాంట్లో 250 ప్రశ్నలు ఉంటాయి.
- ఇందులో కష్టమైన ఇంగ్లీష్ పదాలకు అర్థాలు, వ్యతిరేక పదాలతో పాటు, బంధుత్వ ప్రశ్నలు, చిక్కులెక్కలు, మెదడు స్థాయిని పరీక్షించే తార్కిక ప్రశ్నలుంటాయి.

నవ్వుల్ నవ్వుల్

ఇద్దరు మేధావుల మాటలు..

మిస్టర్ మేధావి లింగం : ఒరేయ్! నువ్వు గేదె మీద వెళ్తున్నావు కదా. నిన్ను పోలీసులు పట్టుకుంటారు.

మిస్టర్ మేధావి గంగ : ఎందుకురా?

మిస్టర్ మేధావి లింగం : నువ్వు హెల్మెట్ పెట్టుకోలేదు కదా!

మిస్టర్ మేధావి గంగ : ఒరేయ్ ఇది ఫోర్ వీలర్. అందుకే హెల్మెట్ పెట్టుకున్నా చూడు.

మిస్టర్ మేధావి లింగం : !!!!!!!

చెప్పగలరా?

ఉరిలో ఉన్నా కానీ గురిలో లేను

మేడలో ఉన్నా కానీ మేనులో లేను

రాతలో ఉన్నా కానీ రాయిలో లేను

అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

జవాబులు

చెప్పగలరా? : ఉడత

జంతర్‌మంతర్ : 1. వినయం 2. కోతర 3. శివరం 4. వాకిలి

జంబ్లింగ్ వర్డ్స్ : 1.COLD 2.SOFT 3.RIDE 4.LIKE

జంబ్లింగ్ వర్డ్స్


ఈ కింది పదాలను సరిచేయండి

1. LCOD ▸ ....
2. STOF ▸ ....
3. DERI ▸ ....
4. KELI ▸ ....


రంగులు వేయండి



దారి కనుక్కోండి



బొమ్మ గీయండి



విజయవంతమైన 2వ వారం



సంధ్య 35 ఎంఎం ఎ/సి -ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మల్లిఖార్జున 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

SVC CINEMAS **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 6.00,9.00

SVC CINEMAS **సంగీత** - ఆర్.సి.పురం 11.30,2.30,6.30,9.30

PRASADS 11.00,2.00,7.45,10.45

PVR CINEMAS INORBIT MALL మాదాపూర్ - 1.40,10.40

PVR CINEMAS RK COMPLEX బంజారాహిల్స్ - 10.50,4.10

PVR CINEMAS CENTRAL MALL పంజాగుట్ట ఎ/సి - 1.45,10.30

PVR CINEMAS FROUM MALL 11.05,4.20,7.30,10.45

INOX GVK One Mall ఎ/సి - 1.35,4.25,10.15

INOX కాచిగూడ ఎ/సి - 4.30,10.30

BIG Cinemas AMEERPET అమీర్‌పేట్ - 4.20,10.20

BIG Cinemas SHAMEERPET శామీర్‌పేట్ - 10.20PM

Cinépolis KUKATPALLY ఎ/సి - కూకట్‌పల్లి 2.15,7.40

Cinépolis CCPL - MALKAJGIRI ఎ/సి - మల్కాజ్‌గిరి 1.35,7.40

Cinépolis ATTAPUR అత్తాపూర్ 10.20,4.20,7.15

SVC CINEMAS **ఈశ్వర్** - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00

కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ASIAN SPR MULTIPLEX KUKATPALLY ఎ/సి - 10.50,4.30,10.20

ASIAN CINEMAS ATTAPUR 10.50,4.30,7.30

ASIAN RADHIKA MOVIEPLEX KAPRA కాప్రా - 10.50,4.25,10.20

ASIAN CINE SQUARE UPPAL 10.40,1.40,7.40,10.30

Cine Planet 10.35,4.25,7.10

MIRAJ CINEMAS ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 10.30,7.40

ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,6.00

MULTIPLEX BVK L.B.NAGAR 11.00,2.00,10.20

ASIAN CINEMAS హన్మకొండ - 10.40,4.30,10.25

GEETHA ASIAN నిజామాబాద్ - 1.40,4.30,7.40

SVC ఎ/సి - కరీంనగర్ 4.30,10.25

- వరంగల్ 12.10,3.15,6.25,9.40

శ్రీరాములు - మూసాపేట 11.30,2.30,6.30,9.30

సినీటౌన్ మల్టీప్లెక్స్ ఎ/సి - మియాపూర్ 11.15,6.15

శివ మల్టీప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.15

షా మల్టీప్లెక్స్ ఎ/సి - హెచ్ఎంటి చింతల్ 2.15,9.15

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

మంజు ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00

భుజంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

ఇంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

శ్రీకృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

విష్ణు ఎ/సి - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

గెలాక్సీ ఎ/సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00

SVసినీస్క్వేర్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,6.00,9.00

వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

సత్యం ఎ/సి - అమీర్‌పేట్ 11.45,2.45,6.45,9.45

శివరంజిని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00

కళ్యాణి 70 ఎ/సి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00

వైజయంతి 70 ఎ/సి - నాచారం 11.00,2.00,6.00,9.00

లక్ష్మి 70 ఎంఎం ఎ/సి - శంషాబాద్ 11.30,2.15,6.30,9.15

వెంకటసాయి 70 ఎ/సి - కీసర 11.00,2.00,6.00,9.00

నేడే చూడండి



తెలుగు వెర్షన్

సప్తగిరి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00

శ్రీకృష్ణ - మహబూబ్‌నగర్ | తిరుమల - కరీంనగర్ | ఆదిత్య 70 ఎంఎం - ఖమ్మం

ఇంగ్లీష్ వెర్షన్

తారకరామ 70 ఎంఎం ఎ/సి - కాచిగూడ
11.00,2.00,6.00,9.00

ప్రసాద్ మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్ 10.45,1.00,3.15,5.30,11.00	సినీపోలీస్ మంజీరామాల్ - కూకట్‌పల్లి 11.30,2.10,4.55,7.40,10.20	సినీటౌన్ ఎ/సి - మియాపూర్ 11.30AM & 6.30PM
పివిఆర్ ఫోరంమాల్ - కూకట్‌పల్లి 11.00,1.35,2.55,4.50,7.45,10.40	సినీపోలీస్ మంత్రమాల్ - అత్తాపూర్ 11.40,2.00,4.55,7.25,9.45	టివోలీ సినిమాస్ - సికింద్రాబాద్ 11.00AM & 4.30PM
పివిఆర్ సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.10,1.40,5.00,10.20	సినీపోలీస్ సిసిపిఎల్ - మల్కాజ్‌గిరి 12.00,2.20,4.55,7.50,9.50	ఏషియన్ ఎంక్యూబ్ - అత్తాపూర్ 11.00AM & 7.45PM
పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.30,2.25,7.40,10.30	బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట 11.30,5.00,10.50PM	ఏషియన్ సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్ 1.50 & 10.40PM
పివిఆర్ ఆర్.కె కాంప్లెక్స్ - బంజారాహిల్స్ 1.35 & 8.00PM	బిగ్‌సినిమాస్ లియోనియో - శామీర్‌పేట్ 12.00,5.20,10.40PM	ఏషియన్ లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట 2.30 & 9.20PM
ఐనాక్స్ జివికె మాల్ - బంజారాహిల్స్ 10.35,2.10,5.30,7.45,11.00	మీరజ్ శాలినీశివాని - దిల్‌సుఖ్‌నగర్ 5.10,7.50,10.30PM	ఏషియన్ శ్రీదేవి మాల్ - హన్మకొండ
ఐనాక్స్ ఎంపి మాల్ - కాచిగూడ 10.20,3.05,8.00,10.20	సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 11.00AM & 10.25PM	ఏషియన్ గీతా ఉషాప్రసాద్ - నిజామాబాద్
		ఎస్2 సినిమాస్ మల్టీప్లెక్స్ - వరంగల్

హిందీ వెర్షన్:

సంతోష్ 70 ఎంఎం - అబిడ్స్ 11.30,2.30,6.15,9.15 | **శ్రీరామా ఎ/సి - బహదూర్‌పుర** 11.30,2.30,6.00,9.00

ఇంద్ర స్వప్న మాల్ - బీదర్ | ముక్తా ఎ2 సినిమాస్ - గుల్బర్గా | శెట్టి మల్టీప్లెక్స్ - గుల్బర్గా | మీరా సినిమా - గుల్బర్గా

A WARNER BROS. PICTURES RELEASE

నేడే చూడండి



పద్మావతి సినీప్లెక్స్ ఎ/సి - కాచిగూడ 11.30,2.30

PRASADS ఎ/సి - ఎన్.టి.ఆర్ గార్డెన్ 11.45AM, 11.00PM
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ ఎ/సి - మాదాపూర్ 11.00,4.55,10.50
PVR ఆర్.కె. కాంప్లెక్స్ ఎ/సి - బంజారాహిల్స్ 11.00 PM
PVR సెంట్రల్ మాల్ ఎ/సి - పంజాగుట్ట 11.00,2.40,7.55
PVR ఫోరమ్ మాల్ - కూకట్‌పల్లి 11.55,2.40,5.25,10.50
INOX జి.వి.కె. మాల్ ఎ/సి - బంజారాహిల్స్ 10.40,7.35
INOX ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ 10.55,7.15
బిగ్ సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్ 10.40,4.40
లియోనియో ఎ/సి - శామీర్‌పేట్ 10.40,4.40
Cinépolis మంజీరా మాల్ - కూకట్‌పల్లి 11.20,4.55,10.30
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి 2.20, 7.15
Cinépolis మంత్రామాల్ ఎ/సి- అత్తాపూర్ 10.40,3.50,10.20
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్ 11.00, 4.40
మీరజ్ శాలిని శివాని ఎ/సి- దిల్‌సుఖ్‌నగర్ 1.35,10.15
ASIAN ఎంక్యూబ్ ఎ/సి- అత్తాపూర్ 11.00,4.50

ఇంద్ర స్వప్న మాల్ ఎ/సి - బీదర్ | శెట్టి మల్టీప్లెక్స్ ఎ/సి - గుల్బర్గా
ముక్తా ఎ2 ఎ/సి - గుల్బర్గా | మీరజ్ సినిమాస్ ఎ/సి - గుల్బర్గా

RAGHUVARAN IS BACK

ఈనెల **25**న బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్	PVR ఎ/సి - పంజాగుట్ట	ఎ/సి - కొంపల్లి
లక్ష్మీకళ - మూసాపేట్	PVR ఎ/సి - కూకట్‌పల్లి	మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్
ASIAN జిపిఆర్ - కూకట్‌పల్లి	INOX - బంజారాహిల్స్	ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్	INOX ఎ/సి - కాచిగూడ	సినీటౌన్ - మియాపూర్
ASIAN రాధిక ఎ/సి - కాప్రా	ఎ/సి - అమీర్‌పేట్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్	ఎ/సి - శామీర్‌పేట్	ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
ASIAN షా షహెన్‌షా - చింతల్	Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి	GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
PRASADS - ఎన్.టి.ఆర్ గార్డెన్	Cinépolis CCPL - మల్కాజ్‌గిరి	ప్రతీమ - కరీంనగర్
PVR ఎ/సి - మాదాపూర్	Cinépolis ఎ/సి - అత్తాపూర్	ఎస్2 - వరంగల్
PVR ఎ/సి - బంజారాహిల్స్	TIVOLI - సికింద్రాబాద్	GLOBAL CINEMAS

మరియు మీ అభిమాన థియేటర్లలో

SUCCESSFULL YOUTHFUL HIT...



అంజలి ఎ/సి - సికింద్రాబాద్

PVR ఎ/సి - కూకట్‌పల్లి | ఎ/సి - అమీర్‌పేట్ | Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి | ఎ/సి - కొంపల్లి

అలంకార్ 70 ఎ/సి - సూర్యాపేట | విశ్వరూప 70 ఎ/సి - కొత్తగూడెం
లక్ష్మి 70 ఎంఎం ఎ/సి - శంకరంపేట్ | రాజా డీలక్స్ ఎ/సి - కరీంనగర్
తిరుమల 70 ఎంఎం ఎ/సి - గజ్వేల్ | ASIAN శ్రీదేవి ఎ/సి - హన్మకొండ
శ్రీనివాస 70 ఎంఎం ఎ/సి - ఆమన్‌గల్ | GEETHA ASIAN గీతా ఎ/సి - నిజామాబాద్

త్వరలో: వెంకటేశ్వర ఎ/సి - మర్రిపెడ, వెంకటేశ్వర - తిరుమలగిరి

తెలుగు ప్రేక్షకుల్ని ఫిదా చేస్తున్న BLOCKBUSTER



సుదర్శన్ 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.15,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

PRASADS 11.30,5.00,8.15	ఇసిఐఎల్ - 2.15,9.15
PVR - మాదాపూర్ 1.00,7.25	INOX - బంజారాహిల్స్ 2.25,7.25
PVR - బంజారాహిల్స్ 4.00PM	INOX ఎంపి - కాచిగూడ 4.20PM
PVR - పంజాగుట్ట 11.00AM, 7.15PM	ASIAN - కూకట్‌పల్లి 7.30PM
PVR - కూకట్‌పల్లి 11.00,7.45,10.30	ASIAN - అత్తాపూర్ 1.30PM
ఎ/సి - అమీర్‌పేట్ 7.30PM	ASIAN RADHIKA - కాప్రా 1.40,7.30
Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి 4.50PM	ASIAN - దిల్‌సుఖ్‌నగర్ 2.00,6.00
Cinépolis - మల్కాజ్‌గిరి 4.40PM	MULTIPLEX - ఎల్‌బినగర్ 2.00,7.30
Cinépolis - అత్తాపూర్ 7.35PM	Cinetown - మియాపూర్ 2.30PM
TIVOLI 11.00,10.00PM	ASIAN - హన్మకొండ - 4.50PM
Cine Planet - కొంపల్లి 1.50,7.40PM	GEETHA ASIAN నిజామాబాద్ - 4.40PM
మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్ 4.40PM	ఎస్2 సినిమాస్ - 2.05,7.35
ASIAN - ఉప్పల్ 1.45,7.45	

లక్ష్మీకళా సినీప్రైడ్ - మూసాపేట్ 11.30,2.30,6.15
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
జ్యోతి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
సుష్మ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
మహేశ్వరి- మహేశ్వరం 11.00,2.00,6.00,9.00

ప్రతిమ - కరీంనగర్ | దేవి - జనగాం | రామకృష్ణ - షాద్‌నగర్

వరంగల్	కరీంనగర్	మహబూబ్‌నగర్	ఆదిలాబాద్
రామ్ ఎ/సి - వరంగల్	తిరందాజ్ - కరీంనగర్	తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్	మహేశ్వరి - ఆదిలాబాద్
అమృత - హన్మకొండ	న్యూఅశోక - గోదావరిఖని	శ్రీనివాస ఎ/సి - వనపర్తి	శ్రీనివాస - మంచిర్యాల
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్	బాలాజీ ఎ/సి - జగిత్యాల	వెంకటేశ్వర - గద్వాల్	నారాయణ ఎ/సి - నిర్మల్
		బాబా - నారాయణ్‌పేట్	
		శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల	
		పరమేశ్వరి - కొత్తకోట	
ఖమ్మం	**నిజామాబాద్**	**నల్గొండ**	**మెదక్**
వినోద ఎ/సి - ఖమ్మం	విజయ ఎ/సి - నిజామాబాద్	తిరుమల ఎ/సి- నల్గొండ	సీతారామ ఎ/సి- సిద్దిపేట
దుర్గా ఎ/సి - కొత్తగూడెం	ప్రియా ఎ/సి - కామారెడ్డి	శ్రీనివాస - మిర్యాలగూడ	రుక్మిణి ఎ/సి - సంగారెడ్డి
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం	మహేశ్వరి - బాన్సువాడ	తిరుమల - సూర్యాపేట్	మోహన్ -జహీరాబాద్
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి	వెంకటేశ్వర - ఆర్మూర్	వసుంధర - భువనగిరి	**రంగారెడ్డి**
సీతారామా - మణుగూరు	వెంకటేశ్వర - బోధన్	రంగ ఎ/సి - కోదాడ	లక్ష్మి ఎ/సి - తాండూర్
			భవాని ఎ/సి - పరిగి



శ్రీమయూరి 70 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 6.15,9.15

ఒత్తిడిని జయిస్తేనే మెరుగైన సేవలు

కలెక్టర్ ప్రీతిమీనా

కేసముద్రం : ఉద్యోగులు ఒత్తిడిని జయిస్తేనే ప్రజలకు మెరుగైన సేవలందించే వీలుంటుందని కలెక్టర్ ప్రీతిమీనా అన్నారు. కేసముద్రంలోని స్కిల్ డెవలప్‌సెంటర్‌లో శనివారం 'ఈ-లెర్నింగ్' శిక్షణను కలెక్టర్ ప్రీతిమీనా ప్రారంభించారు. ఈ సందర్భంగా శిక్షణకు వచ్చిన ఉద్యోగులతో ఏర్పాటైన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని సూచించారు. ఇందులో భాగంగానే కంప్యూటర్ టెక్నాలజీతో పాటు మేనేజ్‌మెంట్ స్కిల్స్‌లో శిక్షణనిస్తున్నామని చెప్పారు. జిల్లాలోని 267 మంది ఉద్యోగులకు ఈ-లెర్నింగ్‌లో భాగంగా కాంప్రెహెన్సివ్ ఆన్‌లైన్ మోడిఫైడ్ మాడ్యూల్స్ ఫర్ ఇంట్రడక్షన్ ట్రైనింగ్ (కమిట్)శిక్షణను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఉద్యోగులు తమ నైపుణ్యాలను పెంచుకొని వ్యక్తి కేంద్రంగా తమ సేవలను అందించాలని సూచించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ దామోదర్ రెడ్డి, ఆర్డీవో భాస్కర్‌రావు, ముఖ్య ప్రణాళికాధికారి వెంకటనారాయణ, డీటీసీ కుమారస్వామి, రాజు, వెంకటనర్సయ్య, తహసీల్దార్ యోగీశ్వర్‌రావు పాల్గొన్నారు.



కేసముద్రంలోని స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రీతిమీనా

ఎస్సీ రుణాల దరఖాస్తు గడువు పొడిగించాలి..


సమావేశంలో మాట్లాడుతున్న గిన్నారపు మురళీ తారకరామారావు

గార్ల : ఎస్సీ రుణాల దరఖాస్తు గడువును పొడిగించాలని ఎంఆర్‌పీఎస్ జిల్లా కార్యదర్శి గిన్నారపు మరళీ తారకరామారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం గార్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రుణాలను బ్యాంకర్లతో సంబంధం లేకుండా నేరుగా కార్పొరేషన్ ద్వారా అందించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బాలకృష్ణ, మనోహర్, రాధ, ప్రభాకర్ పాల్గొన్నారు.

నీటి పరువం..ప్రకృతి సోయగం..




మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు సీతానాగారం శివారు భీమునిపాదం జలపాతం దుంకుతోంది. దీంతో రెండు రోజులుగా పర్యాటకుల సంఖ్య పెరుగుతూ వస్తోంది. శనివారం వివిధ ప్రాంతాల నుంచి పర్యాటకులు క్యూ కట్టారు. మరోవైపు భీమునిపాదం సమీపంలోని పాపలచ్చమ్మ గుట్టను కారు మేఘాలు కమ్మేసిన దృశ్యాలు పర్యాటకులను కట్టిపడేస్తున్నాయి.

- గూడూరు రూరల్

వ్యాక్సిన్ పంపిణీలో జాగ్రత్తలు పాటించాలి

డీఎంఅండ్‌హెచ్‌వో శ్రీరాం

దంతాలపల్లి : గ్రామీణ ప్రాంతంలోని పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ ఇవ్వడంలో వైద్య సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ శ్రీరాం అన్నారు. శనివారం ఆయన మండల కేంద్రంలోని సెయింట్ మెరీ స్కూల్‌లో పంపిణీ చేస్తున్న మీజిల్స్ రుబెల్లా వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం కోట్లాది రూపాయలతో పిల్లల భవిష్యత్ కోసం వ్యాకిన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని అన్నారు. శనివారం కల్లా వైద్య సిబ్బంది 58వేల మందికి మీజిల్ రుబెల్లా వ్యాక్సిన్ పంపిణీ చేసినట్లు చెప్పారు. గ్రామాల్లో ఎలాంటి డ్రాపౌట్ లేకుండా వైద్య సిబ్బంది, అంగన్‌వాడిలు, ఆశ వర్కర్లు పని చేయాలన్నారు. గ్రామాల్లో 100శాతం వ్యాక్సిన్ వేసి వైద్య సిబ్బందిలు మంచి గుర్తింపును తెచుకోవాలన్నారు.

దంతాలపల్లి మండలంలో శనివారం 1130 మందికి వ్యాక్సిన్ వేశామని శ్రీరాం విలేకరులకు తెలిపారు. గతంలో డీఈసీ, నులి పురుగుల మందులను విజయవంతంగా పంపిణీ చేశామన్నారు. వైద్య సిబ్బందిలు నిత్య సేవలో భాగంగా గ్రామీణ ప్రాంతంలో సందర్శించి వైద్య సేవలు సకాలంలో అందేందుకు కృషి చేయాలన్నారు.

కార్యక్రమంలో సీహెచ్‌వో బోడా బాలాజీ నాయక్, వైద్యులు సీతారాంరాజు, అక్షయ్, స్టాఫ్‌నర్సు ఇందిర, పద్మ, కవిత, ఏఎన్‌ఎంలు కళావతి, కల్పన, సుభద్ర, సూపర్‌వైజర్లు వెంకన్న, హెల్త్‌అసిస్టెంట్‌లు సత్తిబాబు, చలపతి తదితరులు పాల్గొన్నారు.


సెయింట్ మేరీ స్కూల్‌లో వ్యాక్సిన్ చేస్తున్న డీఎంఅండ్‌హెచ్‌వో శ్రీరాం

ఫిర్యాదులను జాగ్రత్తగా రికార్డు చేయాలి

కుట్ర, పోక్సో సెమినార్‌లో వక్తలు



సదస్సులో మాట్లాడుతున్న ఎస్పీ కోటిరెడ్డి

మహబూబాబాద్ క్రైం : కుట్ర, పోక్సో కేసుల్లో వివరాలను పోలీసులు జాగ్రత్తగా రికార్డు చేసుకుని దర్యాప్తు జరపాలని కుట్ర, పోక్సోపై జరిగిన సెమినార్‌లో వక్తలు తెలిపారు. మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో శనివారం ఎస్పీకోటిరెడ్డి అధ్యక్షతన కుట్ర, పోక్సో చట్టాలపై సెమినార్ నిర్వహించారు. కుట్ర(కాన్స్‌ఫైరసీ అండ్ రిలేవెంట్ ప్రొవిజన్స్ ఆఫ్ లా), పోక్సో(ప్రివెన్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఫ్రం సెక్సువల్ అఫెన్స్) అనే అంశాలు,చట్టాల గురించి పబ్లిక్ ప్రాసిక్యూటర్లు ఎండీ సర్దార్,డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్, అడిషనల్ పీపీ గ్రూప్-1, ఎస్.రవీందర్, మహబూబాబాద్ అడిషనల్ పీపీ డేగల సత్యనారాయణ అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. 120ఎ, 120బి యాక్ట్ చటాలు, పోక్సో చట్టానికి సంబంధించిన అంశాలను ఉదాహరణగా తీసుకుని వివరించారు. కోర్టు కానిస్టేబుళ్లు చేయాల్సిన తమ విధులను జాగ్రత్తగా నిర్వర్తించాలన్నారు. కార్యక్రమంలో మానుకోట, తొర్రూరు డీఎస్పీలు రాజమహేంద్రనాయక్, రాజారత్నం, సీఐలు జబ్బార్, ముత్తులింగయ్య, రాజయ్య, సాంబయ్య, రమేష్‌నాయక్, శ్రీనివాస్‌నాయక్, చేరాలు, ఎస్సైలు తిరుపతి, కమలాకర్, మోహన్‌బాబు, జితేందర్, అశోక్, వంశీధర్, బాలకృష్ణ, రామారావు, వెంకటేశ్వర్లు, నగేష్, శ్రీనివాసరెడ్డి, రాజ్‌కుమార్,వరంగల్ అడిషనల్ ప్రాసిక్యూటర్స్ వి.బాలకిషన్, ఐ.విద్యాసాగర్‌రెడ్డి, పి.విజయదేవి, వసంత్‌కుమార్, బి.రేవతి, పీవీడీ లక్ష్మీ, బి.స్వప్న, ఎఆర్ శ్రీనివాస్, డి.కిశోర్, వెంకటస్వామి, స్పెషల్ పీపీ రాజమౌళి, నర్సంపేట, పర్కాల, ములుగు సీనియర్ అడిషనల్ పీపీలు వెంకటేశ్వర్లు, కె.మురళీధర్, డి.శరత్ పాల్గొన్నారు.